నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
ఆదివారం | సెప్టెంబర్ 17, 2023 | www.navatelangana.com

ఓటరుగా నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-మట్టెవాడ

18 ఏళ్లనిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ వరంగల్ జిల్లా ఓటర్ నోడల్ అధికారి అనిల్‌కుమార్ స్పష్టం చేశారు. జాతీయ ఓటర్ల నమోదు అవగాహన కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ఇన్నర్‌వీల్ క్లబ్‌లో ఆశా, ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన ప్రతీవ్యక్తికి ఓటు హక్కు బాధ్యతగా ఓటరుగా దరఖాస్తు చేసుకొని ఫామ్ 6 లో నమోదు చేసుకోవాలన్నారు. మార్పులు, చేర్పులకు ఫామ్ 8 ద్వారా సులభంగా మీ మొబైల్ యాప్ లో లేదా మీసేవ కేంద్రాల్లో మార్చుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో నవీన్‌రాజ్, కుమార్, సూపర్వైజర్లు రఘు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫోర్జరీ కేసులో ఎంపీపీ, మరొకరిపై కేసు నమోదు



నవతెలంగాణ-చెన్నారావుపేట

నకిలీ పత్రాలు, ఫోర్జరీ సంతకాల కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు నెక్కొండ సీఐ హతిరాం తెలిపారు. శనివారం సీఐ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని జల్లి గ్రామపంచాయతీ ఇన్చార్జి సర్పంచ్ నూనె సతీష్ ఆధ్వర్యంలో ఎస్టీ కార్పొరేషన్ రుణాలకు నలుగురు లబ్దిదారులను ఎంపికచేసి కాపీని పంపించగా ఎంపీపీ బాదవాత్ విజేందర్, తొగరు చెన్నారెడ్డిలు ఎస్టీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి వీరు అదనంగా మరో 12మంది లబ్ధిదారుల పేర్లతో కూడిన నకిలీ గ్రామపంచాయతీముద్రలను తయారుచేసి, ఇన్చార్జి సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి సంతకాలను ఫోర్జరీ చేసి నకిలీ పత్రాలను తయారు చేశారు. ఇన్చార్జి సర్పంచ్ ఫిర్యాదు మేరకు ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ వివరించారు.

రాజకీయ నినాదంగా 'తెలంగాణ సాయుధ పోరాటం'

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

చారిత్రాత్మక తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఫలితంగా 1948 సెప్టెంబర్ 17న నైజాం ప్రాంతం భారత దేశంలో విలీనమైంది. నాడు ఎంతో మంది ప్రజలు ఈ పోరాటంలో వారి ప్రాణాలను తృణప్రాయంగా సమర్పించారు. నిజాం, రజాకార్లు, భూస్వాములు చేసిన దౌర్జనాలు, అరాచకాలను కమ్యూనిస్టు పార్టీ రగిల్చిన చైతన్యంతో ప్రజలు మొక్కవోని ధైర్యంతో తిప్పికొట్టారు. ఈ పోరాటంలో సామాన్యులెందరో సమిధలయ్యారు. ఈ పోరాటంలో కీలక పాత్ర పోషించిన దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బందగీల చరిత్రను చదువుతుంటే రోమాలు పౌరుషంతో నిక్కపొడుచుకొని చైతన్యవీచికలుగా ఎగిసిపడుతాయి. అలాంటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా జరుపుకుంటున్నాయి. ఈ పోరాటానికి ఒక్కో రాజకీయ పార్టీ ఒక్కో పేరు పెట్టి ఎవరికివారు తమఖాతాలోవేసుకోవడానికి ప్రయత్నించడం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో ఆ పోరాటంలో అసువులు బాసిన త్యాగధనులను తలుచుకోవడం ప్రజలకు స్ఫూర్తిదాయం.

చారిత్రాత్మక తెలంగాణ సాయుధ పోరాటంలో వేలాది మంది ప్రజలు నిజాం నిరంకుశ పాలనకు, రజాకార్ల అకృత్యాలకు, భూస్వాముల దౌర్జన్యానికి వ్యతిరేకంగా పోరాడారు. ఈ క్రమంలో భారత దేశ జనరల్ జెఎన్ చౌధరి ఆధ్వర్యంలో నైజాం ప్రాంతంలో భారత సైన్యాలు రంగ ప్రవేశం చేయడంతో నిజాంకేంద్ర సైన్యానికి లొంగిపోయింది. ఎన్నో పోరాటాల ఫలితంగా భారత దేశంలో విలీనం కావడాన్ని ప్రజలందరూ హర్షించారు. ఈ పోరాటంలో హిందూ, ముస్లింలు, ఇతర మతాల వారు, కులాల వారు అందరు పాల్గొన్నారు. క్రూరపాలన నిజాంపాలన అంతమైంది. ఈ విలీనాన్ని 'విమోచన-విముక్తి' పేరిట బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రచారం చేస్తుంది. ముస్లింల నుండి హిందువులకు విముక్తి కలిగినట్లు అర్థం వచ్చేవిధం గా ప్రచారం చేస్తున్నారు. సెప్టెంబర్ 17న 'ఆపరేషన్‌పోలో' విజయవంతం కావ డంతో రాజకీయంగా కమ్యూనిస్టుపార్టీని అణిచి వేయడాని కి కేంద్ర సైన్యాలు సెప్టెంబర్ 17తరువాత హైద రాబాద్ సంస్థానంలోనే వుండి 3సంవత్సరాల 1నెల తీవ్ర నిరంకుశ విధానాన్ని క్రూర హింసకాం డను సాగించాయి. ఆదివా రం తెలంగాణ సాయుధ పోరా టం ఫలప్రదమై తెలంగాణ ప్రాంతానికి స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంగా సంబురాలు జరుపుకోవడం ముదావహం.

దొడ్డి కొమురయ్య అమరత్వం

జనగామ తాలూకా పాలకుర్తి ప్రాంతంలో రజాకార్ల అండదండలో విస్నూరు దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి ప్రజలపై చేసిన ఆగడాలు అన్నిఇన్నీకావు. రామచంద్రారెడ్డి కుమారుడు బాబురావు (జగన్‌మోహన్) ప్రజలపై కత్తులు, లాఠీలు, పిస్తోళ్లతో దాడులు చేయించాడు. 1946 జూలై 4న ఊరేగింపుకు నాయకత్వం వహించిన గ్రామ సంఘం నాయకుడు దొడ్డి కొమురయ్యకు తుపాకీ తూటా పొ ట్టలో గుండా దూసుకుపోయింది. ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. కొమురయ్య అన్న మల్లకాలికి తూటా తగిలి కింద పడిపోయాడు. అయినా ప్రజలు భయపడలేదు. రక్తానికి రక్తంఅని నినాదాలు చేసుకుంటూ జమీందారు భ వనాన్ని చుట్టుముట్టారు. పెద్దఎత్తున ప్రజలు గడీని చుట్టు ముట్టారు. కొమురయ్య మరణం, అమరత్వంతెలంగాణ రైతాంగంలో నిద్రాణమైన ఆగ్రహాన్ని ప్రజ్వరిల్లచేసింది.

వీరనారి ఐలమ్మ ధీరత్వం

విస్నూరు దొర అరాచకాలను రజక మహిళ చాకలి ఐలమ్మ ధీటుగా ఎదుర్కొంది. మహిళ అయినా రజాకార్లు, పోలీసులు, భూస్వాముల ఆగడాలను ఎదుర్కొవడంలో వెనుకంజ వేయలేదు. ఐలమ్మ పొలంలోని ధాన్యాన్ని దోపిడి చేయడానికి వచ్చిన దొర నౌకర్లను గ్రామ వాలంటీర్లు తిరుగుబాటు చేయడంతో పలాయనం చిత్తగించారు. అదేరోజు రాత్రి ఐలమ్మ ఇంటిపై దాడి చేసే ప్రయత్నం చేసిన రజాకార్లు, పోలీసులు ఇంట్లోని ధాన్యాన్ని ముట్టే ప్రయత్నం చేయకపోవడం గమనార్హం. ఈ ఘటన ప్రజలను మరింతగా ఉత్తేజపరిచింది.

భైరాన్‌పల్లి గ్రామస్తుల ధైర్యసాహసాలు

జనగామ తాలూకాలో భైరాన్‌పల్లిలో జరిగిన పోరాటం తెలంగాణ సాయుధ పోరాటంలో ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ గ్రామంలో ఎత్తైన బురుజు ఒకటుంది. లద్దునూరు క్యాంపు నుండి 60 మంది రజాకార్లు, పోలీసులు వచ్చి గ్రామంపై దాడి చేశారు. బురుజుపై వున్న వారు భేరీ మోగించారు. నాటు తుపాకులు, కరబ్బీని ఉపయోగించి కాల్పులు జరిపారు. దీంతో శత్రువులు ఎక్కడివారక్కడే నిలిచిపోయారు. ఈలోపు రెండు వందల మంది ప్రజలు వడిసెలలు, బర్మార్లు తీసుకొని శత్రువు మీదకు నడిచారు. ప్రజల ధాటికి శత్రువులు పారిపోయారు. 80 మంది ప్రజలను నిర్బంధించి హింసల పాలుచేసి ఆ తరువాత కాల్చి చంపారు. ఈ గ్రామంపై రజాకార్లు, నిజాం సైన్యం అనేకమార్లు దాడులు చేసింది.

కొలనుపల్లిలో

వర్ధన్నపేట తాలూకాలోని కొలనుపల్లి గ్రామంలో బుచ్చిరెడ్డి నాయకత్వంలో 48 మందితో కూడిన దళం రజాకార్లపై, నిజాంనిరంకుశ్వంపై పోరాడిన తీరు అజరా మరం. 48మంది దళం కొలనుపల్లిలో ఆయుధాలు ఒకచో ట దాచి భూస్వాముల భూములను పంపిణీ చేయడంలో నిమగ్నమయ్యారు.కనీసం సెంట్రీని సైతం నియమించు కోలేదు. ఈ క్రమంలో రాయపర్తి క్యాంపు నుండి 30 మంది రజాకార్లు, పోలీసులు వచ్చి వారిని చుట్టుముట్టారు. ఈ దాడిలో ఇద్దరు దళసభ్యులు మాత్రమే తప్పించుకున్నారు. మిగిలిన వారందరినీ రజాకార్లు, పోలీసులు చిత్రహింసలు పెట్టినా ఆయుధాలు ఎక్కడ దాచారో చెప్పలేదు.

మరో జలియన్‌వాలా బాగ్ పరకాల

పరకాల ప్రాంతంలో కటంగూరి నర్సింహారెడ్డి తదితరుల నేతృత్వంలో గ్రామ కమిటీలు నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా రజాకార్లు, పోలీసులకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. జలియన్ వాలాభాగ్ సంఘటన వంటి సంఘటనే పరకాలలోనూ జరిగింది. నాడు పరకాలలో ఊరేగింపు చేసిన అనంతరం ఒక ప్రాంతంలో సమావేశమయ్యారు.ఈ సభాస్థలికి ఒకేప్రవేశద్వారం వుండడంతో అదే ప్రాంతంలో పోలీసులు, రజాకార్లు తుపాకులతో కాల్పులు జరపడంతో ప్రజలు పిట్టల్లా రాలిపోయారు. దొరికిన వారిని చెట్టుకు కట్టేసి కాల్చిచంపారు. అందుకే ఈ సంఘటన ను మరో జలియన్‌వాలా భాగ్ పరకాలగా పిలుస్తారు.

ఇవేకాదు.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చరిత్రపుటల్లో చోటు చేసుకోని సంఘటనలు మరెన్నో వున్నాయి. పలు రాజకీయ పార్టీలు ఈ నిఖార్సైన విప్లవ పోరాటాన్ని మతంరంగు పులిమే ప్రయత్నం చేయడం అభ్యంతరకరం. ఈ చైతన్యవంతమైన పోరాటం ఎప్పటికీ తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిదాయకం.

స్వచ్ఛతా హిసేవలో భాగస్వాములు కావాలి

పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



నవతెలంగాణ-పర్వతగిరి

అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతా హి సేవలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రజలను కోరారు. మండల కేంద్రంలో శనివారం స్వచ్ఛతా హి సేవ కా ర్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ నిర్వహించిన ర్యాలీని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవా ప్రచారం సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2వరకు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. చెత్తరహిత భారతదేశం కావడానికి ఈ కార్యక్రమం నాంది పలుకుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అన్ని ముఖ్యమైన ప్రదేశాల నుండి చెత్తను తొలగించడం, చెత్తకుండీలు, పబ్లిక్ టాయిలెట్లు, ధలావోలు, వ్యర్థ రవాణా వాహనాలు, ఎంఆర్ఎఫ్‌లు మొదలైన అన్ని పారిశుధ్య ఆస్తుల మరమ్మత్తు, పెయింటింగ్, శుభ్రపరచడం, బ్రాండింగ్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర్‌రావు, పిడి సంపత్‌రావు, ఎంపీడీఓ చక్రాల సంతోష్‌కుమార్, ఎంపిఓ పాక శ్రీనివాస్, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని ధర్మారం గ్రామ శివారులో కొందరు ప్రభుత్వం నిషేధించిన మూడుముక్కల పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయసమాచారం మేరకు ఎస్ఐ ఎస్.శివకృష్ణ తమ సిబ్బందితో పేకాట స్థావరంపై దాడిచేసి పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. పేకాట ఆడుతున్న వారిలో గండి శ్రీధర్, పిట్టల కష్ణ, గంద్రకోట రాజు, మొట్టి రాజేంద్రప్రసాద్, బోయిని రాజేందర్, ఎండి గౌస్ పాషా, బోయిని గణేష్, అంబి నాగరాజు, బోయిని సురేందర్, పల్లె బోయిన నరేష్, ఆలేటి రాజుల వద్ద నుండి రూ.43,100లు నగదు, ఎనిమిది ఫోన్లు, నాలుగు బైక్‌లను స్వాధీన పరచుకుని నిందితులను అదుపులోకి తీసుకున్న ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివకృష్ణ, సిబ్బంది డి.దేవేందర్, డి.నాగరాజు, కే.నాగరాజు పలువురు సిబ్బంది పాల్గొనగా సీఐ వారిని అభినందించారు.

ప్రజా సేవకు ప్రతిబింబం ఎర్రబెల్లి ట్రస్ట్

నవతెలంగాణ-రాయపర్తి

ప్రజాసేవకు ప్రతిబింబం వంటిది ఎర్రబెల్లి దయాకర్‌రావు చారిటబుల్ ట్రస్ట్ అని ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో నిర్విరామంగా కొనసాగుతున్న డ్రైవింగ్ లైసెన్స్ మేళాను శనివారం ఆమె సందర్శించి పరిశీలించారు. 200మంది అర్హులకు డ్రైవింగ్‌లెర్నింగ్ పత్రాలను పంపిణీ చేశారు. తదుపరి రైతు వేదికలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న ఆరు సెంటరులలోని 300 మంది అభ్యర్థులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో డ్రెస్ కోడ్ చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుట్టుమిషన్ శిక్షణ తీసుకున్న మహిళలు ఆత్మస్థైర్యంతో జీవనాన్ని కొనసాగిస్తూ కుటుంబాలకు పెద్ద దిక్కుగా నిలవాలని తెలిపారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ తీసుకున్న ప్రతి మహిళకు ట్రస్టు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, మండల పార్టీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్‌రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, రత్నాకర్‌రెడ్డి, అష్రాఫ్‌పాషా, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, సాయికిరణ్, ఉబ్బని సిం హాద్రి తదితరులు పాల్గొన్నారు.

పాలకులకు కార్పోరేట్ల ఆస్తులను పంచే దమ్ముందా?

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని



నవతెలంగాణ-హసన్‌పర్తి

భూస్వాముల నుండి పేదలకు భూమి పంపిణీ చేసి, వెట్టి చాకిరి నుండి పేదలను విముక్తి చేసిన మహత్తరమైన పోరాటం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. సీపీఎం రాష్ట్ర కమిటీ కమిటీ పిలుపులో భాగంగా సెప్టెంబర్ 10 నుంచి 17వతేదీ వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా హసన్‌పర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో వారోత్సవ బహిరంగ సభ సీపీఎం మండల కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సెప్టెంబర్ 17న సభ కోసం హైదరాబాద్‌కు వస్తున్న కేంద్ర హోంశాఖ మంత్రి అమీత్‌షా కార్పొరేట్‌శక్తుల (ఆదానీ, అంబానీలా) దగ్గర ఉన్న ఆస్తులను పేదలకు పంపిణీ చేసే దమ్ము ఆ పార్టీకి ఉందా? అని సవాల్ విసిరారు. 1946 నుండి 51 వరకు నైజాంకు, భూస్వాములకు, దేశ్‌ముఖ్‌లకు, జాగీర్దార్ల ఆగడాలకు వ్యతిరేకంగా సాగిన వీరోచిత పోరాటమే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ పంటను దోచుకోవడానికి జమీందారు విసునూరు రామచంద్రారెడ్డి గూండాలను పంపితేఆ గుండాలకు వ్యతిరేకంగా భీమిరెడ్డి నర్సింహారెడ్డి నాయకత్వంలో ఆంధ్రమహాసభ బృందం ఐలమ్మకు అండగా నిలిచి భూస్వాముల గూండాలను తరిమివేశారని గుర్తు చేశారు. ఈ ఉత్సాహంతోనే ప్రదర్శనలో పాల్గొన్న దొడ్డి కొమురయ్యను 1946 జూలై 4న నిజాం సైనికులు, రజాకార్ మూకలు పొట్టన బెట్టుకున్నారని దీనితో ఆగ్రహించిన ప్రజలు ఆంధ్రమహా సభ ఆధ్వర్యంలో సాయుధ పోరాటం చేశారని తెలిపారు. దీంతో భూస్వాములు తమ భూములను వదలి హైదరాబాద్ పారిపోయారని తెలిపారు.

సుందరయ్య సారధ్యంలో సాగిన పోరాట ఫలితంగా పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని తెలిపారు. మూడువేల గ్రామాలలో గ్రామరాజ్యాలు స్థాపించారన్నారు. భూస్వామ్య దోపిడీకి, రాచరిక నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సాగిన పోరాటమిదన్నారు. రాజు ముస్లిం జమీందార్లు, హిందువులు, రజాకార్లు, ముస్లింలు, వారి అద్దాలు భూస్వాముల గడీలు, ఇక్కడ దోపిడీకి, అణచివేతకు మతం అడ్డురాలేదన్నారు. నిరంకుశత్వాన్ని ప్రశ్నించిన కలం యోధుడు షోయబుల్లాఖాన్, రాజు సహకారంతో జరిగిన భూస్వామి దాడిలో మరణించిన బందగీ ముస్లీమన్నారు. భూస్వామికి మద్దతుగా రంగంలో దిగిన సైన్యం ముస్లింలని, ప్రాణాలొడ్డినవాడు కొమురయ్య. అన్నారు. ఇక్కడ మత భావాలకు తావులేదన్నారు. శ్రమ దోపిడీ మీద, దౌర్జన్యాల మీద సాగిన తిరుగుబాటు అన్నారు. కేవలం తెలంగాణ ప్రజల మధ్య మతపరమైన విభజన సష్టించి, రాజకీయ లబ్ది పొందేందుకే, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి మతం రంగును పులుముతూ చరిత్రను బీజేపీ వక్రీకరిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజలు చైతన్యం ప్రదర్శించాలని, శ్రామికులు ఐక్యంగా నిలవాలని, బీజేపీ ఎత్తుగడలను ఓడించాలనీ ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్, మండల కమిటీ సభ్యులు పుల్ల అశోక్, మంద సుచందర్, పెండ్యాల రవి, రమేష్, వేలు రజిత, అంబాల స్వరూప తదితరులు పాల్గొన్నారు.

జెట్ స్పీడ్‌లో మెడికల్ కాలేజీ నిర్మాణం చేపడతాం

జీవో నెం. 162తో రూ.183కోట్లు మంజూరు

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేటలో జెట్ స్పీడ్ లో మెడికల్ కాలేజీ నిర్మాణం చేపడుతామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు.శనివారం ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేటలో వైద్య కళాశాలను ప్రభుత్వం మంజూరు చేయగా తాజాగా కళాశాల భవన సముదాయనిర్మాణంకై రూ.జీవో 162 ద్వారా రూ.183 కోట్ల నిధులను విడుదల చేసిందని తెలిపారు. ఇప్పటికే 450 పడకల సామర్థ్యం కలిగిన జిల్లా ఆసుపత్రి,50 పడకల కిటికల్ కేర్‌యూనిట్ నిర్మాణపనులు శరవేగంగా సాగుతున్నాయని గుర్తు చేశారు. నర్సంపేటను మెడికల్ హబ్‌గా తీర్చిదిద్ది ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే సంకల్పం త్వరలోనే నెరవేరుతుందని సంతప్తివ్యక్తం చేశారు. జిల్లా ఆసుపత్రి, వైద్య కళాశాలను అడిగిన వెంటనే ఇచ్చినందుకు నియోజకవర్గ ప్రజల తరుపున సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తుందనడానికి నిదర్శనమన్నారు. ఇకపై అందుబాటులోనే కార్పొరేట్ వైద్యం అందబోతుందని, మెడికల్ కాలేజీ ఏర్పాటుతో అనేక మంది విద్యార్థులకు వైద్యవిద్య చదువుకొనే అవకాశం నర్సంపేటలోనే లభించడం అదృష్టంగా భావించాలన్నారు. భవిష్యత్ తరాలకు మరింత నాణ్యమైన విద్య, వైద్యం అందుబాటులో వచ్చేందుకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నెల వ్యవధిలో టెండర్‌లు పూర్తి చేసుకుని కళాశాలకు శంకుస్థాపన చేస్తామని చెప్పారు.

దళారులకు అనుకూలంగా ప్రభుత్వ విధానాలు

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలు రైతులకు అన్యాయం చేస్తూ దళారులకు మేలు చేసే విధంగా ఉన్నాయని తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ అన్నారు. వరంగల్ కూరగాయల మార్కెట్ లో శనివారం తెలంగాణ రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సోమిడి శ్రీనివాస్, ఓదెల రాజయ్య ప్రచార కరపత్రాన్ని విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తరతరాలుగా వ్యవసాయం చేస్తున్న రైతుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉందన్నారు. ప్రపంచీకరణ ప్రభావంతో విత్తనాలు క్రిమిసంహారక మందులు పంట కొనుగోలులో ప్రభుత్వాలు బహుళ జాతి సంస్థలకు అనుకూలంగా పనిచేస్తున్నాయన్నారు. వరంగల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ లో రైతులు స్వేచ్ఛగా వ్యాపారం చేసుకోవాలంటే ఐక్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఊరటి హంసల్ రెడ్డి, పిరయ్య, రవీందర్, అంబయ్య, బుచ్చిరెడ్డి, రాజు, రవీందర్ పాల్గొన్నారు.

నైజాంపాలనను మరిపిస్తున్న మోడీ, కేసీఆర్‌ల పాలన



సామాజిక తెలంగాణ సాధించడమే నేటి కర్తవ్యం

ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

నవతెలంగాణ-మట్టెవాడ

భూమి భుక్తి వెట్టిచాకిరి విముక్తి కోసం నియంతత్వ నరహంతక నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచాయని అంతటి మహత్తర పోరాటానికి కమ్యూనిస్టులే నాయకత్వం వహించి ఎన్నోత్యాగాలు చేసి తెలంగాణవిముక్తి గావించి ఆదర్శంగా నిలిచారని ఆ పోరాటస్ఫూర్తితో బూర్జువా భూస్వామ్య పాలకుల అవినీతి కర అవకాశ వాద రాజకీయాలను తిప్పికొట్టాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ఎంసిపిఐ(యు) వరంగల్ హన్మకొండ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో వరంగల్ ఓంకార్ భవన్‌లో హన్మకొండ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎన్‌రెడ్డి హంసారెడ్డి అధ్యక్షతన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులను తలుచుకుంటూ సభ నిర్వహించారు. నూటికి 93శాతంఉన్న ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీల సామాజిక తెలంగాణ సాధించేందుకు తెలంగాణ రైతాంగసాయుధ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజావ్యతిరేక పాలకపార్టీలను తరిమికొట్టే విధంగా ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పెద్దారపురమేష్, రాష్ట్రనాయకులు మంద రవి, రైతాంగ సాయుధ పోరాట యోధుడు నాగెల్లి కొమురయ్య, నర్ర ప్రతాప్, కుసుంబ బాబురావు, మాస్ సావిత్రి, సుంచు జగదీశ్వర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం ముసుగులో ఎమ్మెల్యే 'పెద్ది' రాజకీయం

మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

పంట నష్టంపరిహారం ముసుగులో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి రాజకీయం చేస్తున్నాడని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. శనివారంబీజేపీకార్యాలయంలో నిర్వ హించిన విలేకరుల సమావేశంలో రేవూరి మాట్లాడా రు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరి తేనే ప్రభుత్వం నుంచి ప్రయోజనాలు అందుతాయని ప్ర జలకు ఎరవేస్తున్నాడన్నారు. భూమిలేని బీఆర్ఎస్ కార్యకర్తలకు పంటనష్టం పరిహారంచెక్కులు అందించి, ఇతర పార్టీల్లో ఉన్న నిజమైన రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. పంటనష్టం పరిహారం అడిగిన అర్హులైన రైతులపై కేసులు బనాయించడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. గులాబీ జెండా కిందికి వస్తేనే బీసీబంధు, దళితబంధు వంటి పథకాలు వర్తిస్తాయని ప్రజలకు చెప్పడం సిగ్గుచేటన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇలాంటి కుటిల రాజకీయాలకు పాల్పడటం ఎమ్మెల్యే పెద్ది నీతికి నిదర్శనం అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇలాంటి పంట నష్టంపరిహారం విషయంలో పార్టీలకతీతంగా వ్యవహరించానని గుర్తుచేశారు. కుట్రపూరిత, స్వార్థ రాజకీయాలు మానుకొని ప్రజలందరికీ మేలు కలిగేలా వ్యవహరించాలని ఎమ్మెల్యే పెద్దిని డిమాండ్ చేశారు. తొగరు చెన్నారెడ్డి బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు గుర్తుకురాని కేసులు ఇప్పుడు పార్టీమారితే గుర్తుకురావడం విడ్డూరంగా ఉందన్నారు.ఏడాదిన్నర కాలంగా చోద్యం చూసి ప్రస్తుతం హడావిడిగా అరెస్టులు, కేసులు అంటూ హంగామా చేస్తున్నారన్నారు. చెన్నారెడ్డి చేసిన తప్పుకు తనను సమర్థించడం లేదని, కేసు ఏడాదిన్నర తర్వాత ఫైలుఎందుకు రాజకీయ కోణంలో వెలికితీస్తున్నారని ప్రశ్నించారు. ప్రజల కోసం నిష్పక్షపాతంగా పనిచేయాల్సిన పోలీసు, రెవెన్యూ యంత్రాంగం అధికారపార్టీ ఒత్తిళ్లకు లొంగిపోతే వ్యవస్థలు నిర్వీర్యమైపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాలకులు వ్యవస్థలను దుర్వినియోగం చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. తాను పదేళ్లు ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు అధికారులతో కలిసి అభివృద్ధి చేశానని చెప్పుకొచ్చారు. ఈసమావేశంలో వడ్డెపల్లి నర్సింహారాములు, చుక్క రమేష్, నల్లబెల్లి సుదర్శన్, గూడూరు సందీప్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి ఎల్‌వోసీ పంపిణీ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతనెక్కొండకు గత మామిండ్ల ప్రవంతి కొంత కాలంగా గుండెనొప్పి, అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్‌లో చికిత్స పొందుతున్న క్రమంలో ఎమ్మెల్యే అరూరి రమేష్ రూ.2.50 లక్షల ఎల్‌వోసీ శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గటిక సుష్మ మహేష్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు తాశంశెట్టి రఘు, పట్టపూరం ఏకాంతం, జీడి ప్రసాద్, ఎంపిటిసిలు మౌనిక, సుభాషిణి, జీడి గట్టయ్య, దుగ్యాల కోటేశ్వర్‌రావు, గంద్రకోటసాంబరాజు, సూరయ్య, శరత్ తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్‌లో బరుపాటి కావ్యకు గోల్డ్‌మెడల్



నవతెలంగాణ-మట్టెవాడ

పేద ప్రజలకు వైద్య సేవలు అంద చేయాలనే సంకల్పంతో ఎంబీబీఎస్‌లో చేరిన బారుపాటి కావ్య ఎంబీబీఎస్‌లో గోల్డ్ మెడలు సాధించడమే కాకుండా పీజీలో రేడియాలజిస్ట్ సీటుకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా సోమవారం పలువురు ఆమెను అభినందించారు. సైకాలజిస్ట్‌గా వేల మంది జీవితాల్లో వెలుగు నింపి వారి జీవితాలను ఉన్నత శిఖరాలకు చేర్చిన ప్రముఖ సైకాలజిస్ట్ బరుపాటి గోపికు మార్తె బరుపాటి కావ్య 2023-24 సంవత్సరానికిగాను కరీంనగర్ ప్రతిమ మెడికల్ కాలేజీలో పిజి రేడియాలజిస్ట్ సీటు సాధించింది. ఎంబీబీఎస్‌లో 72 శాతంతో డిస్టింక్షన్ మార్కులు సాధించింది. ఎంబీబీఎస్‌లో సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్ లో గోల్డ్ మెడల్ సాధించింది. తనకు ఎంతో ఇష్టమైన వైద్యవృత్తిలో చేరడంఎంతో ఆనం దంగా ఉందని ఇష్టంతో చదివితే ఏదైనా సాధించవచ్చు అని చదువు పూర్తి అయిన తర్వాత పేదవారికి సేవలందిస్తానని డాక్టర్ కావ్య తెలిపింది. అభినందించిన వారిలో బరుపాటి గోపి, మంజుల, సోదరి శ్రావణి భరత్, రాక మనోహర్ బాబు, ఏబీవీ వాకర్స్ గౌరవ అధ్యక్షులు హరి, అల్లంరాజేశ్వర్మ, ఏవీవీ కా లేజ్ సంఘం సెక్రటరీ డాక్టర్ చందా విజయ్ కుమార్, ప్రిన్సిపాల్, స్టాఫ్, ఆర్‌విఎం మెడికల్ కాలేజ్ యాజమాన్యం ఉన్నారు.

అధికారులు-ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి



నవతెలంగాణ-రాయపర్తి

అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ప్రతి మూడునెలలకు ఒక్కసారి నిర్వహించే సర్వ సభ్య సమావేశం శనివారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. మండల పరిషత్ అధ్యక్షుడిగా సభను నిర్వ హించిన ఎంపీపీ ఈ విధంగా మాట్లాడారు. గ్రామాల్లో ఉన్న ప్రతిసమస్యను సర్పంచులు ఎంపీటీసీలు అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం దిశగా పనిచేయడం అభినందనీయం అన్నారు. గ్రామాల్లో పెండింగులో ఉన్న పనుల ను సకాలంలో పూర్తి చేయాలన్నారు. చేసిన పనులకు, చేయబోతున్న పను లకు సకాలంలో బిల్లులు వచ్చేవిధంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చొరవ చూపుతున్నారని తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు అన్నిశాఖల అ ధికారులతో సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికి పాటు పడాలని కోరారు. గ్రామాల్లో ప్రజలు ఎ దుర్కొంటున్న సమ స్యలపై చర్చించడానికి జరిగే సర్వసభ్య సమావేశానికి అధికారులు గైర్హాజరు కావడం తగదన్నారు. సమావేశానికిరాని అధికారులకు నోటీసులు జారీచే యాలని ఎంపీడీఓకు సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ టీసీ రంగుకుమార్, ఎంపీడీఓ కిషన్, నాయబ్ తహశీల్దార్ సూర్య, ఎంపిఓ తుల రాంమ్మోహన్, ఏపీఓ కుమార్, పశు వైద్య అధికారులు సోమశేఖర్,శృతి,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అనూష, సర్పంచ్‌లు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
ఆదివారం | సెప్టెంబర్ 17, 2023 | www.navatelangana.com

మాదిగలకు ఇచ్చిన హామీని బీజేపీ నిలబెట్టుకోవాలి



నవతెలంగాణ-హన్మకొండ

బీజేపీ పార్టీ వందరోజుల్లో వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయంచేస్తామని ఇచ్చిన హామీని నిలపెట్టుకోవలని హైదరాబాదులో జరుగే కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యుసి సమావేశంలో వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేయాలని కుమ్మరి రాజయ్య మాదిగ మంద రాజుమాదిగలు డిమాండ్ చేశారు. ఎస్సీల వర్గీకరణ బిల్లును ఈ నెలలో జరుగు పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశ పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏకశిలా పార్క్ వద్ద ఎమ్మార్పీఎస్ - ఎంఎస్పీ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు వేల్పుల సూరన్న మున్నూరుకాపు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ, జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ, జిల్లా కన్వీనర్ గంగరాపు శ్రీనివాస్మాదిగ, ఆకారపు మురళిమాదిగ, బొడ్డు శాంతిసాగర్మాదిగ, చెతల్ల శివమాదిగ, పల్లె ఉదయ్మాదిగ, బొందుగుల దయాకర్ మాదిగ, సాధిరం రాజుమాదిగ, చిలుక రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి



నవతెలంగాణ-శాయంపేట

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం అసోసియేట్ పియు మేనేజర్ అక్కల రమేష్ అన్నారు. మండలంలోని తహరాపూర్ గ్రామంలో శనివారం హెచ్అండ్ఎం ప్రాజెక్టులో భాగంగా కొమ్ముల అరుణ్ క్షేత్రంలో ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ భూమిలో సాంద్రత తగ్గిన నేలలను పునరుద్ధించుకోవాలనే ఉద్దేశంతో మొక్కలను నాటించినట్లు అన్నారు. వాతావరణ కాలుష్యం ఏర్పడి పర్యావరణం వినాశనానికి గురవుతుందని, ఉష్ణోగ్రత నేరుగా నేలపై పడడం వల్ల నేలల్లో సూక్ష్మజీవులు నశిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి యు మేనేజర్ ప్రియంకరెడ్డి, క్షేత్ర సిబ్బంది పోరండ్ల భానుమతి, ఎస్.కె గౌస్, టెక్నికల్ కోఆర్డినేటర్ కుమారస్వామి పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లి ఇంటిని ముట్టడించిన అంగన్‌వాడీలు

సమ్మెపై ప్రభుత్వ నిర్బంధం ఆపాలని డిమాండ్
సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలతో తక్షణమే చర్చలు జరపాలి
సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత ఆరు రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులు శనివారం తెలంగాణ అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ రాంనగర్‌లోని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇంటి ముట్టడికి యత్నించారు. పబ్లిక్ గార్డెన్ నుండి ర్యాలీగా అంగన్‌వాడీ ఉద్యోగులు అంబేద్కర్ సెంటర్ మీదుగా మంత్రి ఇల్లు ముట్టడికి రావడంతో రోడ్డు పైనే భారీకేడ్లతో వారిని లోనికి వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకున్నారు. లోపలకు వెళ్లేందుకు ప్రయత్నించిన అంగన్‌వాడీ ఉద్యోగులతో తోపులాట జరిగింది. అనంతరం అక్కడే బైఠాయించి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలి, అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి, సీఐటీయూ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ గంటపాటు రోడ్డుపైనే బైఠాయించారు. అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గత ఆరు రోజులుగా ఉద్యోగులు శాంతి యుతంగా సమ్మె చేస్తుంటే సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వమే రెచ్చగొట్టే విధంగా అంగన్వాడీసెంటర్ల తాళాలు పగలగొట్టడం చాలా దారుణమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమ్మె చేస్తున్న సంఘాలను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని లేకుంటే సమ్మె ను తీవ్రతరం చేస్తామని తర్వాత జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సిందిగా రమేష్ హెచ్చరించారు. తెలంగాణ రాష్టం వస్తే మా బ్రతుకులు బాగు పడతాయి అని అనుకున్నాం కానీ నేటికీ ప్రభుత్వం అంగన్వాడీల బాధలు పట్టించుకోవడం లేదు అని తెలంగాణ రాష్టంలో ఆడ బిడ్డలకు న్యాయం ఎక్కడుందో ప్రభుత్వం చెప్పాలని రమేష్ ప్రశ్నించారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26 వేలు గ్రాడ్యూటీ చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, రూ.10 లక్షల ప్రమాద భీమ సౌకర్యాలు కల్పించాలని, ఆన్లైన్ పని విధానం రద్దు చేయాలని, జీతంలో సగం పెన్షన్ ఇవ్వాలని, రిటైర్‌మెంట్ టీచర్లకు రూ.10లక్షలు, ఆయాలకు రూ.5 లక్షలు చెల్లించాలని, సమ్మె చేసే విచ్ఛిన్నం చేసే కుట్రలను మానుకొని సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కషి చేయాలని రమేష్ హితవు పలికారు సమస్యలు పరిష్కరించకపోతే సెప్టెంబర్ 20వ తేదీన కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు బొల్లారపు సంపత్ కే జమున నాంపల్లి శోభారాణి రమాదేవి గుడిశాల శోభారాణి పూజారి రమాదేవి సమ్మక్క బి హైమావతి జె స్వరూపారాణి యస్ కిరీట శారద రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం

వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-హనుమకొండ

రానున్న వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో వరంగల్ కలెక్టరేట్ ఎదురుగా శనివారం మట్టి వినాయకుల పంపిణీ జరిగింది. కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఆర్ సునీత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య హాజరయ్యారు. పలువురికి మట్టి వినాయకులను పంపిణీ చేసిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాలు తయారీలో కృత్రిమ రంగులు మరియు రసాయనాల వినియోగల వల్ల జల వనరులు కాలుష్యానికి గురవుతున్నాయని అందువల్ల కత్రిమ రంగులు మరియు రసాయనాలతో చేసిన విగ్రహాలను మాన్పేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని తెలిపారు ప్రజల్ని చైతన్యపరిచే విధంగా కాలుష్య నియంత్రణ మండలి వారి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సునీత మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ప్రతి ఇంట్లో వీధిలో మట్టి వినాయకులనే పూజించి పర్యావరణాన్ని కాపాడాలని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నిబంధన మండలి ప్రతి జిల్లాకు 2000 మట్టి విగ్రహలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కావున మట్టి విగ్రహాలను పూజించి చెరువులను కాపాడుకోగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ భాష, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ, కాలుష్య నియంత్రణ మండలి జిల్లా అధికారి సునీత, డిస్ట్రిక్ట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్, తదితరులు పాల్గొన్నారు.



క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూర్

గీతా కార్మికుల ఉపాధి అయిన తాటి చెట్లను ధ్వంసం చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మండల శ్రీనివాస్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ సంఘం జేఏసీ చైర్మన్ బైరి రవికృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ఆత్మకూరు మండలం హౌస్ బుజ్జూర్గు గ్రామంలో కల్లు పారుతున్న 15 తాటి చెట్లను పెట్రోల్ స్ప్రే చేసి ధ్వంసం చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మండల శ్రీనివాస్‌పై క్రిమినల్ కేసులుపెట్టి వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఎక్సైజ్ అధికారులు స్పందించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. క్రిమినల్ కేసులు నమోదుచేసే వరకు గౌడ సంఘం జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళనలు ముమ్మరం చేస్తామని ఆయన హెచ్చరిం చారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, డాక్టర్ చిర్ర రాజు, ఎంజల మల్లేష్, కాసాగోని అశోక్, ఎంపీపీ మార్క సుమలత రజినీకర్, జెడ్పీటీసీ రాధిక రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐని సందర్శించిన విద్యార్థులు

నవతెలంగాణ-కాజీపేట



కాజీపేట పట్టణ పరిధిలోని భారత ఆహార సంస్థ ఎఫ్‌సిఐ, శనివారం ఖాజీపేట లోని విజేత హై స్కూల్ విద్యార్థులు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎఫ్‌సిఐ డివిజనల్ మేనేజర్ సుమీత్ చక్రవర్తి తో పాటు డిపో మేనేజర్లు శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్ కుమార్ లు మాట్లాడుతూ ఆహార భద్రతపైన ఎఫ్‌సిఐ చేస్తున్న కషిని విద్యార్థులకు వివరించడం జరిగింది. ఆహార దన్యాల సేకరణ, నిల్వలు, నిల్వ చేసిన ఆహార ధాన్యాలను ఇతర రాష్ట్రాలకు పంపించడంపైన విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు మమత, జగ్గు నాయక్, శ్యామ్ ప్రసాద్, రామచంద్రయ్య, వంశీ కృష్ణ, దీప్లానాయక్, రవీంద్ర, ఇమ్రాన్, జగదీష్, రాజకుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ ఎంపీటీసీ

నవతెలంగాణ-ధర్మసాగర్

బిఆర్ఎస్ పార్టీలో మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ చెందిన ఎంపీటీసీ కొలిపాక వనమాల, జాలిగాపు సారయ్య, జాలిగాపు రాజేష్, గాజే కుమార్, బండి కుమార్‌లు ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సమక్షంలో శనివారం చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రబెల్లి శరత్, దంతూరి శేఖర్, చట్ల రమేష్, చిలుక విన్ను, కొలిపాక మల్లికార్జున్, కొట్టే యమహా ప్రవీణ్ కుమార్, దంతూరి బాలరాజు, మేడబోయిన సుధాకర్, శోభన బోయిన కమలాకర్, అబ్రబ్యం నాగరాజు, చింత గణేష్, అడిగొప్పుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

నవతెలంగాణ-కాజీపేట

గ్రేటర్ వరంగల్ కాజీపేట మండలం 45వ డివిజన్ పరిధిలోని కడిపికొండ చింతల్ బస్తీ నందు నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు పనులను శనివారం స్థానిక కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వరరావు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ అభివద్ధి లక్ష్యంగా అభివద్ధి పనులను ప్రారంభిం చడం జరుగుతుందని. నాణ్యత ప్రమాణాలతో రోడ్లు డ్రైనేజీలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంభం శాంతి తదితరులు పాల్గొన్నారు.

వేధింపులతోనే పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్య

టీఎన్జీవో యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్

నవతెలంగాణ-సుబేదారి

స్థానిక ప్రజా ప్రతినిధులు, కొంతమంది అధికారుల వేధింపుల వాళ్లనే టేకువట్ల పంచాయతీ ఉన్ కార్యదర్శి అబ్బు రాజేందర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని హన్మకొండ జిల్లా టీఎన్జీవో యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ అన్నారు. హనుమకొండ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులను వేధింపులకు గురిచేసె అధికారులు, ప్రజా ప్రతినిధులు తమ పద్ధతి మార్చుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వారు ఉద్యోగుల నుంచి తీవ్రమైన నిరసనను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఎంప్లాయ్ ఫ్రెండ్లీ ప్రభుత్వం గల తెలంగాణ రాష్టంలో ఉద్యోగి ఆత్మహత్య పాల్పడడం ఉద్యోగులకు తీవ్రమైన మనోవేదనకు గురిచేసిందన్నారు. సంతాపాన్ని తెలియచేసిన వారిలోజిల్లా టీఎన్జీ ఓస్ నాయకులు బైరీ సోమయ్య, పుల్లూరి వేణు గోపాల్, పనికెల రాజేష్,శ్యామ్ సుందర్, రామునాయక్,లక్ష్మి ప్రసాద్, మోయిస్,పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ బాధ్యులు అశోక్, నరేష్ తదితరులు ఉన్నారు.

ఫెన్సింగ్ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కాజీపేట

ఫెన్సింగ్ క్రీడలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని గ్రేటర్ వరంగల్ 47 వ డవిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ్ అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాజీపేట సెయింట్ ఫ్రాన్సస్ అక్షర హై స్కూల్‌లో 14,17 ఏళ్ల బాల బాలికల ఫెన్సింగ్ క్రీడాకారులను శనివారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా 47వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ సంకు నర్సింగ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఒలింపిక్ స్థాయిలో ఉన్న ఫెన్సింగ్ క్రీడాకారులను కాజీపేట పరిచయం చెయ్యడం శుభపరిణమం, ఫెన్సింగ్ క్రిడను భవిష్యత్తులో జిల్లాలో ఉన్న ప్రతి క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని జిల్లా కు రాష్ట్రనికి దేశానికి మంచి పేరు తీసుకొచ్చే క్రీడాకారులు తయారు కావాలన్నారు. ఫెన్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి దుబ్బ రాము మాట్లాడుతు జిల్లా స్థాయి పోటీలలో రణించిన ఫెన్సింగ్ క్రీడాకారులను ఈ నెల 29 నుంచి అక్టోబర్ 1వరకు వరంగల్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చెయ్యనున్నట్లు తెలిపారు.

మట్టి వినాయకులను పూజిద్దాం

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్



నవతెలంగాణ-హన్మకొండ

విఘ్నేశ్వరుడిని పూజించే ప్రక్రియలో భాగంగా రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను పూజించి ప్రజలు విఘ్నాల బారిన పడకూడదని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఉద్బోధించారు. యావత్ భారతదేశం అమితంగా ప్రేమించే వినాయకుడికి కూడా మట్టితో తయారు చేసిన ప్రతిమలే బాగా ఇష్టమని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 18 నుంచి జరుగనున్న వినాయకచవితి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం హన్మకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మట్టితో తయారుచేసిన వినాయకుడి ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వినాయకచవితి పండుగను పురస్కరించుకొని 10వేల మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ కొద్దీ సవంత్సరాలుగా యావత్ ప్రపంచవ్యాప్తంగా పర్యావరణం అన్న అంశం మీద ప్రత్యేకంగా మాట్లాడుకోవాల్సిన దుర్భర పరిస్థితులు ఉత్పన్నం అవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆ చర్చలో మనం జరుపుకోబోయే వినాయకచవితి పర్వదినం ఉండడం బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రకృతిని కాపాడుకుంటూ వయోపరిమితిని పెంపొందిచుకోవాల్సిన మనం ప్రకృతితో ఛాలెంజ్ వేసే పద్దతిలో చర్యలకు పూనుకొని మనకు మనం నిర్వీర్యమైపోతున్నామన్నారు. మన భారత దేశంలో ప్రజలందరూ భిన్నత్వంలో ఏకత్వం మెలసి జీవిచేందుకు పండుగలు దోహద పడుతున్నాయని, అంతేగాకుండా దేశసంస్కృతి,సంప్రాదాయాలను ప్రతిబింబిస్తున్నాయనడంలో ఎటువంటి సందేహం లేదని వ్యాఖ్యానించారు .

అయితే అదే సమయంలో రసాయనాలతో తయారుచేసిన వినాయక ప్రతిమలతో వాతావరణం కాలుష్యమౌతుందన్న ప్రమాదాన్ని ప్రజలు గమనించడం లేదని వాపోయారు. వాస్తవానికి తెలంగాణ ప్రాంతంలో ఆదినుండి జరుపుకునే గ్రామదేవతల పండుగలు అన్నికూడా ప్రకతి కాపాడుకునేందుకేనని అందులోభాగం అయిన వినాయకచవితి మాత్రం రసాయనాల బారిన పడి ప్రకృ తిని మలినం చేస్తుందన్నారు. మొక్కలు ఒక్కటి నాటడమే ప్రకతిని పరిరక్షించడం కాదని ప్రకృతితో పాటు పర్యావరణాన్ని కాపాడుకోవడం కూడా ప్రకతి ధర్మమని ఆయన చెప్పారు.

వరంగల్ పశ్చిమ లో గడిచిన ఐదు సవంత్సరాలుగా మట్టి వినాయకుల ప్రతిమలను ప్రోత్సహిస్తున్నట్లు చీఫ్‌విప్ వెల్లడించారు. వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలలో మట్టి వినాయకులతో చేసిన ప్రతిమలను వినియోగించడం లో హన్మకొండ జిల్లా యావత్ తెలంగాణ జిల్లాలకు ఓ రోల్ మోడల్ గా వ్యవహరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలి

13వ రోజుకి చేరిన కేయూ రిలే నిరాహార దీక్షలు



నవతెలంగాణ-కేయూ క్యాంపస్

యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరినీ రెగ్యులర్ చేయాలని కాకతీయ యూనివర్సిటీ అధ్యాపకురాలు ప్రసన్న రాణి డిమాండ్ చేశారు. శనివారం వారం కాకతీయ యూనివర్సిటీ పరిపాలనభవనం ముందు నిరసన కార్యక్రమానికి ప్రారంభ ఉపన్యాసం ఇస్తూ అనేక సంవత్సరం నుంచి పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్‌లోధ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయా లలో పనిచేస్తున్న 1445మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి వివిధ విశ్వవిద్యాలయలో పరిపాలన భవనం ముందు తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్ జెఎసి ఆధ్వర్యంలో నిర్వహించారు. గత 134 రోజుల నుంచి వివిధ రకాలుగా ఆందోళన పోరాటాలు చేస్తున్న కానీ ప్రభుత్వం దిగిరాకపోవటం మూలంగా గత్యంతరం లేని పరిస్థితులలో ఈ టెంట్ వేసి నిరసనలు తెలియజేయాల్సిన పరిస్థితి ఏర్పడ్డాదని ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ అధ్యాపకులు డాక్టర్ చీకటి శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులని రెగ్యులరైజ్ చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈదీక్షలో డాక్టర్ గడ్డం కష్ణ, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ బ్రహ్మయ్య, ఆర్డి ప్రసాద్, డాక్టర్ నాగయ్య జరుపుల చందులాల్, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ వీణ, డాక్టర్ దామెర బిక్షపతి, డాక్టర్ రవి కుమార్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ సంగీత్ కుమార్, డాక్టర్ మధుకర్ రావు,డాక్టర్ రఘువర్ధన్‌రెడ్డి, రేఖ, డాక్టర్ మంజుల, డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ కవిత, డాక్టర్ చంద్ర శేఖర్, కిషన్, సౌజన్య, డాక్టర్ సునీత, డాక్టర్ సుజాత, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ ఉషాకిరణ్, అమరేందర్, శివ, రాజేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓజోన్ పొర పరిరక్షణ ప్రజలందరి బాధ్యత

రీజనల్ సైన్ సెంటర్ ప్రాజెక్టు అసోసియేట్ అనిల్ నటేషన్

నవతెలంగాణ-హనుమకొండ



రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి నిర్వహించబడుతున్న హనుమకొండ హంటర్ రోడ్డు నందు గల రీజనల్ సైన్ సెంటర్ లో శనివారం 'ప్రపంచ ఓజోన్ దినోత్సవ' కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రీజనల్ సైన్స్ సెంటర్ ప్రాజెక్టు అసోసియేట్ అనిల్ నటేషన్ మాట్లాడుతూ భూమిపైన వ్యాపించి ఉన్న దాన్ని వాతావరణం అంటారు. ఇది సుమారు 1000 కిలోమీటర్ల వరకు వ్యాపించి ప్రోటో ఆవరణంతో ఆవరణం అనే ఐదు పురాణాలుగా వర్గీకరించబడి ఉంది .ఆవరణంలో గల సహజమైన తయారైన ఓజోన్ పొరగా కలిగి ఉంటుంది ఇది లేత నీలిరంగులో ఉండి సూర్యుని నుండి వెలువడే ప్రమాదకరమైన అతి నీళలోహిత కిరణాలను భూమి పైన పడకుండా జీవరాశులను కాపాడుతుందన్నారు. ఓజోను పొరను పరిరక్షించుకునేందుకు ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలని ప్రజలందరికీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క విద్యార్థి వారి కుటుంబ సభ్యుల తో వారి పరిసరాల ప్రాంతంలో ఉన్న ప్రజలతో ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకై కంకణబద్దులు కావాలని ప్రతిజ్ఞ రూపంలో సంకల్పం తీసుకున్నారు.

ఓజోన్ పరిరక్షణ అనేది ప్రత్యేక దినాన్ని పురస్కరించుకొని ఒకరోజు మాత్రమే కాకుండా ప్రతిరోజు ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు.నేటి విద్యార్థుల్లో, యువతలో, సైన్స్ అభిమానులు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, ప్రజలందరికి అవగాహన కల్పించుటకై సదస్సులు నిర్వహిస్తూ భూమి పై ఉన్న జీవరాశి మనుగడకై అందరూ తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రీజినల్ సైన్ సెంటర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నితీష్ రెడ్డి ,ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ రాకేష్, వెంకటేశ్వర రావు, సాయిని అశోక్‌కుమార్, రాజయ్య, అభినవ్, దీపిక, సబిత, రాము, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-శాయంపేట

హనుమకొండ పట్టణంలో ఈనెల 25, 26వ తేదీలలో జరిగే ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా రెండవ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ఎండి.ఇస్మాయిల్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా రెండవ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం విద్యార్థులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ విద్యారంగం పూర్తిగా నాశనమైందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హామీలు చెప్పడమే తప్పఅమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. కెసిఆర్ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ విద్యా పేద విద్యార్థులకు అందని ద్రాక్షలాగా మారి పోతుందని ఆ వేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 5 వేల కోట్ల స్కాలర్షిప్స్ ఫీజు, రియంబర్స్ మెంట్ పెండింగ్లో ఉన్నాయన్నారు. అలాగే ఎస్ఎంహెచ్ హాస్టల్స్‌కు సొంతభవనాలు లేవన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంఅమలు చేయాలన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనేవారి సమస్యలను పరిష్కరిం చాలన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి ఉద్యమాలను ఉదతం చేస్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికలలో ఓటు హక్కుతో విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు తగిన గుణపాఠం చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



ఆత్మకూర్ సర్పంచ్‌కు కలెక్టర్ అభినందన

నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ రాష్టంలోని మేజర్ గ్రామపంచాయతీలో ఎంతో శ్రమపడి..చేసిన అభివద్ధి పనులకే ప్రభుత్వం గుర్తించి నీకు ఈ అవార్డులు అందించిందని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సర్పంచ్ పర్వతగిరి రాజును అభినం దించారు. శనివారం ఆత్మకూర్ సర్పంచ్ పర్వతగిరి రాజు,డిఆర్డిఓ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ చేతన్ కుమార్‌రెడ్డి జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఈ సన్మానం నాకువద్దు మేజర్ గ్రామపంచాయతీ అయినా ఆత్మకూరును రాష్ట్రానికి ఆదర్శంగా అభివృద్ధి చేసినందుకు మేమే ఆత్మకూర్‌కు వచ్చి నీకుసన్మానం చేయాలని జిల్లా కలెక్టర్ అభినందించారు. శాలువతో సర్పంచ్ పర్వతగిరి రాజుకు సన్మానం చేసి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపా రు. మీ గ్రామ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని కలెక్టర్ భరోసానిచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండి మరిన్ని సేవలు చేసి మరిన్ని ఉత్తమ అవార్డులు పొందాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సర్పంచ్‌లకే ఆదర్శంగా నీవు నిలిచావని ప్రశంసలు కురిపించారు. అందరూ నీలాగా ఉంటే గ్రామాలు అభివద్ధి పథంలో నడుస్తాయని జిల్లా కలెక్టర్ కొనియాడారు.

18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు
ఓటరుగా నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-సుబేదారి

18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఈనెల 19వరకు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, ఓటరు జాబితాను సంబంధిత పోలింగ్ కేంద్రాలు తహసీల్దార్ కలెక్టర్ కార్యాలయంలో ప్రదర్శించడం జరుగుతుంది అని అన్నారు.ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ వెబ్ సైట్ లో ఓటు హక్కును https://voters.eci.gov.in పరిశీలించు కోవాలని కోరారు. జాబితాలో పేరు లేని వారు సంబంధిత ఫారాలను పూరించి బూత్ స్థాయి అధికారులు, తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించి నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు ఓటు హక్కు వినియోగం పై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ నెల 19 నాటికి ఓటరు నమోదు కార్యక్రమం ముగుస్తున్నప్పటికి, అక్టోబర్ 1, 2023 నాటికీ 18 ఏళ్లు నిండిన వారు కూడా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఓటరు జాబితాలో తమ పేరు పరిశీలించుకోవాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడిపై ఉంటుందని, తన పేరుతొ పాటు కుటుంబ సభ్యుల పేర్లను కూడా జాబితాలో సరి చూసుకోవాలని తెలిపారు.కళాశాల స్థాయిలో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ లను, చునావ్ పాఠశాలను, కళాశాలలో అంబాసిడర్లను నియమించామని తెలిపారు.

కళాశాల స్థాయి నుండి ఎన్నికల నిర్వహణకు యువతకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఆమె అన్నారు. అర్హత గల ప్రతీ యువత తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకొని నిర్భయంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ అట్టి ప్రకటన లో విజ్ఞప్తి చేసారు.

దళిత ముఖ్యమంత్రే తమ ఏజెండా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో దళిత ముఖ్యమంత్రే తమ ఏజెండాగా ముందుకెళ్తామని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ఇండియా (అథావలె) జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ ఎం.వెంకటస్వామి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర సామాజిక న్యాయ శాఖ సహాయ మంత్రి రాందాస్ అథావలె పిలుపు మేరకు హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్లో అక్టోబర్ 3న ఉదయం 11 గంటలకు పార్టీ 67వ ఆవిర్భావ సభతో పాటు 50 వేల మందితో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. దళిత బహుజనులంతా ఏకమై రాబోవు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్‌ను ఓడిస్తామని హెచ్చరించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ తున్న ఏకైక పార్టీ రిపబ్లికన్ పార్టీ అని అన్నారు. దళితుడిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేయడమే తమ పార్టీ ఏకైక లక్ష్యమన్నారు. అక్టోబర్ 3న నిర్వహించే భారీ బహిరంగ సభకు పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రి రాందాస్ అథావలె పాల్గొంటారన్నారు. ఈ బహిరంగ సభకు 33 జిల్లాల నుంచి కార్యకర్తలు, బడుగు బలహీన వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పసుల రవికుమార్, కార్యనిర్వాహక అధ్యక్షులు ఐరేణి శ్రవణ్ కుమార్, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి శివరాజ్ పాల్గొన్నారు.

ఆపిల్ హైస్కూల్లో వినాయక చవితి వేడుకలు

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట బాపూజీ నగర్ లోని ఆపిల్ హై స్కూల్ నందు ప్రిన్సిపల్ రమాదేవి అధ్యక్షతన శనివారం వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయక చవితి విశిష్టతను విద్యార్థులకు వివరించడం జరిగిందని, పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను వాడాలన్నారు, అనంతరం విద్యార్థులకు మట్టి వినాయకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రాజు, ఉపాధ్యాయులు రమ్య, అరుణ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

సమ్మె విరమిస్తే సమస్యలు పరిష్కరించని ప్రభుత్వం : రాపర్తి రాజు



నవతెలంగాణ-జఫర్‌గడ్

రాష్ట్రవ్యాప్తంగా 34 రోజులపాటులి గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు సమ్మె విరమిస్తే డిమాండ్లను పరిష్కరిస్తామని మంత్రి దయాకర్ రావు ప్రభుత్వం హామీ ఇచ్చి నెల రోజులు గడిచినప్పటికీ పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించకపోవడం సిగ్గుచేటాని అన్నారు. శనివారం మండల ఎంపీడీవో కార్యాలయం ఎదుట రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సూపరింటెండెంట్‌కు అందజేశారు. గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని తెలంగాణ గ్రామ పంచాయతి ఉద్యోగ కార్మిక సంఘాల జిల్లా చైర్మన్ రాపర్తి రాజు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించకపోతే అక్టోబర్ ఒకటో తేదీన వేలాది మందితో హైదరాబాదులో సభ జరుపుతామని, అక్టోబర్ 2 నుండి నిరావధిక సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు క్రాంతి కుమార్, కార్యదర్శి వివేక్ సింగ్, సభ్యులు మల్లేశం, బిక్షపతి, సారంగం, సోమయ్య, సులోచన, లక్ష్మి, ప్రభ తదితరులు పాల్గొన్నారు.

22న కల్లు గీతా కార్మికుల మహాధర్నా



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కల్లు గీతా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22న ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నా జయప్రదం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాల్నే వెంకట మల్లయ్య పిలుపు నిచ్చారు. శనివారం మండలంలోని శివునిపల్లిలో ఆసంఘం కార్యాలయంలో మండల అధ్యక్షుడు మాచర్ల రఘు, జిల్లా అధ్యక్షుడు కుర్ర ఉప్పలయ్య గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా కమిటీ సభ్యులు మాచర్ల రఘు రాములు, పొన్నం రంజిత్, శ్రీనివాస్, బిక్షపతి, నర్సయ్య, వంగ వేణు, సదానందం, సురేష్, బత్తిని శ్రీను, బాబు, వెంకటయ్య, నారాయణ, రాజు, అబ్బసాయిలు, పులి స్వామి, సుధాకర్, అశోక్, ఎల్లయ్య, క్రిష్ణ, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



ధరణి సాకుతో భూ కబ్జాలకు పాల్పడొద్దు : గంగాపురం గ్రామస్తులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

ధరణి సాకుతో భూకబ్జాలకు పాల్పడవద్దని గంగాపురం గ్రామస్తులు పేర్కొన్నారు. మండలంలోని ఆలింపూర్ శివారు సర్వే నెంబర్లు 201,202,203, ఇతర నెం బర్లలో ఉన్నటువంటి భూమిని కొంతమంది కబ్జాదారులు కన్ను వేసి కబ్జా చేసి ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇదే నెంబర్లు, ఇతర నెంబర్లలలో తాత ము త్తాతల నుంచి దాదాపుగా 150 సంవత్సరాల నుండి కబ్జాలలో పట్టాలలో మేమే ఉన్నాము. మాకు ఇదే భూమి జీవనాధారంగా బతుకుతున్నామని, రాష్ట్ర ప్రభు త్వం తీసుకువచ్చిన ధరణిలో పేరు కనిపించడం లేదనే సాకుతో కొంత మంది లంచగొండి అధికారులతో చేతులు కలిపి ఈ భూమిని లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు. ఇదే విషయమై గతంలో పలుమార్లు జిల్లా కలెక్టర్‌కు స్థానిక ఎమ్మార్వోకు లిఖితపూర్వకంగా, నోటి మాటల ద్వారా గోడును వెళ్లబోసుకోవడం కూడా జరిగినప్పటికీ అయినప్పటికీ వారి తీరు మారడం లేదు. మరోసారి శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఈ విషయాన్ని తెలియజేశామన్నారు.తక్షణమే అలాంటి ప్ర యత్నాలు మానుకోవాలని గంగాపురం గ్రామానికి చెందిన రైతులు బందారం ఆ నందం, బందారం సుదర్శన్, బందారం మల్లయ్యా, బందారం గంగయ్య, బందారం భారతమ్మ, బందారం అంజమ్మ, బందారం ఎల్లమ్మ, బందారం శివకుమార్, బందారం భాస్కర్, బందారపు యాదగిరి, బందారం దేవయ్య, బందారం రాజు, బందారం రవి, బందారం ఏసేపు,తాళ్లపల్లి లాజర్ రైతులు తెలిపారు.



యాదవుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి

యాదవుల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు, శనివారం పర్వతగిరిలోని మంత్రి నివాసంలో పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన పలువురు యాదవ సంఘం నాయకులు మంత్రి ఎర్రబెల్లిని కలిసి యాదవుల ఆరాధ్య దైవం గంగదేవి గుడి నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అదనపు నిధులు మంజూరు చేయాలని, డీడీలు చెల్లించిన ప్రతి ఒక్కరికి గొర్రెలను పంపిణీ చేయాలని యాదవులు మంత్రి ఎర్రబెల్లి దృష్టికి తీసుకువెళ్లారు, స్పందించిన మంత్రి ఎర్రబెల్లి యాదవ సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి అదనంగా 10 లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గంగదేవి గుడి నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని తహసిల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు. డీడీలు చెల్లించిన ప్రతి ఒక్కరికి గొర్రెల యూనిట్లను మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు, ఈ సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లికి కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సత్కరించారు. అనంతరం పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన యాదవ సంఘానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు యాదవ సంఘం పెద్ద గొల్ల సలేంద్ర సోమన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్, బిజెపి పార్టీల నుంచి మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు, ఈ సందర్భంగా మంత్రి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు సలేంద్ర శ్రీనివాస్, బెల్లి యుగంధర్, జిట్టబోయిన యాకయ్య, చిలువేరు సంపత్, చిలువేరు గట్టయ్య, కత్తుల యాకయ్య, కత్తుల సొమ్మల్లు, కొంగరిలోని, జిట్టబోయిన కుమార్, కొంగరి సంతోష్, తదితరులు పాల్గొన్నారు,

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రామవరం గ్రామంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను మండల పార్టీ అధ్యక్షుడు సింగర్ రామోజీ స్థానిక సర్పంచ్ మందుల శిరీష మల్లేశులు బాధిత కుటుంబాలకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూదన్ ఆధ్వర్యంలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, ఎంపీటీసీ విజయలక్ష్మి, అమరేందర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రాము, ఉపసర్పంచ్ రమేష్, నాయకులు సతీష్, ఆసిఫ్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులకు నిరాశ

జేపీఎస్‌లతో విలీనం చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పల్లె ప్రగతి కార్యక్రమంలో ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు (ఓజెపిఎస్)లు అహర్నిశలు కృషి చేస్తున్నప్పటికీ ఓజెపిఎస్‌లను ప్రభుత్వం గుర్తించకపోవడంతో నిరాశ నిస్పృహలకు గురయ్యారు. ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ల ద్వారా పోటీ పరీక్షలలో ప్రతిభను కనబరిచి ఉద్యోగాలు సాధించినప్పటికీ అవుట్సోర్సింగ్‌ల పేరుతో సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు శ్రమ దోపిడీకి గురవుతున్నారు. శ్రమను గుర్తించడం లేదనే ఆవేదనలో ఓజెపిఎస్‌లు ఉన్నారు. 2 ఓజేపిఎస్‌లు అతి తక్కువ వేతనం పదివేల ఆరువందలతో పనిచేస్తుండటంతో కుటుంబ పోషణ భారంగా మారింది. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమంలో జెపిఎస్‌లతో సమానంగా ఓజేపిఎస్లు పని చేస్తున్నారు. ఒకే శాఖలో పనిచేస్తున్న జెపిఎస్‌లను ఓజెపిఎస్లను విభజిస్తూ ప్రభుత్వం విభజించు పాలించు చర్యలు చేపడుతుందని ఆవేదనలో ఓజేపిఎస్‌లు చర్చించుకుంటున్నారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో నర్సరీల నిర్వహణ, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, స్మశాన వాటికలతో పాటు ఉపాధి హామీ పనుల్లో కూలీలకు పనులు కల్పించడంలో ఓజేపిఎస్‌ల శ్రమ వెలకట్టలేనిది. గ్రామాల అభివృద్ధిలో జేపీఎస్‌లతో సమానంగా పనిచేస్తున్న ఓజెపిఎస్‌లను ప్రభుత్వం వెంటనే గుర్తించి జెపిఎస్‌లలో విలీనం చేసి క్రమబద్ధీకరించేందుకు చర్యలు చేపట్టాలని ఓజేపిఎస్‌ల సంఘం ప్రభుత్వాన్ని కోరింది.



వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో స్టేషన్‌ఘన్‌పూర్ ప్రాంత పోరాట యోధులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

1946లో ప్రారంభమైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం కుల, మతాలకు, ప్రాంతీయ బేధాలకు అతీతంగా సాగిన మహత్తర పోరాటమది. వెట్టిచాకిరిని ప్రతిఘటించిన పోరాటం. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. నేటికీ స్ఫూర్తిదాయకం. తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమాలు, అందులోనూ సాయుధ పోరాటంలో పాల్గొన్న ప్రముఖులల్లో స్టేషన్‌ఘన్‌పూర్ ప్రాంతంలో అటు దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంతోపాటు,ఇటునిజాం నవాబు అరాచకాలకు ఎదురొడ్డి నిలిచారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించారు. యవ్వన ప్రాయంలోనే నిజాం, భూస్వామ్య వ్యతిరేక ఉద్యమంలోకి దిగి.. పీడిత, తాడిత వర్గాల అభ్యున్నతి కోసం, హక్కుల కోసం పోరాడారు. కొందరూ పుట్టింది భూస్వామ్య కుటుంబంలోనే అయినా, అదే భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరు సాగించిన వారు కూడా ఈ ప్రాంతంలో ఉన్నారు. నిజాం కాలంలో వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో జరిగినవే గాకుండా అనేక పోరాటాలల్లో కూడా పాల్గొన్నారు. నిజాం అరాచకాలను ఎదిరించారు. ప్రజల కోసం ఆయుధం పట్టడంలో ప్రజల కోసం పనిచేయడంలో ఓ తృప్తి ఉందని ముందుకు సాగారు. కమ్యూనిస్టు పార్టీ వందేళ్లకు పైగా ఘన చరిత్ర ఉన్నది. పాటలు కట్టి ప్రజలను చైతన్యవంతులను చేయడం, భూస్వాముల గడీలపై దాడులు చేయడం, ధాన్యాన్నిపేదలకు పంచడం, గ్రామాలను విముక్తం చేసి, భూములను రైతులకు పంచిపెట్టారు. ఇప్పగూడెం, తాటికొండ, క్రిష్టాజి గూడెం, లింగంపల్లి గ్రామాలకు చెందిన వారు. స్టేషన్ ఘన్‌పూర్ పరిసర ప్రాంతంలో తెలంగాణలోని పల్లెపల్లెకు తిరిగి నిజాం అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచారు. నైజాం పోలీసులు, భూస్వాముల ప్రైవేటు సైన్యాలను హడలెత్తించేలా గెరిల్లా పోరాటంలో సైతం కొందరూ పాల్గొన్నారు. వ్యవసాయ భూములను తమ గుప్పిట్లో పెట్టుకుని నిజాం రాజు, ఆయనకు సహకరించే దేశముఖ్‌లు రైతుల మీద దౌర్జన్యాలకు పాల్పడుతూ, వారి శ్రమను దోచుకుంటుంటే చూసి సహించలేక, వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఉద్యమాల పురిటి గడ్డ జనగామ తాలూకాలో పాలకుర్తి ప్రాంతంలో వీరనారి చాకలి ఐలమ్మ, నల్లా నర్సింహులు, షేక్ బందగీ, వీరరెడ్డి నర్సింహ రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ పరిసర ప్రాంతాల పెండ్యాల రాఘవ రావు, రాంపూర్ కృష్టారెడ్డి, చల్లా రాఘవరెడ్డి, చాకలి తిరుపతి నాయకత్వంలో తాటికొండ నుంచి అక్కనపల్లి తిరుపతయ్య, ఇప్పగూడెం యస్‌రెడ్డి కృష్టారెడ్డి, న్యాయం లింగారెడ్డి, (లింగనబోయిన) కమ్యూనిస్టు కొమురయ్య, కోడెపాక(మంగలి)తొంటమల్లయ్య, ములుకుట్ల చంద్రయ్య, (తొడెంగల)కోతి సోమయ్య, కొలిపాక చంద్రయ్య, క్రిష్టాజి గూడెం సంజీవ రెడ్డి లింగంపల్లి గ్రామాలనుండి పోరాటంలో పాల్గొన్నవారే. నల్ల నరసింహులు దళంలో సభ్యులుగా పనిచేసిన ప్రముఖుల్లో కమ్యూనిస్టు పార్టీకి పునాదులు వేసిన ఎస్ రెడ్డి కృష్టారెడ్డి పార్టీ స్థాపనలో మొదటి వారు. అజ్ఞాత జీవితం చాలా రోజులు గడిపాడు. గుల్బర్గా, వరంగల్, ఖమ్మం జైలులో చాన్నాళ్లుగా ఉన్నారు.1957లో కృష్టారెడ్డి మరణించారు. అటు తరువాత న్యాయం లింగారెడ్డి దళంలో ముఖ్య సభ్యుడిగా ఉన్నప్పుడు, ఇప్పగూడెం గ్రామ పరిసర ప్రాంతాలలో ఒకరిద్దరి భూస్వాములను దుర్గ్యనాయక్ దళం వచ్చి వారి ఆగడాలను మట్టుపెట్టిందట. ఆ ఘటన అనంతరం లింగారెడ్డిని రజాకార్లు పోలీసు యూనియన్ చంపాలని వెంబడిస్తే కమ్యూనిస్టు పార్టీ సహకారంతో మండల కేంద్రమైన రఘునాథపల్లి రైల్వే స్టేషన్ నుండి బొంబాయికి వెళ్లారు. అక్కడ సుమారు 15, 20 సంవత్సరాలు మగ్గం పని చేసుకుంటూ జీవనం సాగిస్తూ మరలా దేవులపల్లి వెంకటేశ్వరరావు పిలుపుతో మళ్లీ గ్రామానికి చేరుకొని పార్టీ కార్యక్రమాలను కొనసాగించారు. కోతి సోమయ్య దళంలో కొరియర్‌గా సమాచారాన్ని రాబట్టడంలో కీలకంగా పని చేశారు. మంగలి మల్లయ్య పోలీసుల చిత్రహింసలకు గురయ్యారు.వరంగల్ జైలులో జైలు జీవితం అనుభవించారు. చివరకు పోలీసుల దెబ్బలతోనే చనిపోయారు. ములుకుంట్ల చంద్రయ్య, కొలిపాక చంద్రయ్య, కమ్యూనిస్టు కొమురయ్య వీరు దళంలో గెరిల్లా పోరులో ఉండేవారు. వీరితో పాటు ఎరుకల కొమురయ్య, దైద సాయిలు, కుమ్మరి గురువయ్యలు, దళానికి సహకారాన్ని అందించేవారట. నల్ల నరసింహులు ఇప్పగూడెం గ్రామంలో బంధువుల వద్ద మూడు నెలలు ఒకే గదిలో అజ్ఞాత జీవితం గడిపారని చెబుతుంటారు. ఈప్రాంతంలో ముఖ్యంగా నాయకులు నల్ల నరసింహులు, నెలుట్ల మోహన్ రావు, పెండ్యాల రాఘవరావు, చకిలం యాదగిరిరావు నాయకత్వం బలంగా వినిపించేది. ఇంతటి చరిత్ర కలిగిన ఇప్పగూడెం గ్రామం జనగామ ప్రాంతానికే బొడ్రాయిగా నిలిచింది. నిజాం నవాబు పాలనలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వెట్టిచాకిరి విముక్తి కోసం పనికి తగిన పైసలు రావాలని పెత్తందారులు, దొరలు అవహేళన చేసిన పట్టనట్టుగా, నైజం పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుల్లో తాటికొండ గ్రామవాసి అక్కనపల్లి తిరుపతయ్య ఒకరు. నాయకులు పెండ్యాల రాఘవ రావు, రాంపూర్ కష్టారెడ్డి, చల్లా రాఘవరెడ్డి, చాకలి తిరుపతి నాయకత్వంలో నిజాం పాలనకు వ్యతిరేకంగా పనిచేశారు. ప్రజల కోసం ఆయుధం పట్టడంలో, ప్రజల కోసం పనిచేయడంలో ఓ తృప్తి ఉందనిబర్మ తుపాకీ, తోటేదారి, రెండు మాగజైన్లు కల్గిన గన్నులు చేతపట్టుకుని పోరాడారు. రామరం గండిలో పోలీసులు, రజాకర్ల మూకలు ఊర్లను దోచుకునేందుకు వస్తే, కమ్యునిస్టులంతా ఏకమై పోరాడారు. తిరుపతయ్య మరణించారు. గ్రామంలో యువకులంతా తిరుపతయ్య అడుగు జాడల్లో నడవాలని,వారు చూపిన పోరాట స్ఫూర్తితో తిరుపతయ్యనుఆదర్శంగా తీసుకుని, ఎర్రజెండా పట్టుకుని అనేక ప్రజా పోరాట ఉద్యమాలు కొనసాగిస్తున్నారు.

ఈ ప్రాంతాల్లో ఏ ఇంట కదిలించినా కమ్యూనిస్టు చరిత్ర, ఏ తాతను కదిలించిన ఎర్రజెండా ముచ్చటే సాయుధ పోరాట వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని పేదలు, మహిళలు, అణగారిన వర్గాల సమస్యలపై నిత్యం స్పందిస్తూ, నేటి ఉద్యమాల ఖిల్లా, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన జనగామ జిల్లాలో స్టేషన్‌ఘన్‌పూర్ గడ్డపై కమ్యూనిస్టు పార్టీ బలంగా ఉన్నది.





సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులే

సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కానక రెడ్డి

నవతెలంగాణ-నర్మెట్ట

వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి వారసులు కమ్యూనిస్టు లేనని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కానక రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు 10 నుండి 17 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించండం జరుగుతుందన్నారు. శనివారం హన్మంతపూర్ గ్రామంలో వీర తెలంగాణ సాయుధ పోరాటం అశువులు బాసిన అమరవీరులకు నివాళ్ళు అర్పించి పార్టీ జండాను మాజీ సర్పంచ్ ఇరుగు కృష్ణమూర్తి ఆవిష్కరించారు. అనంతరం మండల పార్టీ ఇన్‌చార్జి భూక్య చందు నాయక్ అధ్యక్షతన వహించగా మోకు కనక రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఆనాడు నిజాం ప్రభుకు వ్యతిరేకంగా పోరాడింది కమ్యూనిస్టులే అని అన్నారు. సాయుధ పోరాటంలో 4 వేల మంది కమ్యూనిస్టులు అమరులయ్యారని, 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ అయిందన్నారు. ఈ విషయం తెలుసుకోలేని బీజేపీ నాయకులు ఇది ముస్లింలకు హిందువులకు జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తున్నారన్నారు. దీనిని కమ్యూనిస్టులు, ప్రజలు ఒప్పుకోరని తగిన బుద్ధి చెబుతారన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగాసెప్టెంబర్ 17 జనగామ జిల్లా కేంద్రంలో కామాక్షి ఫంక్షన్ హాల్‌లో జరిగే ముగింపు సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దడిగే సందీప్, బాణోత్ ధర్మభిక్షం, పార్టీ నాయకులు నర్సింహులు మాచర్ల రామస్వామి, జి.రాంమల్లయ్య ఐలయ్య, లక్ష్మి, ఐలమ్మ, యాదమ్మ, ఇరుగు తులసమ్మ, యాదగిరి, పరశురాములు కాల్వ రాములు, కోరెళ్ళ రామచంద్రు, ఇరుగు బాబు, ఇరుగు పోచమ్మ, బైరగోని శంకరయ్య, ఏదునూరి యాదగిరి, విద్యార్థులు అమర వీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీని తిప్పికొట్టండి : సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యదరిగి, సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్

జనగామ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ కుట్రలను తిప్పి కొట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యదరిగి పిలుపు నిచ్చారు. సీపీఎం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని జనగామ మండలంలోని సిద్దెంకి, పసరమడ్ల, గానుగపహాడ్, ఎర్రగొల్లపాడు, పెద్దపాడు, మరిగడి గ్రామాలలో సాయుధ పోరాట అమరవీరుల స్థూపాలను సందర్శించి వారికి ఘనంగా నివాళులర్పించారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు బహిరంగ సభ విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పొత్కనూరి ఉపేందర్, కన్నెబోయిన బాలరాజు, బండి రాజుల, శ్రీరాములు, బొట్టి గట్టయ్య, పెద్దపాడు రాములు, బెజ్జరబోయిన మల్లేష్, పసరమడ్ల కృష్ణమూర్తి, గురుజాల లక్ష్మీనరసింహారెడ్డి, గుండెల్లి రాజు, కూరాకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మరోవైపు జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభను జయప్రదం చేయాలని సీపీఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని మార్కెట్ యార్డులో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సాయుధ పోరాట యోధులు ఆకుల పెంటయ్య స్థూపానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జనగామ పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, వెంకటేష్, గుండెల్ని రాజు, ముత్యపు రఘు, కాలువ కనకరాజు, మల్లేశం, గడ్డం రవి తదితరులు పాల్గొన్నారు.



జిల్లా సదస్సు జయప్రదం చేయండి : చందు నాయక్

నవతెలంగాణ-జఫర్‌గడ్

మోడీ ప్రభుత్వం ఢిల్లీలో రైతు ఉద్యమానికి లిఖిత పూర్వకంగా ఇచ్చిన హామీలపై చేసిన మోసానికి నిరసనగా దేశ వ్యాప్తంగా రెండో దశ రైతాంగ ఉద్యమానికి సన్నద్ధం, సెప్టెంబర్ 30న సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా సదస్సు జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షుడు పిన్నింటి సమ్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో భూక్య చందు నాయక్ మాట్లాడుతూ డిసెంబర్ 9, 2021న ప్రధాన మంత్రి మోడీ లిఖిత పూర్వకంగా ఇచ్చిన హామీల ఆధారంగా ఢిల్లీని ఘెరావ్ చేసిన రైతు ఉద్యమం తాత్కాలికంగా విరమించుకుంది. హామీలను అమలు చేయక రైతులను మోడీ ప్రభుత్వం చేసిన మోసాన్ని మళ్ళీ ప్రజలలోకి తీసుకు వెళుతూ దేశ వ్యాప్తంగా రెండో దశ రైతు ఉద్యమం ప్రారంభించాలని సంయుక్త కిసాన్ మోర్చా నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఎస్‌కేయం జనగామ జిల్లా సదస్సు సెప్టెంబర్ 30వ తేదీన నిర్వహించనున్నట్లు నిర్ణయించామని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య, మండల కార్యదర్శి నక్క యాకయ్య, మండల కమిటీ సభ్యులు వడ్లకొండ రాజు, వేల్పుల చిన్న రాములు, ఎండి శంషుద్దీన్, కొండబోయిన అంజయ్య, మొగుల గాని చిన్న రాములు, అజయ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యత దినోత్సవం ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్ శివలింగయ్య

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ జాతీయసమైక్యత దినోత్సవ ఏర్పాట్లపై శనివారం కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తన కార్యాయలంలో సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17న కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జెండా ఆవిష్కరణ చేస్తారని చెప్పారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించి అభివృద్ధి పథకాలపై ప్రసంగిస్తారని తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, స్వాతంత్ర్య సమర యోధులు, పుర ప్రముఖులు హాజరయ్యేందుకు అవసరమైన ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి ఇస్మాయిల్, జిల్లా వ్యవసాయాధికారి వినోద్ కుమార్, విద్యా శాఖ అధికారి రాము, డివిహెచ్ఓ డాక్టర్ మనోహర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి కోర్నెలియస్, బి.సి. సం క్షేమ శాఖ అధికారి రవీందర్,పంచాయతీ రాజ్ ఈఈ చంద్రశేఖర్, మున్సిపల్ కమీషనర్ రజిత, విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ ధన్‌రాజ్, ఈడిఎం దుర్గారావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి రవీందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విజయభేరి విజయవంతం చేయాలి : యూత్ కాంగ్రెస్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఈ నెల 17న హైదరాబాద్ శివారులోని తుక్కుగూడలో జరిగే విజయ భేరి భారీ బహిరంగ సభను విసయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశంలో నిర్ణయించారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ పార్టీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జిల్లేల సిద్దారెడ్డి, ఉడుత రవి, మోటె శ్రీనివాస్, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ పిట్టల సతీస్, ఆకుల లక్ష్మయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి పాల్గొన్నారు.

పేద ప్రజలను ఆదుకోవడంలోనే సంతృప్తి : శ్రీరాం శ్రీనివాస్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సమాజంలోని పేద ప్రజలకు అవసరమైన పనులు చేస్తూ వారిని ఆదుకోవడంలోనే మనసుకు సంతృప్తి కలుగుతోందని లయన్స్ క్లబ్ ప్రతినిధి, ప్లానర్ శ్రీరాం శ్రీనివాస్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం పిఆర్‌సి ఏనుగు నర్సిరెడ్డి మనువళ్ళు అరుష్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, వేద కృష్టారెడ్డిల జన్మదినం సందర్భంగా శనివారం క్లబ్ అధ్యక్షులు శ్రీనివసాస్ బాబు అధ్యక్షతన స్థానిక వర్ధన్ అనాథ ఆశ్రమంలో, ప్రాథమిక పాఠశాల (రైల్వేస్టేషన్)లలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, పెన్సిళ్ళు, ఆట వస్తువులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పేదలకు సౌకర్యాలను కల్పించడంలో ఎంతో తృప్తి కలుగుతోందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గాదె వెంకటేశ్వర్లు, పూర్వ అధ్యక్షులు రంగరాజు ప్రవీణ్‌కుమార్, వేణుగోపాల్‌రెడ్డి, సుమన్, రవీందర్, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశ్రమ నిర్వహకురాలు కత్తుల లక్ష్మి పాల్గొన్నారు.





ఐటిఐలో ఉపాధి అవకాశాలు అనేకం

రీజనల్ డిప్యూడి డైరెక్టర్ పి.నర్సయ్య

నవతెలంగాణ-జనగామ

ఐటిఐ పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు అధికంగా ఉంటాయని ఉపాధి,శిక్షణశాఖ హైదరాబాద్ రీజియన్ రూజనల్ డిప్యూటి డైరెక్టర్ పి.నర్సయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి తేజ ఐటీఐ స్నాతకోత్సవం కళాశాల ప్రిన్సిపల్ పిల్లలమర్రి వేంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనగామలోని శ్రీ సాయితేజ ఐటీఐ, శ్రీసాయి ఆదిత్య స్టేషన్‌ఘన్‌పూర్, శ్రీ సోమేశ్వర లక్ష్మినర్సింహస్వామి పాలకుర్తి ఐటిఐలలో 2021-2023 సంవత్సరంలో చదివి ఆల్ ఇండియా ట్రేడ్ టెస్ట్ జులై 2023లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు స్నాతకోత్సవం కార్యక్రమం నిర్వహించి సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.నర్సయ్య ముఖ్యథితిగా పాల్గొని మాట్లాడుతూ ఈ సంవత్సరం ఐటిఐ పూర్తి చేసి అప్రంటీస్ షిప్ చేయు విద్యార్థులకు నెలకు రూ 10 వేల నుంచి రూ 12000 వరకు వేతనం అంధించనున్నట్లు తెలిపారు. అలాగే ఐటిఐలలో అడ్మిషన్ల ప్రక్రియ ఈ నెల 19వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అహ్వానితులుగా పాల్గొన్న ఉపాధి, శిక్షణ శాఖ హైదారాబాద్ రీజియన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ట్రైనింద్ కెవి చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు నైపుణ్యం గల శిక్షణ కేవలం ఐటిఐల ద్వారనే మాత్రమే అందిస్తారన్నారు. ఐటిఐ చేసిన విద్యార్థుల సర్టిఫికేట్స్ ప్రపంచంలోని అన్ని దేశాలలో చెల్లుబాటు అవుతుందన్నారు. నైపుణ్యం గల విద్యార్థులు ఎక్కడకు వెళ్లిన రానించగలరన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ ఐటిఐల యాజమన్య సంఘం రాష్ట్ర కార్యదర్శి టి.గణేష్, జనగామ జిల్లా కన్వీనర్ హరి కృష్ణ, డైరెక్టర్ కె.గంభీర్ రెడ్డి, వి.లక్ష్మి రెడ్డి, కవిత, విజయలక్ష్మి, సోమశంకర్, శ్రీ సాయి తేజ ఐటిఐ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కడియంను కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు





నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని మాణిక్యపురం గ్రామం నుండి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిట్ల ఉపేందర్ రెడ్డి మాణిక్యపురం గ్రామ సర్పంచ్ చౌదరిపల్లి శ్వేత పూర్ణచందర్ ఆధ్వర్యంలో 150మంది బీఆర్ఎస్ కార్యకర్తలతో కలసి మాజీ ఉప ముఖ్యమంత్రివర్యులు, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సిద్దులు, గ్రామశాఖ అధ్యక్షుడు, వార్డు మెంబర్స్, గ్రామముఖ్య నాయకులు, గ్రామంలోని అన్ని కులస్తుల పెద్దలు, ప్రజలు పాలొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని శనివారం చిల్పూర్ మండల పరిషత్ అధ్యక్షురాలు బొమ్మిశెట్టి సరితాబాల రాజు ఆధ్వర్యంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా టిక్కెట్టు ప్రకటనతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాపూర్ ఎంపిటిసి మునిపల్లి సుధాకర్, క్రిష్టాజి గూడెం ఎంపిటిసి సాదం నర్సింహులు, నాయకులు పొన్నం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘనపూర్ మండలం పాంనూర్ గ్రామం నుంచి కూడా శనివారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని దాదాపు 50మంది పార్టీ శ్రేణులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోతి రేణుకారాములు, ఇనుగాల రాజిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల సపంత్ రెడ్డి, బత్తిని అశోక్, రాజేష్ ఖన్నా, వంగ సారయ్య, బీరయ్య, యాదగిరి, అమర్ పాల్గొన్నారు.

భవన నిర్మాణ సంఘం మండలాధ్యక్షునిగా సురేష్

నవతెలంగాణ-పాలకుర్తి

భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) మండల అధ్యక్షునిగా మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన ఘనపురం సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షుడు ఆకులశ్రీనివాస్ తెలిపారు.శనివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మండల గౌరవాధ్యక్షునిగా మామిండ్ల సోమయ్య, మండల ఉపాధ్యక్షుడిగా మోత్కుపల్లి విజయ్, ప్రధాన కార్యదర్శిగా సుధాకర్, కోశాధికారిగా ప్యారపు సోమయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులుగా కత్తుల సీతారాములు ఎన్నికయ్యారని శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపు నిచ్చారు.

ఆర్ఎస్ ప్రవీణ్‌ను కలిసిన నియోజక వర్గ ఇన్‌చార్జీ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను శనివారం స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆకారపు దేవన్న మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేవన్న విలేకర్లతో మాట్లాడారు. నియోజక వర్గంలో పార్టీ వివరాలు అడిగి తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తమ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉంటారని అన్నారు. బడుగు, బహుజనవాదులకు అండగా ఉండే బీఎస్పీని ప్రజలంతా ఆదరించాలని కోరారు.

నూతన గ్రామ కమిటీ నియామకం

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని బోడోని కుంట గ్రామపంచాయతీలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొవ్వూరు ప్రతాపరెడ్డి పాలకుర్తి నియోజకవర్గ నాయకురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక ఆధ్వర్యంలో శనివారం నూతనగ్రామ నియామకం చేపట్టడం జరిగింది. అధ్యక్షులుగా వాంకుడోత్ బిక్షపతి ఉపాధ్యక్షులుగా వాంకుడోత్ బాలు ప్రధాన కార్యదర్శిగా వాంకుడు ఏష, వివిధ రంగాలకు చెందిన కమిటీలను వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోమ నరసయ్య కొడకండ్ల పట్టణ అధ్యక్షులు రవీందర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దర్గారం బిక్షపతి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : సర్పంచ్



నవతెలంగాణ-చిన్నగూడూరు

గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయం అని సర్పంచ్ బానోత్ శిరీష మంగీలాల్ అన్నారు. శనివారం మండలంలోని పగిడిపల్లి గ్రామంలో సీసీ రోడ్లను ప్రారంభించారు. ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పరుస్తూ ఆదర్శ గ్రామంగా చేయడమే లక్ష్యమన్నారు. గ్రామస్తులు కూడా అభివృద్ధికి సహకరించి భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాలమల్లు, వెంకన్న, యూత్ మండల అధ్యక్షుడు మురళి, వార్డు సభ్యులు సింధుజ శ్రీపాల్, హైమ, గ్రామస్తులు వెంకన్న, యాకయ్య, బిక్షమయ్య, రవిచంద్ర యూత్ అధ్యక్షులు డానియల్, గ్రామ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కొత్త రోడ్డు నిర్మించాలని...
సీపీఐ రాస్తారోకో



నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా కేంద్రం నుండి తొర్రూరు సబ్ డివి జన్ వరకు ప్రధాన బీటీ రోడ్, కల్వర్టులు ధ్వంసం అయ్యాయనీ ప్రయాణికులకు, వాహన దారులకు ఇబ్బంది పడుతున్నారని వెంటనే కొత్త రోడ్ నిర్మించాలని శనివారం సీపీఐ అధ్వర్యంలో తొర్రూర్ రహదారి పై మానుకోటలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ ప్రధాన రహదారి, కల్వర్టులు ధ్వంసం అయ్యాయని ఎంపీ, ఎమ్మెల్యే అధికారులు పట్టించకోవడం లేదన్నారు. అర కిలో మీటర్‌కు ఒక గుంత ఉండి ప్రధాన రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని, వెంటనే కొత్త రోడ్ నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పెరుగు కుమార్, చింత కుంట్ల వెంకన్న, కట్లోజు పాండు రంగ చారీ, వరిపెల్లి వెంకన్న, భైసా స్వామి, తూటీ వెంకట్ రెడ్డి,చిర్ర వెంకన్న, చిర్ర సత్యనారాయణ, గార అనిల్, సలీం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ గ్రామాలో యూనియన్ బ్యాంక్ పంట రుణాలు

యూనియన్ బ్యాంకు డిజీఎం పి.సత్యం



నవతెలంగాణ-గూడూరు

ఏజెన్సీ గ్రామాలలో పోడు పట్టాలకు యూనియన్ బ్యాంకు పంట రుణాలు అందిస్తుందని గిరిజన రైతులు సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ డీజీఎం సత్యం అన్నారు. శనివారం ఏజెన్సీ గ్రామాలైన మట్టేవాడ గ్రామంలో గిరిజన పోడురైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఉమ్మడి మట్టెవాడ గ్రామపంచాయతీ ఆధీనంలో గూడూరు యూనియన్ బ్యాంక్ అధికారులు పోడు రైతులకు లోన్ దరఖాస్తులు స్వీకరించారు. ఊట్ల, సరస్వతి నగర్, శ్రీ హనుమాన్ తండ, పరికల్ తండా, కొంగరగిద్ద నేలవంచ ఏజెన్సీ గిరిజన రైతుల నుండి 300 దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ వరంగల్ పి సత్యం పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గత నెలలో వచ్చినటువంటి పోడు పట్టాలకు రైతులు అందరూ యూనియన్ బ్యాంకు ద్వారా రుణాలు తీసుకోవచ్చు అన్నారు. రుణాలు సక్రమంగా చెల్లించినచో మీ యొక్క పురోభివృద్ధి పెరుగుతుందని మీ కుటుంబంలో మీ పిల్లల భవిష్యత్తుకు పిల్లల చదువు నిమిత్తం లోన్లు తీసుకువచ్చని అదేవిధంగా మహిళా సంఘాలకు లోన్లు ప్రతినెల సక్రమంగా చెల్లించిన ఒక సభ్యురాలికి పదివేల నుండి రెండు లక్షల వరకు గరిష్టంగా రుణాలు తీసుకోవచ్చని సూచించారు. ఏజెన్సీ గ్రామం మట్టవాడ గ్రామానికి విచ్చేసిన సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు డీజీఎంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ బన్సీలాల్, జడ్పీ కోఆప్షన్ నెంబర్ ఎండి కాసిం, మట్టేవాడ సర్పంచ్ ఈసం సంధ్య సూర్యనారాయణ, ఉట్ల సర్పంచి రాజు, శ్రీ హనుమాన్ తండా సర్పంచ్ జ్యోతి, సొసైటీ డైరెక్టర్ యాకుబ్ పాషా బ్యాంకు సిబ్బంది, సాగర్, నవీన్ కుమార్, నరసయ్య, లక్ష్మణ్, రాములు పాల్గొన్నారు.

కేవీపీఎస్ కృషితోనే నూతన పీహెచ్‌సీ

నవతెలంగాణ-నర్సింహులపేట

కేవీపీఎస్ కృషితోనే నూతన పిహెచ్‌సి ఏర్పాటైందని కేవీపీఎస్ మండల అధ్యక్షుడు కురంది సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకుబ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక విలేకర్లతో మాట్లాడారు. కుల ,ప్రజా, సంఘాల కృషితోనే మండలంలో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన పిహెచ్సిలను ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. గతంలో జిల్లా కలెక్టర్, పిహెచ్సి డాక్టర్‌లకు వినతి పత్రం ఇచ్చి పలు సమస్యలపై, అనేక పోరాటాల ఫలితమే పిహెచ్సి ఏర్పాటుకు కృషి చేసినందుకు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే దళిత బంధు, గృహలక్ష్మి పథకాలు పేద ప్రజలకు అందజేయాలని అధికారులను ప్రజాప్రతినిధులను కోరారు.

జీపీ కార్మికుల వినతి

నవతెలంగాణ-గార్ల

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో పారిశుద్ధ్య పనులలో విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు బండ్ల అప్పిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గతంలో 34 రోజుల పాటు చేపట్టిన సమ్మె డిమాండ్‌లను పరిష్కరించాలని జెఏసి పిలుపులో భాగంగా శనివారం ఎంపివో రజనికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి తక్కువ వేతనంతో గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న కార్మికులను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారికి కనీస వేతనాన్ని అమలుచేసి ఉద్యోగ భద్రత కల్పించి, ప్రమాద భీమా, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో సమ్మె చేస్తున్న కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు పిడమర్తి దాసు, నాయకులు వీరస్వామి, సైదులు, రమేష్, రాజు, ప్రవీణ్, వీరన్న, నరేష్ తదితరులు ఉన్నారు.

ఆశ్రమ పాఠశాల తనిఖీ



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బాలుర ,బాలికల ఆశ్రమ పాఠశాలలను ఏటూర్ నాగారం ఐటీడీఏ పీవో అంకిత్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలోని వంటగదిలను, స్టోర్ రూమ్స్, పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల సంఖ్య, ఆహారం అందిస్తున్న మెనూ వివరాలు, మినరల్ వాటర్ ప్లాంట్,ఉపాధ్యాయుల రిజిస్టర్ పట్టిక, కంప్యూటర్ గదులను క్షుణ్ణంగా పరిశీలించారు తదుపరి వార్డెన్‌లకు పలు సూచనలు చేశారు. 10వ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉత్తమ ఫలితాలు అందించి ఆశ్రమం పాఠశాలలకు పేరు తీసుకురావాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని ఏఎన్ఎంలకు ఆదేశించారు పిఓ వెంట ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు ఉన్నారు.

తండాలకు వచ్చే నాయకులను తరిమికొట్టండి

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఎస్టీల వర్గీకరణ చిచ్చుకు కుట్ర పన్నుతున్న కాంగ్రెస్‌ను తిప్పి కొట్టారని తండాలకు వచ్చి ఆ పార్టీ నాయకులను తరిమి కొట్టి గిరిజనుల అస్తిత్వాన్ని నిలుపుకోవాలని అన్నారు. శనివారం మండలంలో తండా బాటలో ఆయా తండాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. మండలంలోని గుడిబండ తండా, భోజ్యా తండా, పెద్ద మంగ్యా తండా, భీక్యా తండా, కొమ్మనపల్లి తండా, సోమారపుకుంట తండా తండాలలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రికి తండావాసులు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. కష్టాల్లో సుఖాల్లో మీతో నేను ఉన్నాను. ఎప్పుడూ ముఖం తెలియని వాళ్ళు మీ దగ్గరకు వస్తున్నారు. ఈ ఎన్నికలు అయిపోతే వారు వెళ్ళిపోతారని ఆయన అన్నారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం కేసీఆర్‌కి అండగా నిలవాల్సిన అవసరం ఉందని గిరిజనులకు మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళ పెళ్ల శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాదరావు, కిషోర్ రెడ్డి, లింగాల వెంకట్ నారాయణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు సీతారాములు, నలమాస ప్రమోద్, లకావత్, శోభన యాకోబు నాయక్, కాలు నాయక్, జాటోత శారద రమేష్ నాయక్, పాడియా రమేష్, భానోత్ యాకమ్మ కిషన్ నాయక్ తండాల ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపనకు స్థలం కేటాయించండి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణ కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య కోరారు. ఈ మేరకు శనివారం తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దుగ్గి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కొండూరు శశాంకకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన యోధురాలు కాబట్టి మన తొర్రూరు ప్రాంతంలో ఐలమ్మ విగ్రహం నెలకొల్పడానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక సంఘాలు అన్ని ముందుకు వస్తున్నాయని అన్నారు. తొర్రూరులోని విశ్రాంతి భవనం ప్రాంతంలో గాని లేదా ప్రభుత్వ జూనియర్ కాలేజీ వద్ద డివైడర్ పై ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయించాలని వారు కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వరిపల్లి పూర్ణ, జిల్లా సహాయ కార్యదర్శి పొడగంటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సమ్మె పై ప్రభుత్వం విధానం మారాలి









నవతెలంగాణ-మహబూబాబాద్

అంగన్వాడీ జాయింట్ యాక్షన్ కమిటీ (సీఐటీయు) ఆధ్వర్యంలో శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుండి మహబూబాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీ తీసి, ఎమ్మెల్యే ఇంటి ముందు నిరసన చేశారు. అనంతరం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రేషపల్లి నవీన్, అంగన్వాడీ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకురాలు స్నేహ బిందు, ఎల్లారీశ్వరి మాట్లాడుతూ అంగన్వాడీ సమ్మె పై ప్రభుత్వం స్పందించి, సమ్మెలో ఉన్న సంఘాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ మీ సమస్యలు రాష్ట్ర మంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తానని, మీ సమస్యలు పరిష్కరం కోసం నా వంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరికుంట్ల నాగన్న, ఏఐటియుసి వెలుగు శ్రావణ్, హర్ష, వికాస్ పాల్, అంగన్వాడి జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా నాయకులు చిర్రా లక్ష్మీనర్సమ్మ, పగిడిపాల తిరుపతమ్మ, మంగ, హైమావతి, వీరలక్ష్మి, అనిత, కవిత, సౌమ్య, ఆండాలు, మరియా, జ్యోతి, శివకుమారి, భారతమ్మ గీత, అంగన్వాడీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు : అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డోర్నకల్ నియోజకవర్గ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ శనివారం ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ స్వగృహంలో కలిసి వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని, సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంపూర్ణ, సరోజా, సులోచన, రమాదేవి, లలిత పాల్గొన్నారు.

పెద్దవంగర : రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు గత ఆరు రోజులుగా సమ్మె చేపడుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కొనసాగిస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్‌తో కలిసి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన స్వంత ఖర్చులతో అంగన్వాడీ ఉద్యోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు, నాయకులు రంగు మురళీ, దాసరి శ్రీనివాస్, ఓరుగంటి సతీష్, కరుణాకర్, గద్దల స్వామి, గద్దల ఉప్పలయ్య సాంబా, వెంకన్న, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, అంగన్వాడీ టీచర్స్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పసుల స్వరూప, నాయకులు మంజుల, ఝాన్సీ, యాకలక్ష్మీ, రేణుక, మమత తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : అంగన్వాడీ సమ్మె పై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, సమ్మెలో ఉన్న సంఘాలతో చర్చలు జరిపి, సమస్యలు పరిష్కారం చేసి సమ్మె విరమణకు చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తొర్రూరు ప్రాజెక్టు సెక్టార్ అధ్యక్షురాలు గండి శైలజలు అన్నారు. శనివారం అంగన్వాడీల నిరవధిక సమ్మె ఆరవ రోజు సందర్భంగా అంగన్వాడీలు భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు.మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తొర్రూరు డివిజన్ కేంద్రానికి వస్తున్న సందర్భంలో అంగన్వాడీలను అరెస్టు చేయడం ప్రజాస్వామికమన్నారు. సమ్మె చేస్తున్న అంగన్వాడీలు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు వినతి పత్రం అందజేద్దామని మంత్రి దగ్గరకు వెళుతుంటే వెళ్ళనీయకుండా అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. మంత్రి స్థానిక విశ్రాంతి భవనం నుండి బయటికి వెళ్లేటప్పుడు సమ్మెలో ఉన్న అంగన్వాడీలను భయభ్రాంతులకు గురి చేస్తూ ముఖ్యమంత్రి మీపై కోపంగా ఉన్నాడు సమ్మె విరమించి విధుల్లోకి వెళ్లకపోతే మీ ఉద్యోగాలు ఊడిపోయే అవకాశం ఉందని స్వయానా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బెదిరించడం ఏమిటని విమర్శించారు. సమ్మెలో ఉన్న అంగన్వాడీలను బెదిరిస్తే ఊరుకునేది లేదని అన్నారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తొర్రూరు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్, అంగన్వాడి వర్కర్స్ అండ్ యూనియన్ నాయకులు సుకన్య, మంజుల, ఝాన్సీ, సరళ, లలిత, సాంబలక్ష్మి, పద్మారాణి ప్రమీల మనోధర సైదాబీ సురేఖ సంధ్యా రాణి, రాజేశ్వరి, యాకలక్ష్మీ రేణుక, రామ నర్సమ్మ, అంగన్వాడీలు ఆయాలు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టొద్దు..

ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యా నాయక్

మరిపెడ : అంగన్వాడి ఉద్యోగులు సమ్మెలో ఉండగా గ్రామపంచాయతీ సిబ్బంది అంగన్వాడి కేంద్రాలలో తాళాలు ఎందుకు పగలగొడుతున్నారని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆరో రోజు సమ్మెలో భాగంగా రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఎమ్మెల్యే నివాసంలో అంగన్వాడి ఉద్యోగులు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు అందించారు. మేము సమ్మెలో ఉండగా అంగన్‌వాడి కేంద్రాలపై పంచాయతీరాజ్ ఉద్యోగులు దౌర్జన్యంగా తాళాలు పగలగొడుతున్నారని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రెడ్యానాయక్ అధికారులపై మండిపడ్డారు. ఈ మేరకు మరిపెడ ఎంపీడీవో ధనసింగ్‌తో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడుతూ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ప్రభుత్వానికి ముందుగానే నోటీసులు ఇచ్చి చట్ట ప్రకారంగానే అంగన్వాడి ఉద్యోగులు పోరాడుతున్నారని వారిని ఇబ్బందులకు గురి చేయవద్దని మండల అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు దుండి వీరన్న, అంగన్వాడి టీచర్లు అండ్ హెల్పర్స్ యూనియన్ మహబూబాద్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, మరిపెడ మండల అధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి లక్ష్మి, కోశాధికారి నీల, చిన్నగుడూరు అధ్యక్షురాలు సులోచన, కార్యదర్శి జ్యోతి, కోశాధికారి వెంకటరత్నం, దంతాలపల్లి అధ్యక్షురాలు రామ, కార్యదర్శి మంగమ్మ, కోశాధికారి మంజుల, నర్సింహులపేట మండల అధ్యక్షురాలు లలిత, కార్యదర్శి సరిత, కోశాధికారి కవిత, పుష్ప, ఉమా, రేణుక, రాములమ్మ తదితరులు ఉన్నారు.

దంతాలపల్లి : అంగన్వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అంగన్వాడీ లు చేస్తున్న శనివారం 6వ రోజుకు చేరుకుంది.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే డియస్ రెడ్యానాయక్ వినతి పత్రం అందజేశారు.ఇకనైనా ప్రభుత్వం అధికారులు స్పందించి మా సస్యాలను పరిష్కరించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.

గార్ల : అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ నాయకులు చీమల వెంకటేశ్వర్లు ధ్వజమెత్తారు. ఈ సమ్మెకు సంఘిభావం తెలిపిన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రోడ్డు మీదకు వచ్చి సమ్మె చేస్తున్న సిఎం కేసీఆర్ పట్టించుకోకపోవడం శోచనీయం అన్నారు. తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని లేని యెడల రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ఏర్పాటు చేయబోయే ప్రభుత్వ హయంలో తప్పకుండా అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని హమి ఇచ్చారు. సంఘిబావం తెలిపిన వారిలో సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు భూక్య దళ్ సింగ్ నాయక్,ఎంపి జలీల్, ముల్కనూరు ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్, మండల నాయకులు టి.కృష్ణ గౌడ్, షంషాద్ బేగం, వై.రవి, వినోద, రాము ఉన్నారు.

ఏఐటీయూసీ, వ్యకాసల సంఘిభావం

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్వర్యంలో నెహ్రూ సెంటర్‌లో జరుగుతున్న నిరవధిక సమ్మెకు శనివారం ఎఐటియుసి నాయకులు, వ్య.కా.స నాయకులు సంఘిభావం తెలిపి మాట్లాడారు. సంఘిభావం తెలిపిన వారిలో అయా సంఘాల మండల కార్యదర్శులు దూపాటి జనార్ధన్, వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, జె.వెంకన్న, నాగయ్య తదితరులు ఉన్నారు.

సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే : సీపీఎం

నవతెలంగాణ-మహబూబాబాద్

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సుంకర వీరయ్య పిలుపు నిచ్చారు. శనివారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సాయుధ వార్షికోత్సవ సభ సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య అధ్యక్షతన విఆర్ఎన్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సభకు వీరయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య నాయకత్వంలో జరిగిన ఈ పోరాటం ద్వారా 10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు. ఈ చరిత్రను వక్రీకరిస్తూ బీజేపీ ఆర్ఎస్ఎస్ భూస్వామ్య వ్యతిరేక రైతాంగ పోరాటం కాదు హిందూ ముస్లిం పోరాటం అనడం సిగ్గుచేటన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వం భారత దేశం సమైక్యతతో ఉండాలి అంటున్నాడు. మతాల మధ్య చిచ్చుపెట్టే బిజెపి ఎజెండానే కెసిఆర్ అమలు చేస్తున్నాడని విమర్శించారు. దళితులకు ఇవ్వాల్సిన దళిత బంధు బీఆర్ఎస్ బంధుగా మారిందన్నారు. నిరుపేదలు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని నివసిస్తుంటే అండగా ఉండవలసిన స్థానిక ఎమ్మెల్యే రియల్ ఎస్టేట్ దళారులకు అండగా నిలబడి మహిళలనీ చూడకుండా కేసులు పెట్టించి జైళ్లకు పంపుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, కుర్ర మహేష్, దుడ్డేల రామ్మూర్తి, పట్టణ కమిటీ సభ్యులు అల్లి శ్రీనివాస్ రెడ్డి, చీపిరి యాకయ్య, రావుల రాజు, కుమ్మరికుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్, యమగాని వెంకన్న, మహిళా సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సుర్ణపు సావిత్రి, చాగంటి భాగ్యమ్మ, ఎర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మరిపెడ : 1948 సెప్టెంబర్ 17న వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం విజయోత్సవ సభగా కమ్యూనిస్టులు జరుపుకుంటున్న సందర్భంలో ఆ పోరాటానికి సంబంధంలేని బీజేపీ, బీఆర్‌యస్ పార్టీలు విలీనమా.. విద్రోహమా.. అంటూ గందరగోళం సృష్టిస్తున్నారని సీపీఎం సీనియర్ నేత నందిపాటి వెంకన్న అన్నారు. శనివారం మండలంలోని అబ్బాయి పాలెం గ్రామ సీపీఎం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 75 వార్షికోత్సవం నిర్వహించారు. భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం కులం మతం ప్రాంతం తేడా లేకుండా సాగిన వీరోచిత పోరాటానికి పుచ్చలపల్లి సుందరయ్య, రావినారాయణ రెడ్డి, భీమిరెడ్డి నరసింహారెడ్డి కమ్యూనిస్టు నాయకులు నాయకత్వం వహించారని తెలిపారు.ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, బందగి, షోయబుల్లాఖాన్, పోరాటాలు అండగా నిలిచినందుకు నైజాం సర్కార్ తొత్తులుగా ఉన్న విసునూరు రామచంద్రారెడ్డి గుండాల చేతిలో బలయ్యారని తెలిపారు. అలాంటి ఘన చరిత్రను మసిపూసి మారేడు కాయ చేసేందుకు మతతత్వ బీజెపి పాల్పడుతుందని, దానికి బీఆర్ఎస్ వంత పాడుతున్నరని విమర్శించారు. ఈ పోరాట వారసత్వానికి కమ్యూనిస్టుల ప్రాణ త్యాగాలే నిదర్శనాలుగానిలిచాయన్నారు. అందుకోసం వారిచ్చిన పోరాట స్పూర్తితో గ్రామాలలో సంఘటితంగా ఉండి బీజెపి, బీఆర్ఎస్ తోడుదొంగల ఆర్థిక విధానాలను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు ఎర్ర వెంకన్న, జినక సైదులు, జినక జామూర్తి, మాధవి, ఉప్పలమ్మ, వెంకన్న, రామ్మూర్తి, వివిధ కార్మిక సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



సీఐటీయూ ఆధ్వర్యంలో...

మరిపెడ మండలంలోని చిల్లంచర్ల, బాబోజి గూడెం గ్రామలలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వారోత్సవ సభలు సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సభలకు సిఐటియు జిల్లా నాయకులు కొండ ఉప్పలయ్య పాల్గొని మాట్లాడారు కార్మికులు ఐక్యతతో హక్కులు సాధించుకోవడానికి ఆనాటి పోరాటాలని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పసుపులేటి యాదగిరి, దూడపాక ఉపేందర్, వెంకట్రాములు, ఉప్పలయ్య, రాములు శ్రీనివాస్, బాబాజీ గూడెంలో మిడతపల్లి ఎల్లయ్య, కర్ణాకర్, చంద్రు, వీరన్న, వెంకన్న, నవీన్ తదితరులు ఉన్నారు.

కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్రంలోని కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కల్లుగీత కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు అనపురం రవి గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'హలో గీతన్న ఛలో హైదరాబాద్ మహాధర్నా' పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలు ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. ఈనెల 22న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నాకు కల్లుగీత కార్మికులు భారీఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కమిటీ సభ్యులు దొమ్మటి సోమయ్య, మండల కార్యదర్శి కొయ్యేడ యాకయ్య, అనపురం సోమింద్రి, బొమ్మెర వెంకన్న, రాచకొండ వెంకన్న, పొడిశెట్టి అంజయ్య, మొగులగాని హరీష్, సుధగాని యాకయ్య, మద్దెల గురువయ్య, అనపురం యాకయ్య, రాయిపెల్లి యాకయ్య,అనపురం చంద్రమౌళి, తునకల యాకయ్య, మంచినీళ్ల మల్లయ్య, కమలాకర్, బొమ్మెర శ్రీను, అర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

నర్సింహులపేట : కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నర్సింహులపేట మండల కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు డోనికెన రామన్న గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో మహాధర్నా గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గండి దామోదర్, గాడిపల్లి రవి,బింగి విక్రమ్, రాంపల్లి రమేష్, డోనికేన జంపన్న, గుజి వీరస్వామి, డోనికెన సోమన్న, లక్ష్మణ్, బోలాగాని రాంబాబు, గుండగాని లక్ష్మణ్, డోనికేన విజయ్, గండి మనోజ్ పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా ట్రస్టు సేవా కార్యక్రమాలు



నవతెలంగాణ-తొర్రూరు

రాజకీయాలకు అతీతంగా పలువురు స్నేహితుల సహకారంతో విశేషంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు. తొర్రూర్‌లోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో పలువురికి ఉచిత లెర్నింగ్ డ్రై వింగ్ లైసెన్సులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, ఉషా దయాకర్ రావు నేతృత్వంలో నిర్వహిస్తున్న ఎర్రబెల్లి ట్రస్టు ద్వారా ప్రజలకు సేవ చేయడంలో ఉన్న సంతృప్తి మరెందులోనూ లేదన్నారు. ప్రజా సేవలో ఉంటూనే ప్రజలకు అందుబాటులో ఉంటూనే వారి ఆదరాభిమానాలతో ఎమ్మెల్యేగా గెలుస్తూ ఇవాళ మంత్రిగా ఉన్నానని ఇదంతా ప్రజల ఆశీర్వాదమేనని తెలిపారు. ప్రజల ఆశీర్వాదాలు తనకి ఎప్పుడు ఉంటాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాలకు చెందిన డ్రైవింగ్ లైసెన్సులు పొందిన అభ్యర్థులు, సంబంధిత శాఖకు చెందిన అధికారులు, పలువురు ప్రజలు, పార్టీ ప్రముఖులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

ఎస్‌జిఎఫ్ఐ క్రీడల పోటీల ఎంపికలు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల స్థాయి, ఎస్‌జిఎఫ్ఐ పాఠశాల స్థాయి క్రీడల ఎంపిక పోటీలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పరపల్లి నందు ప్రారంభమయ్యాయి. అండర్14,అండర్17, కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, విభాగంలో నిర్వహించడం జరిగింది. వివిధ పాఠశాల నుండి 200 మంది బాల బాలికలు, ఈ పోటీలలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిఈబి సెక్రెటరీ, ఎం విజయ సుశీల, జగన్మోహన్ రెడ్డి మండల నోడల్ ఆఫీసర్, క్రీడలను ప్రారంభించారు. ఈ క్రీడల్లో ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు కేసముద్రం జోనల్ స్థాయిలో పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జోనల్ సెక్రెటరీ పి.రామయ్య, పిడి జి.నాగయ్య, పిఈటిలు జి.శ్రీనివాస్, కొప్పుల శంకర్, బి.జ్యోతి, ఎండి నజీరుద్దీన్, శ్రీలత, ఉపేంద్ర, ఉపాధ్యాయులు. ఎం.రవీందర్, ఆర్.కోటేశ్వర్లు, ఆర్.ఏకాంబరం, శ్రీధర్, కిషన్, మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలు కాలుష్య నివారణకు పాటుపడాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

గణేష్ ఉత్సవాలు పర్యావరణాన్ని పరిరక్షిస్తూ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక పిలుపునిచ్చారు.శనివారం ఐడిఓసిలోని ఆవరణలో బీసీ సంక్షేమం, పొల్యూషన్ బోర్డుల సంయుక్త ఆధ్వర్యంలో గణేష్ మట్టి ప్రతిమల ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని జిల్లా అధికారులకు సిబ్బందికి స్వయం సహాయక సంఘ మహిళలకు ఉచితంగా గణేష్ మట్టి ప్రతిమలను అందజేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు కాలుష్యం నివారణకు కంకణ బద్ధులై పని చేయాలన్నారు గణేష్ ఉత్సవాలలో మట్టి ప్రతిమలానే వినియోగించాలని ప్రచారం చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి నరసింహస్వామి, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, వరంగల్ పొల్యూషన్ బోర్డు అధికారి సుభాష్, మార్కెటింగ్ అధికారి వెంకట్ రెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులనే వాడాలి

నరసింహుల పేట : మండలంలోని, పెద్దనాగారం పాఠశాలలో మట్టి వినాయకులనే వాడాలని, పెద్ద నాగారం పాఠశాలలో గణపతి నవరాత్రులు ఉత్సవాల సందర్భంగా మట్టి గణపతి విగ్రహాల వాడాలని పర్యావరణం కాపాడాలని మట్టి గణపతి విగ్రహాలు తయారు చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. రవి, బి.లచ్చా ఓ.ఝాన్సీ, భాగ్య లక్ష్మిబి రాజు మల్లయ్య, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

సోనియాగాంధీ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు



తుక్కుగూడలోని రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో నిర్వహించబోయే సోనియాగాంధీ కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభ విజయవంతం చేయాలని మండల ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్యలు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎంతో మంది అమరవీరుల ప్రాణ త్యాగాన్ని గుర్తించి తెలంగాణాను ప్రత్యేక రాష్ట్రంగా ప్రకటించిన సోనియాగాంధీ సభ నేడు(ఆదివారం) హైదరాబాద్ తుక్కుగూడలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ విజయభేరి భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ బడితేల స్వరూపరాజయ్య, సింగిల్ విండో చైర్మన్ సంగ్గెం రమేష్‌లు పాల్గొన్నారు.

సర్పంచ్ శ్రీపతిబాపుకు ఘన సన్మానం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవ్‌పూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం కిరాణా వర్తక సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు సాధించిన తొలిసారిగా సర్పంచ్ శ్రీపతిబాపును మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మహాదేవపూర్ గ్రామాభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని అభినం దిస్తూ శాలువాతో సన్మానిం చారు. ఈకార్య్క కమంలో ఉత్తమ సాయిచిత్ర అవార్డు గ్రహీత ఫోటోగ్రాఫర్ రాజును కూడా సన్మానించి స్వీట్లు తినిపించారు

ఎంజెఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా ఎర్రం సతీష్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్



మాదిగ జర్నలిస్టుల ఫోరం(ఎంజెఎఫ్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా జిల్లా కేంద్రానికి చెందిన ఎర్రం సతీష్‌కుమార్ ఎన్నిక య్యారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన ఎంజెఎఫ్ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంతెన సమ్మయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంతెన సమ్మయ్య మాట్లాడుతూ జర్నలిజం వృత్తిలో గత 20 సంవత్సరాలుగా సేవలందిస్తూ మాదిగ జర్నలిస్టుల ఫోరం బలోపేతానికి ఎర్రం సతీష్‌కుమార్ చేసిన సేవలను గుర్తించి జిల్లా అధ్యక్షుడిగా నియమించడం జరిగిందన్నారు. మాదిగ జర్నలిస్టుల ఫోరం ఎస్సీలలో ఏబిసిడి వర్గీకరణ కోసం పనిచేస్తుందని, కేంద్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీలలో ఏబిసిడి వర్గీకరణ చేసి తమ మానవత్వాన్ని చాటుకోవాలన్నారు. ఈనెల 21న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంజెఎఫ్ జిల్లా నూతన అధ్యక్షుడు ఎర్రం సతీష్‌కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంతెన సమ్మయ్యకు, తన ఎన్నికకు సహకరించిన ఎంజేఎఫ్ జిల్లా నాయకులు అంబాల సంపత్, తిక్క ప్రవీణ్ మోకిడి చిరంజీవి, అకుదారి సత్యనారాయణలతోపాటు రాష్ట్ర, జిల్లా నాయకుల తోపాటు తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా నూతన కమిటీ

జిల్లా అధ్యక్షుడుగా ఎర్రం సతీష్‌కుమార్, ఉపాధ్యక్షులుగా దాసరపు ప్రశాంత్, మంత్రి రాజబాబు, ప్రధాన కార్యదర్శిగా కడపాక రవి, అధికార ప్రతినిధిగా చెరుకు సుధాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మారపల్లి చంద్రమౌళి, కోశాధికారిగా రడపాక రమేష్, కార్యదర్శిగా అంబాల రవీందర్, సహాయ కార్యదర్శిగా పుల్ల సృజన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గుడిసెల పోరాటానికి ప్రజాసంఘాల సంపూర్ణ మద్దతు

యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్



నవతెలంగాణ-వాజేడు

వాజేడు రెవిన్యూ గ్రామంలో జరుగుతున్న గుడిసెవాసుల పోరాట కేంద్రాన్ని శనివారం యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ సందర్శించి, అనం తరం మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణాలో పేదోళ్లకు ఇంటి జాగా ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ కట్టి ఇస్తామని హామీ ఇచ్చి,ఆచరణలో ఇచ్చిన హామీని నిలబెట్టలేకపోయారని,కేంద్రం పదిలక్షలు గృహనిర్మాణానికి ఇస్తామని, ప్రజలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేసాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్యంగా 65 కేంద్రాలలో పేదలు గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగి స్తున్నారు. పేదోడికి ఇంటి జాగా దక్కాలంటే ఎర్రజండా అండా లేకుంట సాధ్యం కాదని, పోరాటం ఒక ఎర్రజెండాకే సాధ్యం అన్నారు. మీరు చేస్తున్నా పోరాటానికి ప్రజాసంఘాల సంపూర్ణ మద్దతు ఉంటుందని మీకు అండగా ఉంటామని అన్నారు. గుడిసె వాసుల పోరాట కేంద్రానికి తహసీల్దార్, డీటీ, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ వారు వచ్చి ప్రభుత్వ భూమి లో ఖాళీ చేసి వెళ్లాలని ఒత్తిడి చేయటంతో,గుడిసె దక్కేవరకు ఇక్కడే ఉంటాం కానీ ఖాళీ చేసే ప్రసక్తే లేదని సీపీఎం నాయకులు గుడిసె వాసులు గట్టిగ నిలదీశారు. గోదావరి వరదలు వస్తే ఖాళీ చేయమంటారు, ఇల్లు వదిలి వెళ్ళాలని ఒత్తిడి చేస్తారు.ముంపు లేని చోట గుడిసె వేసుకుంటే ఇక్కడ కూడా ఖాళీ చేయాలి అంటారు. ఇదేం దుర్మార్గమని గట్టిగా నిలదీయడంతో వెనుదిరిగి వెళ్లారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, నాయ కులు పొదిల చిట్టిబాబు, చిన్న, దామోదర్ దేవయ్య కృష్ణబాబు, ముత్తయ్య, సౌమ్య, కుమారి, కష్ణబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పించడం లో ప్రభుత్వాలు విఫలం

డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆనగంటి వెంకటేష్



నవతెలంగాణ-వెంకటాపురం

నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ అన్నారు. శనివారం రోజున భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) వెంకటాపూరం మండల విస్తృ స్థాయి సమావేశం మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హజరైన డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రతిఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి ఎన్నికల సమయంలో ప్రగల్బాలు పలికి రెండుసార్లు అధికారంలోకి వచ్చి యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించకుండా యువతను మోసం చేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్మివేస్తూ బడా పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తుందన్నారు. ఎన్నికల్లో హామీలను అమలు చేయకుండా ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతూ విభజించు పాలించు అన్న చందంగా పాలన కొనసాగిస్తుందని, దీనికి మణిపూర్ రాష్ట్ర ఘటననే నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో యువతకిచ్చిన నిరుద్యోగ భృతి ఇవ్వకుండా కాలాయాపన చేస్తూ యువతను మోసం చేసిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఉద్యోగ నియమకాలను పారదర్శకంగా నిర్వహించాలని, నిరుద్యోగ భృతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.యువత అవినీతి అంతంకై మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బి.సంజీవ, మండల నాయకులు కె.వెంకటేశ్వర్లు, గుండమల్ల విద్యసాగర్, నాగేంద్రబాబు, బాబురావు, శ్యామల అనిత, సంజీవ్, కె.చిరంజీవి, మహేందర్, వసంత్, అశోక్, మురళి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన పంచాయతీ ఏర్పాటు చేయండి

నవతెలంగాణ-వాజేడు



వాజేడు మండలం మొరుమూరు గ్రామ పంచాయతీని పరిపాలన సౌలభ్యం కొరకు విభజించాలని, పంచాయతీ లోని ఘనపురంకాలనీ, ఘనపురం, మొట్ల గూడెం, అరుణాచలపురం గ్రామాల ప్రజలు మా గ్రామాల్లో వెయ్యి కి పైగా ఓట్లు వున్నాయని పిసా గ్రామ కమిటీ తీర్మానం ప్రకారం చిన్న పంచాయతీ ఏర్పా టు చేయాలని వాజేడు మండల అభివృద్ధి అధికారికి మెమోరాండం అందజేశారు.

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ వైద్య సేవలు: మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-భూపాలపల్లి



కార్పొరేట్ ఆస్పత్రికి ధీటుగా ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలకు ఉచితంగా అందిస్తున్నామని రాష్ట్ర మహిళా గిరిజన సంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆస్పత్రిలో రాష్ట్ర మహిళా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి రూ.రెండు కోట్ల విలువగల అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా రాష్ట్ర మహిళా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో కార్పొరేట్ స్థాయిలో వసతులు కల్పిస్తున్నామని, హైదరాబాద్ వరంగల్ వంటి నగరాలలో అందుబాటులో ఉండే వైద్య సేవలు ఇకపై భూపాలపల్లిలో సైతం ప్రజలకు ఉచితంగా లభ్యమవుతాయని మంత్రి తెలిపారు. భూపాల పల్లి లో ప్రభుత్వ వైద్య కళాశాలలో సీఎం కేసీఆర్ ఆన్‌లైన్ విధానం ద్వారా ప్రారంభించారని, అన్ని రకాల వైద్యులు అందుబాటులో ఉన్నారని, కార్పొరేట్ స్థాయి పరికరాలను సైతం సమకూర్చుకోవడం జరుగుతుందని, భూపాల పల్లిలో మెరుగైన ప్రభుత్వ వైద్య విధానం ద్వారా తెలంగాణ ప్రజలే కాకుండా ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర నుంచి సైతం ఇక్కడికి వచ్చి చికిత్స చేసుకుంటున్నారని మంత్రి పేర్కొన్నారు. భూపాల్ పల్లి ఆస్పత్రిలో రూ.25 లక్షల వ్యయంతో సోలార్ ప్యానల్ ఏర్పాటు చేశామని, ప్రజల సౌకర్యార్థం రూ.50 లక్షలు ఖర్చు చేసి రెండు అంబులెన్సులు సిద్ధం చేసుకున్నామని, రూ.కోటి 25 లక్షల ఖర్చు చేసి నవజాత శిశువు ప్రత్యేకో కర్ యూనిట్ ను నేడు ప్రారంభించుకున్నామని మంత్రి పేర్కొన్నారు. భూపాలపల్లి ఆస్పత్రిలో నెలకు 300 పైగా ప్రసవాలు ప్రతిరోజూ 300 పైగా ఔట్ పేషెంట్లు వచ్చి వైద్య సేవలు స్వీకరిస్తున్నారని, ఇకపై భూపాలపల్లిలో ఆర్థోపెడిక్ సంబంధించిన ఆపరేషన్‌లు సైతం నిర్వహించడం జరుగుతుందని, ఆసుపత్రిలో అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేయడంలో కలెక్టర్ ప్రత్యేక చూపారని మంత్రి అభినందించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో నూతనంగా 21 వైద్య కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిలో 85 శాతం మేర సీట్లు స్థానిక విద్యార్థులకే కేటాయించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో పేద ప్రజలకు ఉచితంగా వైద్యం ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్నామన్నారు. నవజాత శిశువు ప్రత్యేకకేర్ యూనిట్ లో ఏడు మంది పిల్లలు చికిత్స పొందుతున్నారని, భూపాలపల్లి జిల్లాలో గోరి కొత్తపల్లి నూతన మండలం ఏర్పాటు చేసుకునే దానిని సైతం నేడు ప్రారంభించుకుంటున్నామని ఎమ్మెల్యే అన్నారు.

మహారాష్ట్ర మహిళ కుమార్తెకు మహాలక్ష్మి గా నామకరణం

మహారాష్ట్ర లో నివసించే చాందిని అనే మహిళ నేడు భూపాలపల్లి ఆసుపత్రిలో ప్రసవించడం జరిగింది. ఆస్పత్రి పర్యటనలో భాగంగా ఉన్న మంత్రి సత్యవతిరాథోడ్ ను చూసిన చాందిని తన కుమార్తెకు పేరు పెట్టాలని కోరగా, మంత్రి స్పందించి మహాలక్ష్మిగా నామకరణం చేయడం జరిగింది. చాందిని మహిళ తన మొదటి కాన్పు సైతం భూపాలపల్లి జిల్లాలోని నిర్వహించుకున్నానని, ఇక్కడ ఆస్పత్రులలో మెరుగైన వైద్య సేవలు అందడం వల్ల ప్రసవం ఇక్కడ నిర్వహించుకోవడం జరిగిందని, వైద్యులు సిబ్బంది బాగా చూసుకున్నారని మంత్రికి తెలిపింది. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ చైర్ పర్సన్ జక్కుల శ్రీహర్షిని, మున్సిపల్ చైర్మన్ వెంకట రాణి సిద్దు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బూర రమేష్ గౌడ్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నవీన్, సంబంధించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష నాయకులు వ్యవసాయం మీద అవగాహన లేని మూర్ఖులు





పరిపాలన సౌలభ్యం కోసం కొత్త మండలం

మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-రేగొండ

వ్యవసాయ మీద అవగాహన లేని మూర్ఖులు ప్రతిపక్ష నాయకులని గిరిజన స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. నూతనంగా ఏర్పాటైన గోరుకొత్తపల్లి మండలంలో శనివారం తహసీల్దార్ కార్యాలయాన్ని మంత్రి సత్యవతి రాథోడ్ ప్రారంభించారు. కార్యాలయ ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి సత్యవతి రాథోడ్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి లను బీఆర్ఎస్ నాయకులు ఊరేగింపు చేస్తూ టపాసులు పేల్చి స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కోసం తెలంగాణ ఏర్పాటైన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ 10 జిల్లాలుగా ఉన్న తెలంగాణలో 33 జిల్లాలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. అలాగే మండలాలను గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేస్తూ ప్రజలకు పరిపాలన సౌలభ్యం మరింత దగ్గర చేశారన్నారు. అందులో భాగంగానే రేగొండ మండలం లో ఉన్న గోరుకొత్తపల్లి ని మండలంగా ఏర్పాటు చేశామన్నారు. భూపాలపల్లి లో వైద్య కళాశాలను ప్రారంభించామని, హైదరాబాదులో ఉస్మానియా, వరంగల్ లో ఎంజీఎం లో జరిగే వైద్య చికిత్సలు భూపాలపల్లి లో అందే విధంగా వంద పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేశామని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లలో రైతులకు, ప్రజలకు ఎందుకు న్యాయం జరగలేదని తెలంగాణ వచ్చిన ఈ తొమ్మిదేళ్లలో 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చి రైతులను ఆదుకుంటున్నామన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎన్నో సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు రైతులకు న్యాయం చేయలేదని, భూ సమస్యలు ఎందుకు పరిష్కరించే లేదని ఆమె ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రతిపక్ష నాయకులకు కనీసం వ్యవసాయ మీద అవగాహన లేదని వాళ్ళు మూర్ఖులు, దద్దమ్మలని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి భూపాలపల్లి లో అభివృద్ధి చేసేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నాడన్నారు. అన్ని రకాల అభివద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి అయ్యేవిధంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని మీరంతా ఆశీర్వదించాలని తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుం టున్నామని కొన్ని సంఘాల మాటలు పట్టుకొని సమ్మె చేస్తున్నారన్నారు. ఇప్ప టికైనా సమ్మె విరమించి విధులు కొనసాగించాలని సూచించారు. నెల రోజుల్లో గోరుకొత్తపల్లి మండలంలో ఉన్న భూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే కొత్త మండలంలో ప్రభుత్వ కార్యాలయాల భవనాల నిర్మాణా లకు శంకుస్థాపన చేస్తామన్నారు.

నేను పాలకూడిని కాదు మీ సేవకుడిని: ఎమ్మెల్యే గండ్ర

నేను పాలకూడిని కాదు మీ సేవకుడిని అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంక టరమణారెడ్డి అన్నారు. గోరుకొత్తపల్లి ప్రజలు చెప్పక ముందే మండలాన్ని ఏర్పాటు చేశానన్నారు. దీర్ఘకాలికంగా ఉన్న భూ సమస్యలను ఇప్పటికే పరిష్కరించే దిశగా అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. వారం పది రోజుల్లో పట్టాలు ఇచ్చే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. రైతుబంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు, రైతులకు అనేక రకాల సబ్సిడీ అందిస్తూ రైతు పక్షపాతిగా, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో అంతర్గత రోడ్లు, సిసి రోడ్లకు, బీటీ రోడ్లకు టెండర్లు పూర్తయ్యాయని త్వరలో శంకుస్థాపన చేసి నిర్మాణాలు చేపడతామన్నారు. కొంతమంది ప్రతిపక్ష నాయకులు సాను భూతితో ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని అటువంటి వారిని నమ్మొద్దని అన్నారు. పనిచేసేవారిని ఆశీర్వదించాలని కోరారు. రూ.12 కోట్లతో కొప్పుల మీదుగా పరకాలకు బిటి రోడ్డు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ రూరల్ జెడ్పి చైర్పర్సన్ గండ్ర జ్యోతి, జెడ్పి చైర్పర్సన్ జక్కు శ్రీ హర్షిని, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ట్రైనీ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు , ఆర్‌డిఓ రమాదేవి, గ్రంధాలయ చైర్మన్ బుర్ర రమేష్, స్థానిక సర్పంచ్ సుధన బోయిన లక్ష్మి, ఎంపిటిసి హమీద్, ఎంపిపి పున్నం లక్ష్మి, జెడ్పీటీసీ సాయిని విజయ, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ హింగే మహేందర్, జెడ్పీ కొప్షన్ సభ్యులు రహీం, భూపాలపల్లి మార్కెట్ చైర్మన్ లక్ష్మి నరసింహ రావు, పిఏ సిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్ఞాన్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మటిక సంతోష్, అంకం రాజేందర్, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు సాంబారి సాయికుమార్, జిల్లా నాయకులు మోడెమ్ ఉమేష్‌గౌడ్, కొల్గురి రాజేశ్వర్ రావు, రాగుసాల తిరుపతి రావు, కనుగంటి శ్రీనివాస్, పాతపెల్లి సంతోష్, బైకని సదానందం, అవుల మహేందర్, చిగురు మామిడి రాజు, అంబాల చందు, దండ బోయిన సంతోష్, సందెల రాంబాబు, పకిడే కిరణ్, పకిడే నవీన్, సుదరబోయిన సుమన్ యాదవ్, నేరల్ల భిక్షపతి, కట్ల కోటి, నిమ్మల శంకర్, నిమ్మల రాజు తది తరులు పాల్గొన్నారు.

తెలంగాణ విలీనంపై బీఆర్ఎస్, బీజేపీ నాటకాలు

జాతీయ సమైక్యతా దినోత్సవం పేరిట బీఆర్ఎస్ డ్రామా

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

భూపాలపల్లిలో సీపీఐ భారీ ప్రదర్శన, సభ



నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ విలీన దినోత్సవంపై కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, బీఆర్ఎస్‌లు కపట నాటకాలు ఆడుతున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. ఈ నెల 11 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా భూపాలపల్లి నగరంలో సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన, సభ నిర్వహించారు. అనంతరం జరిగిన సభకు సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అధ్యక్షత వహించగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17న విమోచన దినోత్సవం పేరిట బీజేపీ, జాతీయ సమైక్యతా దినం పేరిట బీఆర్ఎస్ పార్టీలు చేపట్టిన కార్యక్రమాలు ప్రజలను మభ్య ఎట్టేందుకేనన్నారు. తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని, ట్యాంక్ బండ్‌పై సాయుధ పోరాట యోధుల విగ్రహాలు పెడతామని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట పోరాట చరిత్రను చేర్చుతామని చెప్పిన కేసిఆర్ ఎందుకు ఆ హామీలను నెరవేర్చలేదని ప్రశ్నించారు.మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ నైజాం పై పోరాటాన్ని హిందూ, ముస్లింల గొడవగా చిత్రీకరిస్తున్నదన్నారు. నాటి పోరాటంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాత్ర ఏ మాత్రం లేదని, సాయుధ పోరాటానికి వారసులు ఒక్క కమ్యూనిస్టులేనన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని బీఆర్ఎస్, బీజేపీలకు తెలంగాణ విలీన దినోత్సవంపై మాట్లాడే హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, మోటపలుకుల రమేష్,పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్ కుమార్,క్యాతరాజ్ సతిష్,కోరిమి సుగుణ,నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, శ్రీనివాస్, విజేందర్, రామచందర్, తాళ్ల పోషం,పురేళ్ళ శ్రీనివాస్, పీక రవి,సాబీర్,తిరుపతి,సుమలత,గోలి లావణ్య,వనిత,పొనగంటి లావణ్య,సంధ్య సుమారు 2000 మంది ర్యాలీలో ప్రదర్శనలో పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఆఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-చిట్యాల



మండలంలోని కొత్త పెట, పాసిగడ్డ తండా, సి ర్ పల్లి చిట్యాల గ్రామాల్లోని 4గురు లబ్ధిదారులకు (రూ.1,35,000) సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శనివారం లబ్ధిదారులకు అ జెడ్పీటీసీ గొర్రె సాగర్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకరమణారెడ్డి ఆదేశాలతో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు అందజేసే సంక్షేమ పథకాల విషయంలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా చిత్తశుద్ధితో నేరుగా లబ్ధిదారులకు అందజేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు పూర్ల చందర్ రావు, లౌవుడ్యా రజిత రాజు నాయక్, చింతల శ్వేత సుమన్ ఎంపీటీసీ కటుకూరి పద్మ నరేందర్ ధరావత్ రాజు నాయక్, రాజు నాయక్, బీసీ సెల్ అధ్యక్షులు జాలిగాపు కిష్టయ్య సీనియర్ నాయకులు అల్లం రవీందర్, పాండ్రాల వీరస్వామి, చేరి రవీందర్ మార్కెట్ డైరెక్టర్ చిలుమాల రమణాచారి, టౌన్ అధ్యక్షులు బుర్ర శ్రీధర్ గ్రామ శాఖ అధ్యక్షుడు వేముల శ్రీను సీనియర్ నాయకులు సాద మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవానికి ముస్తాబవుతున్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం

పనులను పరిశీలించిన పార్టీ

జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు



నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం త్వరలో ప్రారంభోత్సవం కార్యక్రమం ఉన్నందున పార్టీ కార్యాలయ ఆవరణలోని పనులను పరిశీలించి పనులను త్వరగా పూర్తి చేయాలనీ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు సూచించారు. శనివారం ఆయన పార్టీ కార్యాలయాన్ని పరిశీలించి పనులను వేగవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో రైతు బంధు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, గోవిందరావుపేట జడ్పీటీసీ తుమ్మల హరిబాబు, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవిసుధీర్‌యాదవ్, వెంకటాపురం ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, జడ్పీటీసీ గై రుద్రమదేవి అశోక్, ఏటూరు నాగారం ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, తాడ్వాయి ఎంపీపీ గొంది వాణిశ్రీ, జడ్పీటీసీలు , అన్ని మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్, లింగాల రమణారెడ్డి, కుడుముల లక్ష్మీనారాయణ, గడదాస్ సునీల్, వెంకటాపురం సీనియర్ నాయకులు గొడవర్తి నర్సింహామూర్తి, జిల్లా ముఖ్య నాయకులు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు అన్ని గ్రామల పార్టీ అధ్యక్షులు, పీఎసీఎస్ ఛైర్మెన్‌లు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాలు, మాజీ ఎంపీపీలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల బదిలీ

నవతెలంగాణ-మంగపేట

మండలంలో విధులు నిర్వర్తిస్తున్న ఐదుగురు పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు బదిలీ చేసినట్లు ఇంచార్జి ఎంపీడీఓ ఆలేటి సుదర్శన్ తెలిపారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీడీఓ సుదర్శన్ మాట్లాడుతూ మంగపేట పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న మాలోత్ హీరు నాయక్ ను వాజేడు మండలం కొంగాల గ్రామానికి, రాజుపేట పంచాయతీ కార్యాదర్శి ఎం. ఉపేంద్రను వెంకటాపురం మండలం బి.సి మల్లిగూడెంకు, బ్రహ్మణపల్లి పంచాయతీ కార్యదర్శి ఏ రాజేందర్ ను వెంకటాపురం మండలం వి.ఆర్.కె పురం గ్రామానికి, తిమ్మంపేట పంచాయతీ కార్యదర్శి తాటి దేవిప్రియను వెంకటాపురం సూరవీడుకు, కొమటిపల్లి పంచాయతీ కార్యదర్శి మాలోత్ స్వర్ణను గోవిందరావుపేట మండలం రాంనగర్ కు బదిలీ చేసినట్లు ఆయన తెలిపారు.

జోనల్ లెవెల్ కు ఎంపికైన ఎంజీఎం హైస్కూల్ విద్యార్థులు



నవతెలంగాణ-గణపురం

జిల్లా, గ్రామీణ స్థాయి విద్యార్థిని, విద్యార్థుల్లో దాగిన క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 15వ తేదీన మండల స్థాయిలో జరిగిన అండర్- 14 ఖో ఖో,కబడ్డీ అండర్- 17 ఖో ఖో, కబడ్డీ విభాగాలలో చెల్పూర్ గ్రామంలోని ఎంజీఎం హైస్కూల్ విద్యార్థిని ,విద్యార్థులు 17 మంది ఎంపికయ్యారు .జోనల్ లెవల్ కు ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులను ఇంతటి ఘనత సాధించడానికి విశిష్ట సేవలు అందించిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఈరల్ల మోహన్‌ను పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

నవతెలంగాణ-గణపురం



మండలంలోని బసవరాజు పల్లి గ్రామానికి చెందిన బండారి దేవేందర్ (48) రైతు అప్పుల బాధతో పురుగుల మందు తాగి శనివారం ఆత్మహత్య. చేసుకున్నాడు ఎస్సై మచ్చ సాంబమూర్తి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి దేవేందర్ కాలుకు గాయం కాగా దాని ఆపరేషన్ కోసం దాదాపు రూ.5 లక్షల వరకు అప్పు తీసుకువచ్చాడు. ఈ క్రమంలో అప్పులు పెరిగి మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు భార్య స్వరూప ఉంది. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ములుగు సామాజిక ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన చింతకాయల రమ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం సబ్ రిజిస్ట్రార్ తస్లీమా రమా కుటుంబాన్ని పరామర్శించి నివాళులు అర్పించి రమ భృతి బాధాకరమన్నారు. సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని రమా కుటుంబానికి సాయంగా అందించారు. ఇలాంటి సందర్భాల్లో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని తస్లీమా సూచించారు. ఈకార్యక్రమంలో సర్వారి చారిటబుల్ ట్రస్ట్ అండ్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రమణక్కపేటలో వైద్య శిబిరం

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రమణక్క పేట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు చిన్నపల్లి యమున తెలిపారు. గ్రామంలోని వాడ వాడలా తిరిగి ప్రజలకు వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగతశుభ్రతలపై అవగాహన కలిగించినట్లు వెల్లడించారు. ఈవైద్య శిబిరంలో మొత్తం 46 మందికి మలేరియా, టైఫాయిడ్ డెంగ్యూ పరీక్షలు చేసి 16 మంది జ్వర పీడితులను గుర్తించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు యమున వెల్లడించారు. ఈశిబిరంలో వైద్యుడు వేణు, శైలజ, పిహెచ్ఎన్ ముత్తమ్మ, హెచ్‌వి.సారమ్మ , ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో మహా అన్నదానం

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్గా విధులు నిర్వహిస్తున్న గద్దె సాయి దుర్గ లక్ష్మి రామారావు దంపతులు వారి కుమార్తె శ్రావ్య లు ఆలయంలో అన్నదాన కార్యక్రమానికి కావలసిన కార్యక్రమాలను పూర్తి చేశారు.ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 350 మంది భక్తుల కు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది,ఆలయ కమిటీ వారు ఈ కార్యక్రమానికి ఆలయ భక్త మండలి సభ్యులు ,మరియు మహిళా సోదరీమణులు ,దాత సాయి దుర్గ లక్ష్మి కి అన్నదాన కార్యక్రమం లో తమ పూర్తి సహకారాలు అందించారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన దాత సాయి దుర్గ లక్ష్మి రామారావు దంపతుల ను అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ డా, గాంధీ గారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాశీ నుండి వచ్చిన హజరాలు ఆలయ కమిటీ చైర్మన్ డా గాంధీ నీ ఆశీర్వదించారు.

తపాలా శాఖ చెల్లింపులపై సమావేశం

నవతెలంగాణ-గణపురం



తపాలా శాఖ చెల్లింపులు బ్యాంక్ ఎగ్జిక్యూటివ్లు పై శనివారం శ్రీ నారాయణ హైస్కూల్ శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు తపాలా చెల్లింపుల బ్యాంకు సేవలు జీవిత బీమా, ఆరోగ్య బీమా మరియు టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం శ్రీ నారాయణ హైస్కూల్లో పనిచేస్తున్న సిబ్బంది కి జీవిత బీమా ఇన్సూరెన్స్ ను చేపించారు ఈ కార్యక్రమంలో ఐపిపిబి రిలేషన్షిప్ ఎగ్జిక్యూటివ్, సముద్రాల లింగమూర్తి. మరుపట్ల రాజ మౌళి ఎస్ బి ఎస్ సికిందర్, జి. నరేష్ ఎగ్జిక్యూటివ్ డి.శ్రీనివాస్ బిపిఎం, ప్రిన్సిపాల్ ఎ.స్రవంతి, కరస్పాండెంట్ ఎ.భానుచందర్, డైరెక్టర్ రవి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవన నిర్మాణంపై దృష్టి సారించాలి



నవతెలంగాణ-మంగపేట

అసంపూర్తిగా మిగిలిన అంబేద్కర్ భవన నిర్మాణాన్ని పూర్తి చెయ్యడంపై ప్రజా ప్రతి నిధులు దృష్టి సారించాలని తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కమిటి మెంబర్ రాజమల్ల సుకుమార్ అన్నాడు. శనివారం మాల మహానాడు మండల కార్యదర్శి కర్రీ నాగేంద్రబాబు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన నిర్మాణ పనులను సుకుమార్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాలో 53 వేల ఓట్లను కలిగిన దళిత జనాభా ఉన్నప్పటికీ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనం లేక పోవడం విచారకరమన్నారు. మంగపేట మండల కేంద్రంలో నిర్మిస్తున్న అంబేద్కర్ భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉండడం అత్యంత బాధకరమని ఓట్ల కోసం దళితులను వాడు కుంటున్న ప్రజా ప్రతినిధులు భవన నిర్మాణం పట్ల కూడా చొరవ చూపి అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చెయ్యాలని సుకుమార్ డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధికార ప్రతినిధి మురుకుట్ల నరేందర్, నాయకులు తాలూక సంపత్, దొడ్డ భాస్కర్, దాసరి సతీష్, నగరపు వీరస్వామి, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మ్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఈ నెల 19,20,21 తేదీలలో తమిళనాడు రాష్ట్రం లోని మనక్కల్ లో జరగబోయే ఏ.ఏ.ఆర్.ఎమ్ ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గొంది రాజేష్ పిలుపినిచ్చారు. శనివారం మండలంలోని పసర గ్రామంలో సభలకు పలువు గిరిజనులను ఆహ్వానిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టం రూపకల్పనలో ముఖ్య భూమిక పోషించినది ఆర్మ్ నాయకత్వమేనని మరియు ఈ చట్టం రావడానికీ కషి చేసిన వారిలో ముఖ్యులు కూడా ఆర్మ్ కి చెందిన నాయకత్వమేనని ఆయన గుర్తు చేశారు. దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న మతోన్మాదం ఆదివాసుల పై తీవ్రమైన ప్రభావం పడుతున్నదని ఆయన అన్నారు. ప్రత్యేక తెగలుగా ఉన్న ఆదివాసులకు మతం రంగు పులమడానికి మత చాందస్సులు చేసే ప్రయత్నాలను ఆదివాసులు ఐక్యంగా ఎదుర్కోవాల్సి అవసరం ప్రస్తుత పరిస్థితుల్లో అనివార్యమని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో 2016 నుండి 2022 వరకు పెండింగులో ఉన్న తునికాకు బోనస్ రావడానికి గల కారణం ఆర్మ్ కి అనుబంధంగా ఉన్న తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘమేనని తెలిపారు. అలాగే పోడు భూములకు పట్టాలు రావాలని దశాబ్ద కాలం పాటు నిరంతరం పోరాటాలు చేసిన తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘమును ఆదరించాలని ఈ ఆయన కోరుతూ ఈ మహాసభల్లో తీసుకోబోయే భవిష్యత్ కర్తవ్యాల కోసం తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం పూర్తిస్థాయిలో పనిచేస్తూ నిర్విరామంగా పోరాటాలు చేస్తుందని ఆయన తెలిపారు.

మృతుల కుటుంబాలకు రామకృష్ణ సేవా ట్రస్ట్ ఆర్థికసాయం



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని మల్లూరు, కొత్త మల్లూరు గ్రామాలలో వేరు వేరు కారణాలతో మరణించిన మృతుల కుటుంబాలకు శనివారం శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ ఆర్థిక సాయం అందజేశారు. కొత్త మల్లూరు గ్రామానికి చెందిన మంచర్ల నరేష్ హేమలతల కుమార్తె యశ్విత (3) కడుపనొప్పితో మరణించింది, మల్లూరు గ్రామానికి చెందిన పోలోజు చంద్రంలు అనారోగ్యంతోమరణించగా విషయం తెలుసుకున్న నాగరమేష్ భాదిత కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 3000 రూపాయాల చొప్పున ఆర్థిక సాయం, 25 కిలోల బియ్యం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు తమ శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ ద్వారా వీలైనంత సహాయ సహాకారాలు అందించడానికి తాము ఎల్లవేళల సిద్ధంగా ఉంటామని తెలిపారు.ఆ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ సభ్యులు బాడిశ నవీన్, గుమమ్మాల వీరస్వామి, మునిగేల మహేష్, ఇందారపు రమేష్, పండా శ్రీను, బిఆర్ఎస్ నాయకులు నూతులకంటి ముకుందం, ఈశ్వర్,నరేష్, చిట్టిబాబు,నరసింగారావు తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా తయారు చేస్తూ విక్రయిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థమైన గుడంబాను తయారు చేస్తూ విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పస్రా ఎస్సై షేక్ మస్తాన్ తెలిపారు. శనివారం పస్రా పోలీస్ స్టేషన్లో ఎస్సై షేక్ మస్తాన్ మాట్లాడుతూ ఈనెల శుక్రవారం రాత్రి తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు పాపయపల్లి గ్రామంలో గుడుంబా తయారుచేస్తూ విక్రయిస్తున్నారు అని సమాచారం రాగా పాపయపల్లి గ్రామము లోని డబల్ బెడ్రూం ల వద్ద తనిఖీ చేయగా ఆ గ్రామానికి చెందిన భానోత్ రమేష్ అను అతను ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారు చేస్తూ పట్టు బడటం తో అతని వద్ద గల 5 లీటర్ల గుడుంబాని స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా గుడుంబా తయారు చేసిన విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మస్తాన్ తెలిపారు.

మట్టితో కోటిలింగాలు తయారు చేసేందుకు అవకాశం

నవతెలంగాణ-గణపురం

సుప్రసిద్ధ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన కాశీ విశ్వేశ్వరుని సన్నిధిలో కోటి పార్థివ లింగార్చన లో భాగంగా మట్టితో కోటిలింగాలు తయారు చేసే అవకాశం చెల్పూర్ గ్రామానికి దక్కిందని గ్రామస్తులు తెలిపారు. కోటి లింగాల తయారీకి అవసరమైన మట్టి మరియు వస్తుసామాగ్రి కాశీ క్షేత్రం నుండి వచ్చిందన్నారు. శివ సంకీర్తనలను ఆలపిస్తూ కంకణబద్ధంగా కోటి లింగాలను తయారు చేసేందుకు ముందుకు వచ్చారు. కోటిలింగాలను తయారు చేసేందుకు పెద్ద ఎత్తున మహిళలు ముందుకు వచ్చారు ఈ కార్యక్రమంలో కొమ్మిడి రజిత. అయితే లక్ష్మి. చక్రపు వాసవి. ముప్పుడోజి ఊర్మిళ . రామదాసు తిరుపతమ్మ. అడ్డగట్టు పద్మ. విడిదినేని సబిత. లక్ష్మి. భక్త బందం. తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మహదేవపూర్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలకుమహాదేవపురం మండలంలోని సూరారం గ్రామంలోశనివారం రోజున లేబర్ కార్మికులకుఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డివైద్య బందం పాఠశాల హెచ్ఎం మండయ్యపాఠశాల హెచ్ఎం మొండయ్య గ్రామ కార్యదర్శి అంజలి కారోబార్ రాజమౌళి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో జోరుగా బెల్లం అమ్మకాలు

కమలాపురం కేంద్రంగా వ్యాపారం

చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ

నవతెలంగాణ-మంగపేట

ప్రజల ప్రాణాలను బలికొంటూ కుటుంబాలను కబళిస్తున్న గుడుంబా మహమ్మారిని అంతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం రాష్ట్రంలో నల్ల బెల్లం విక్రయాలు నిషేధించిన విషయం విధితమే. కాగా ప్రభుత్వం నిషేధించిన బెల్లం అమ్మకాలు మండలంలోగుట్టుచప్పుడు కాకుండా గుట్టుగా జరుగుతున్నాయా అంటే జరుగుతున్నాయనే మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. నిప్పు లేనిదే పొగరాదు అన్న చందంగా గుడుంబా తయారి దానిఅనుసంధాన బెల్లం పానకంలు పోలిసుల దాడుల్లో దొరుకుతున్నాయంటే బెల్లం అమ్మకాలు జరుగుతున్నట్లేనని స్థానిక ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కమలాపురం కేంద్రంగామండల కేద్రానికి చెందిన కొందరు వ్యక్తులు రాత్రి వేళల్లో ఈ బెల్లం దందాను కొనసాగిస్తున్నట్లు చర్చించుకుంటున్నారు.మెదట్లో రాష్ట్ర ప్రభుత్వం గుడుంబాను నిర్మిలించేందుకు, గుడుంబాపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల జీవన సరళిని మార్చేందుకు బ్యాంకుల ద్వారా రుణాలను ఇప్పించి వారి జీవితాల్లో చాలా వరకు మార్పు తేచ్చింది. అడపా దడపా తప్పా క్రమంగా కొన్ని సంవత్సరాలు గుడుంబా ప్రభావం తగ్గుముఖం పట్టింది. అంతా సద్దుమనిగిందని అనుకుంటున్న సమయంలో కొంతమంది ప్రభుత్వం విధించిన ఆంక్షలను తుంగలో తొక్కి మళ్ళీబెల్లంవ్యాపారం శ్రీకారం చుట్టడంతో మండలంలో గుడుంబా వ్యాపారం మరల పురుడు పోసుకుని మూడు పువ్వులు ఆరు కాయలుగా విలసిల్లుతుందనే వాదనలు వినవస్తున్నాయి. ఈ వాదనలకు బలం చేకూర్చే విధంగానే మండలంలో పరిస్థితులు నెలకొన్నాయి.గత నెల ఆగస్ట్ 26వ తేదిన ఏటూరునాగారం సిఐ మరియు మంగపేట ఎస్సైలు సిఆర్పిఎఫ్ బలగాలతో కమలాపురం గ్రామంలోని టిడిపి కాలనీలో దాడులు జరిపి 66 లీటర్ల గుడుంబాను పట్టుకోవడంతో పాటు 3400 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేసిన సంఘటనలు మండలంలో బెల్లం వ్యాపారం సాగుతుందనడానికి నిదర్శనంగా ఉందని స్థానికులు మాట్లాడుకోవడం విశేషం. బెల్లం వ్యాపారులు కొంత మంది ఏజంట్లను నియమించుకుని వారి ద్వారా నేరుగా బెల్లాన్ని రాత్రి వేళల్లో గుడుబా తయారిదారులకు చేరవేస్తున్నట్లు వినికిడి. అడ్డ దారుల్లోడబ్బు సంపాదనకోసం కొంత మంది చేస్తున్న ఈ అక్రమ వ్యాపారం వల్ల ప్రభుత్వ లక్ష్యం నిరుగారడంతో పాటు గుడుంబా గుడుంబా కుటీర పరిశ్రమగా తయారవుతుందనే మాటలు వినవస్తున్నాయి.



ఎక్సైజ్శాఖ ఏం చేస్తున్నట్లు..?

మండలంలో గుడుంబా తయారి విక్రయాలు జరుగుతుంటే ఆ గుడంబా స్థావరాలపై పోలిసులు దాడులు చేసి పట్టుకుని వారి విధులు సక్రమంగా నిర్వర్తిస్తున్నారని కాని ఆ పని చేయవలసిన ఎక్సైజ్శాఖ అధికారులు ఈ విషయంలో ఏం చేస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైన ఎక్సైజ్శాఖ అధికారులు మేల్కొని గుడుంబాను నియంత్రించడంతో పాటు బెల్లం విక్రయాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి



మంత్రి సత్యవతి కి వినతి

నవతెలంగాణ-ములుగు

అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, రిటైర్మెంట్ బెన్ఫిట్స్ టీచర్లకు 10 లక్షలు,అయాలకు 5 లక్షలు ఇవ్వాలని పెన్షన్ సౌకర్యం కల్పించాలని అంగన్వాడీ ల నిరవధిక సమ్మె ఆరో రోజు కొనసాగింది. ములుగు జిల్లా పర్యటన కు వచ్చిన స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ కు సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎండి దావుద్, మాటాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా తమ అప్రజాస్వామిక చర్యలను ఆపి చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు ఎక్కువ మంది ఉన్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పి ఎఫ్, ఇఎస్ ఐ, సౌకర్యం కల్పించాలని, సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం గ్రాట్యూటి అమలు చేయాలి అని డిమాండు చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ లు పద్మ రాణి, మోక్ష రాణి, రేణుక, భాగ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

మల్హర్రావు:

అంగన్ వాడిల,ఆయాల సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి ఆరోవరోజుకు చేరుకొంది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా మండలంలోని తాడిచెర్ల,కొయ్యూర్ సెక్టార్ల అంగన్ వాడి టీచర్లు,ఆయాలు మండల కేంద్రమైన తాడిచెర్లలో తహశీల్దార్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ సందర్భంగా టీచర్లు మాట్లాడారు ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించాలని,కనీస వేతనం రూ.26 వెలు ఇవ్వాలని, రిటైర్డ్ బెనిఫిట్ టీచర్ కు రూ.10 లక్షలు, ఆయాకు రూ.5 లక్షలు ఇవ్వాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుయేట్ వర్తింపజేయాలని,హెల్త్ కార్డు రూ.5 లక్షలు ఇవ్వాలని,జీతంలో సగం పెంచన్ ఇవ్వాలని,పెండింగ్ బిల్లులు,టిఏ డిఎలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు జయప్రద, అరుణ,రమాదేవి,పద్మ, అన్నపూర్ణ,వెంకట నర్సమ్మ పాల్గొన్నారు.

మల్హర్రావు:



కేసీఆర్ తాతయ్య అంగన్ వాడిలను పర్మినెంట్ చేయరూ.. అని ఆ చిన్నారులు పలకలపై రాసుకొని వినూత్నమైన నిరసన చేపట్టారు.తమ సమస్యలు పరిస్కారం చేయాలని అంగన్ వాడి టీచర్లు, సిఐటియు, ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం టీచర్ల,ఆయాల పిల్లలు (చిన్నారులు) సైతం హాజరవడం పలువురిని అచ్చర్యానికి గురిచేసింది. చిన్నారుల బాధను చూసైన ప్రభుత్వం అంగన్ టీచర్లను,ఆయాలను పర్మినెంట్ చేయాలని పలువురు కోరుతున్నారు.

మహదేవ్పూర్:

మహాదేవపురం మండల కేంద్రంలో ఐసిడిఎస్ కార్యాలయం ముందు గతఆరు రోజుల నుండి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడి టీచర్లుసమ్మె చేస్తున్న సంఘటన అందరికీ తెలిసిందేఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ల జిల్లా అధ్యక్షురాలు సత్యవాణి మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకుతమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు కనీస వేతనం26,000 ఉద్యోగ భద్రత ఉద్యోగుల పద విరవనంతరంఫీచర్లకు 10 లక్షలు ఆయనకు 500000ఇవ్వాలనేడిమాండ్ చేశారు అదేవిధంగా ఉద్రత భద్రడిమాండ్ చేశారు అదేవిధంగా ఉద్యోగ భద్రత కల్పించాలనిఆమె కోరారుఈ సమ్మెలోమండల అంగన్వాడి టీచర్లుపాల్గొన్నారు.

ఏటూరు నాగారం ఐటిడిఏ:

అంగన్వాడీలు వారి న్యాయమైన కోరికలు, సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు అండగా ఉంటామని అంగన్వాడి టీచర్లు, హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి సమ్మక్క వారికి భరోసా ఇచ్చారు. మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం ముందు శనివారం ఆరో రోజులో భాగంగా అంగన్వాడీలు చేపట్టిన సమ్మెకు సమ్మక్క హాజరై సంఘీభావం తెలిపారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, పెన్షన్ సౌకర్యం చేపట్టాలని న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేపడితే ప్రభుత్వం వారిపట్ల మీనమేషాలు లెక్కపెడుతుందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా అంగన్వాడీలు తక్కువ జీతాలతో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వనికి వారిపై కనీస కనికరం కూడా లేదన్నారు. శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ వారి సమస్యల పట్ల శ్రద్ధ చూపి వారికి న్యాయం చేయాలని సమ్మక్క డిమాండ్ చేశారు.

రోడ్డు భద్రత ప్రమాణాలు ఉజ్వల భవిష్యత్తుకు సోపానాలు: ఎస్పీ

నవతెలంగాణ- ములుగు

రోడ్డు భద్రత ప్రమాణాలు ఉజ్వల భవిష్యత్తుకు సోపానాలు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. ములుగు జిల్లాలో జాతీయ రహదారి 163 గౌస్ పల్లి నుండి పేరూరు వరకు 127 కిలోమీటర్లు, ఎన్హెచ్ - 365 - 05 కిలోమీటర్లు, రాష్ట్ర రహదారి ఎస్హెచ్-12 వెంకటాపురం నుండి వాజీడు వరకు 48 కిలోమీటర్లు, ఇతర రోడ్స్ 242.7 కిలోమీటర్లు మేర విస్తరించి అంతర్రాష్ట్ర, అంతర్ జిల్లాలతో సరిహద్దు కలిగి, అనేక పునరుత్పాదక వనరులు, పురాతనమైన దేవాలయాలు ఆసియ ఖండంలోనే అతిపెద్దదైన సమ్మక్క సారలమ్మ జాతర తో పాటు అనేక పర్యాటక ప్రదేశాలు ఉన్నందున వివిధ రాష్ట్రాల జిల్లాల నుంచి సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉన్నందున నిరంతరం రాకపోకలు జరుగుతాయన్నారు. ఈ క్రమంలో సరైన రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడం, రోడ్డు యొక్క స్థితిగతులు పై అవగాహన లేకపోవడం వల్ల రహదారులు రక్తసిక్తం అవుతున్నవని గ్రహించిన జిల్లా ఎస్పి రోడ్డు ప్రమాదాలను ఎట్టి పరిస్థితిలో తగ్గించే దిశగా నిర్ణయం తీసుకొని అనేకసార్లు రహదారుల వెంబడి ప్రయాణించి రోడ్డు వాస్తవ పరిస్థితులపై అధ్యయనం చేసి ప్రణాళికను రచించారు. అందులో భాగంగా జిల్లా రహదారి భద్రత కమిటీ రోడ్డు ప్రమాదల తీరు, తీసుకోవాల్సిన జాగ్రతలు,డేటా కలెక్షన్, నూతన సంస్కరణలు ప్రతి పాదన.ఇందులో సిఐసిసిఎస్ ఇంచార్జి గా ఉండగా 1 ఎస్ఐ, 2 ఏ ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్స్ 4 కానిస్టేబుల్స్ మొత్తంగా 8 మంది ఇందులో సభ్యులుగా ఉన్నారు.ప్రస్తుత తడ్వాయి ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ ఓంకార్ ట్రాఫిక్ విధానాలపై శిక్షణ కూడా ఎస్పి ఇప్పించారు.



ఆర్.కృష్ణయ్యని కలిసిన ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-ములుగు



జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కష్ణయ్య స్వల్ప అనారోగ్యానికి గురి కావడంతో కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క శనివారం వారిని హైదరాబాదులో కలిసి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొంత వారం రోజులు గా తీరిక లేకుండా ప్రజల సమస్యల పై సభలు ధర్నాలు జరుపుతూ నిన్న వనపర్తి సభ తరువాత స్వల్ప అనారోగ్యానికి గురి కాగా వారిని కలువడం జరిగిందని త్వరగా కోలుకొని ప్రజల సమస్యల పై పోరాటాలు చేయాలని సీతక్క అన్నారు.

ఓపెన్ స్కూల్ ధరఖాస్తు గడువు పెంచాలి

నవతెలంగాణ-చిట్యాల

ఓపెన్ స్కూల్ దరఖాస్తు గడువు పెంచాలని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పుల్ల మల్లయ్య రాజేందర్లో కోరారు శనివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ మధ్యలో చదువు మానేసిన యువతి,యువకులు విద్యార్థులకు వరంగా మారిన ఓపేన్ స్కూల్ చదువు. ఓపేన్ స్కూల్విధానంలో పదవ తరగతి, ఇంటర్ చదువురకు ప్రభుత్వం ప్రకటించిన ధరఖాస్తు చేయుటకు చివరి తేది ఈ నెల 15 వరకు ఉండగా కొంత మందికి ధరఖాస్తు చేసుకునే గడువు తెలియక ఇంత వరకు ధరఖాస్తు చేసుకో లేదు. రాష్ట్ర వ్యాప్తంగా వేల మంది ఉన్నారు. ఇట్టి ధరఖాస్తు గడువును ఈనెల నెల 30 వరకుపెంచాలని ప్రభంత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏవైఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ఫివర్ సర్వే

నవతెలంగాణ-మహాముత్తారం



మహాముత్తారం మండలం లోని గండికామారం గ్రామపంచాయతీలో ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహించారు. రోగులకు టాబ్లెట్లు, సిరప్ లు పంపిణీ చేయడం జరిగింది. దోమల లార్వా అభివృద్ధి చెందకుండా గ్రామపంచాయతీ పరిధి లొని అన్ని గ్రామాలలో దోమల మందు పిచికారి చేయించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి గౌరవ సర్పంచ్ నేరెల్లా రమ, కార్యదర్శి నూకల శివశంకర్, గ్రామ అభివద్ధి స్టాండింగ్ కమిటీ కన్వీనర్ నేరెళ్ల తిరుపతి,ఏఎన్ఎం విజయ, ఆశా వర్కర్ సునీత గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి గెలవాలని పూజలు

నవతెలంగాణ-గణపురం

మండలం లోని చెల్పూర్ గ్రామంలో సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు ఆధ్వర్యంలో శనివారం శివాలయం లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోసం పండితులు రఘు శర్మ సాయి దీపక్ వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు గుర్తు చేస్తూ మళ్ళీ కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని.లక్ష్మీనరసింహారావు. సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి. చెల్పూర్ ఎంపీటీసీలు పొనగంటి.సుధర్మ మలహల్రావు. చెన్నూరి.రమాదేవి మధూకర్. శివాలయం టెంపుల్ చైర్మన్ అయిత.రమేష్. ఉప సర్పంచ్ ఎండి రజియా., పార్టీ అధ్యక్షులు మొగులూజు.రవీందర్. ప్రధాన కార్యదర్శి దొగ్గెల.సుధాకర్. ఉపాధ్యక్షులు బోడ.పున్నంచందర్. వార్డు సభ్యులు అంజాద్. రవీందర్. సుజాత. శ్రీనివాస్. వర్తక సంఘం అధ్యక్షులు శ్రీనివాస్. బిఆర్ఎస్ పార్టీ నాయకులు పిన్నింటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రామాలయంలో మహా అన్నదానం

నవతెలంగాణ-గణపురం

ప్రఖ్యాతిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శనివారం మహా అన్నదాన కార్యక్రమం ఆలయ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. దేవాలయ అభివద్ధిలో భాగంగా తమ వంతుగా చంద్రగిరి చెన్నకేశవ స్వామి పదివేల రూపాయలు ఆలయ కమిటీకి అందజేశారు .

విద్యార్థులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

మండలంలోని మొట్లపల్లి జెడ్పిహెచ్ ఎస్ పాఠశాలలోని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహా స్వామి, ఎన్సీసి అధికారి రాజయ్య ఆధ్వర్యంలో డాక్టర్ యాస్మిన్ శనివారం వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.అనంతర డాక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆరోగ్య సమస్యల గురించి బాలికలకు ప్రత్యేక అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయులు సంపత్ కుమార్,సదానందం,రవీందర్, ఉమారాణి, శ్రీధర్, స్వామి,మధుసూదన్, రవి ప్రసాద్, ఆశ వర్కర్ మమత ఎన్సీసి విద్యార్థులు,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు అందజేత

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

మండలంలోని రంగాపురం జెడ్పిహెచ్ ఎస్, ఎంపిపిఎస్ పాఠశాలలోని విద్యార్థులకు కలిస్ ఏరోస్పేస్, యూత్ ఫర్ సేవా అనే స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో సంస్థ ప్రతినిధులు శనివారం 70 మందికి స్కూల్ బ్యాగులు,నోటు పుస్తకాలు,స్టేషనరీ అందజేశారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు ఫణి, శశిధర్ రావు,మాన్సుల్,రామారావు మాట్లాడుతూ చిన్నతనం నుంచే ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలన్నారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ప్రయోజకులు కావాలని కోరారు. మంచిగా చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యకమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, లక్ష్మీ, ఉపాధ్యాయులు సదానందం, సత్యనారాయణ, శర్మ, మాధవి, పద్మ అనిత, యూత్ ఫర్ సేవా ప్రతినిధులు రాజ్ కుమార్, నాగరాజు పి ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు సుధాకర్,విద్యార్థులు పాల్గొన్నారు.

ఓజోన్ పొర పై పోస్టర్ మేకింగ్ ప్రదర్శన

నవతెలంగాణ-మహదేవ్పూర్



ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహదేవ్ పూర్ లో రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకులు రమేష్ వేముల వారి ఆధ్వర్యంలోశనివారం ఓజోన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో పోస్టర్ మేకింగ్ ప్రదర్శనను విద్యార్థులు విజయవంతంగా ప్రదర్శించారు. దాదాపు అన్ని గ్రూపుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని 22 మంది తమ తమ పోస్టర్లను ప్రదర్శించి ప్రతిభను వెలికి తీయడం జరిగింది. ఈ పోస్టర్ ప్రెజెంటేషన్ లకు జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ రాజు, వాణిజశాస్త్ర అద్యాపకులు పరశురాములు జడ్జిలుగా వ్యవహరించారు. అనంతరం విజేతలకు గోల్డ్,సిల్వర్, కాంస్య పథకాలతో పాటు, పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ప్రథమ మరియు ద్వితీయ బహుమతి సాయిష్మ మరియు రమ్య రమ్య బీ జెడ్ సి -ద్వితీయ సంవత్సరఓ, తతీయ బహుమతి సయ్యద్ రేష్మ,ఎంపీసీఎస్ -తతీయ సంవత్సరం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సభను ఉద్దేశించి డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రజిత, రమేష్, రాజేందర్,అస్రా సుల్తానా, మాధురి తదితరులు ప్రసంగించారు. మన పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను,భావితరాల వారిని కాపాడుకోవాల్సిన అవసరాన్ని తెలియజేయడం జరిగింది. దీంతో అనేక మంది విద్యార్థులు తమ వంతు పాత్ర పోషిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

గర్భిణులు పౌష్టికాహారం తీసుకుంటే అనారోగ్యం బారిన పడకుండా ఉంటారని అంగన్ వాడి సూపర్ వైజర్ మాధవి, స్థానిక సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి అన్నారు.పోషణ మాసోత్సవంలో భాగంగా మండలంలోని పిడిసిల్ల గ్రామంలోని అంగన్ వాడి సెంటర్లో శనివారం గర్భిణులకు, బాలింతలకు, కిశోర బాలికలకు నిర్దిష్ట ఆహార నియమాలను పాటించాలని సూపర్ వైజర్ మాధవి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనత బారిన పడకుండా ఉంటారన్నారు. పోషకాహారం లోపం వల్ల పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా లేకపోవడంతో సరైన ఎదుగుదల ఉండదన్నారు.పుట్టిన పిల్లల నుండి నాలుగు సంవత్సరాల పిల్లల వరకు అన్ని రకాల విటమిన్లతో కూడిన ఆహారాన్ని అందించాలన్నారు.పిల్లలు పౌష్టికాహార లోపంతో ఉండకూడదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయలు వెచ్చించి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. అనంతరం గర్భిణులకు శ్రీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి పి కార్యదర్శి శ్రీకాంత్,వార్డు సభ్యులు కట్కూరి ఐలయ్య, సరోజన, వెలుగు సమాఖ్య కార్యదర్శి శోభ, అంగన్ వాడి టీచర్లు స్వరూప, శ్రీమతి, శ్యామల, ఆయాలు,గర్భిణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని రాములు తండ గ్రామ పంచాయతీ పరిధిలోని తేజావత్ స్వామి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడుకత్తి స్వామి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు యాకూబ్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు రసూల్, సొసైటీ వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్ రెడ్డి, రాములు తండ సర్పంచ్ గుగులోత్ సుగుణ లక్ష్మణ్, రాములు తండ మాజీ సర్పంచ్ గోదాసి వెంకన్న, పడమటి తండ సర్పంచ్ గుగులోత్ హుస్సేని బాలు నాయక్, మండల నాయకులు కన్నెబోయిన వెంకన్న, నూనావత్ శ్రీకాంత్, ఇనుముల శ్రీనులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నెట్‌బాల్‌లో వివేకవర్ధిని విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి మహబూబాబాద్ జిల్లాకు రెండవ స్థానం తీసుకువచ్చినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. నిర్మల్ జిల్లాలో జరిగిన 6వ రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలో జరగగా మహబూబాబాద్ జిల్లా తరఫున శ్రీ వివేకవర్ధిని విద్యార్థులు గద్దల వరుణ్, బూరుగుల ప్రభాస్,నారబోయిన సుమంత్, బానోత్ శ్రీరామ్‌లు పాల్గొని రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా యాకాంతం గౌడ్ విద్యార్థులను అభినందించారు. అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ విద్యా పరంగానే కాకుండా విద్యార్థులకు క్రీడలలో కూడా మంచి శిక్షణ ఇస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చే విధంగా విద్యార్థులను తయారు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీ డెక్క లక్ష్మణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతీ విద్యార్థి పాఠశాలకు హాజరు కావాలి

జిల్లా అకాడమిక్ అధికారి ఆజాద్ చంద్రశేఖర్

నవతెలంగాణ-గూడూరు

విద్యా సామర్థ్యాలు పెంపొందాలంటే ప్రతి విద్యార్థి పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కావాలని జిల్లా అకాడమిక్ అధికారి ఆజాద్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం గూడూరు మండల కేంద్రంలోని జడ్పీపీఎస్ బాలుర పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాల అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులచే నిర్వహించే కార్యక్రమాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆజాద్ చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా బోధనలో భాగంగా ఉపాధ్యాయులు ఇస్తున్న ప్రతి పనిని ఎప్పటికప్పుడు పూర్తి చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులకు ఉన్నతి విద్యా శిక్షణలో భాగంగా విద్యార్థులకు ఆరో తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యాసామర్థ్యాలను పెంచే విధంగా విధులు నిర్వహించాలన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీపీఎస్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంతారావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

హెచ్‌పి బంకును ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-నరసింహులపేట

మండల కేంద్రంలో శనివారం కనకదుర్గ ఫిల్లింగ్ స్టేషన్‌ను స్థానిక ఎంపీపీ టేకుల సుశీల యాదగిరి రెడ్డి, స్థానిక సర్పంచ్ వేముల రజిత రామ్ రెడ్డి, హెచ్‌పీ బంకును ప్రారంభించారు.అనంతరం వారుమాట్లాడుతూ నర్సింహులపేట మండలానికి చెందిన పలు గ్రామాల రైతులు వ్యాపారులు వాహనదారులు పెట్రోల్, డీజిల్ కొరకై ఇతర ప్రాంతాలకు వెళ్లేవారని, మండల కేంద్రంలో ఫీలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం వల్ల ఎంత ఉపయోగకరంగా ఉంటుందని ప్రజలు అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దేవేందర్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు ఎండి కాజా మియా, ఉపసర్పంచ్ కర్ల నాగన్న, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండబత్తిని జగదీశ్వర్, పరిసర గ్రామాల ప్రజలు వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ క్లస్టర్ ఇన్చార్జిగా రాజేందర్

నవతెలంగాణ-నర్సింహులపేట

కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేస్తానని, గోపతండ ఉప సర్పంచ్ అజ్మీర రాజేందర్ నాయక్ అన్నారు. పెద్దనాగరం, వంతడుపుల కాంగ్రెస్ పార్టీ క్లస్టర్ ఇన్చార్జిగా నియామకం చేశారు. శనివారం పెద్ద నాగారం గ్రామంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత బంధు, గృహలక్ష్మి పథకంలో అధికార పార్టీ నాయకులకే ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గృహలక్ష్మి పథకం ప్రతి ఒక్కరికి వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 17న కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి ఆదరణ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

అన్నారం గ్రామంలో ధరణి సూపర్ స్పెషాలిటీ వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విచ్చేసిన గ్రామస్తులు. మెడికల్ క్యాంపులో ధరణి హాస్పిటల్ యొక్క వైద్య నిపుణులు ప్రత్యేకంగా విచ్చేసి జనరల్ హెల్త్ చెక్ అప్‌లు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.అత్యవసర చికిత్స కానీ ఎటువంటి ఆరోగ్య సమస్య ఉన్న మనకి అందుబాటులో మానుకోట ధరణి హాస్పిటల్‌లో అన్ని రకాల వైద్య సదుపాయలు ఉన్నాయని, పేదవాడికి అందుబాటులో వైద్యం ఉండాలనే ఉద్దేశంతోనే ఈ ఆసుపత్రి ని నిర్మించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధరణి హాస్పిటల్ సీఈఓ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చెన్నూరి దేవ్ రెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ సూర్య కుమారి, స్థానిక గ్రామస్తురాలు మానుకోట మున్సిపల్ 17వ వార్డ్ కౌన్సిలర్ యాళ్ల పుష్పలత రెడ్డి, సర్పంచ్ కదిరే స్రవంతి-ప్రకాష్, ఉప సర్పంచ్ వెంకటరత్నం, పీఏసీఎస్ డైరెక్టర్ సుధాకర్,వెంకన్న,కుమార్, యాకన్నా, స్థానిక వార్డ్ మెంబర్‌లు తాడ్ల పూసపల్లి నుండి రేషన్ డీలర్ గొర్రె వెంకన్న, రాచర్ల వెంకన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడి సమస్యలను పరిష్కరించాలి

సీపీఎం మండల రైతు కూలీ సంఘం అధ్యక్షులు సోమిరెడ్డి

నవతెలంగాణ-నరసింహులపేట

అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సిపిఎం మండల రైతు కూలీ సంఘం అధ్యక్షులు సోమిరెడ్డి అన్నారు. మండల అంగన్‌వాడి ఉద్యోగులు శనివారం సంఘీభావం తెలుపుతూ అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 70వేలమంది అంగన్‌వాడి ఉద్యోగులుగా పని చేస్తున్నారని వీరంతా మహిళ ఉద్యోగులుగా ఉండి బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు ఉన్నారని పేర్కొన్నారు. గత 45 సంవత్సరాలుగా ఐసిడిఎస్‌లో పనిచేస్తూ పేద ప్రజలకు సేవలను అందిస్తున్నామని లేకలో ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీలకు వివిధ సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు.

మహిళా సంక్షేమం కోసమే ప్రభుత్వం కృషి

ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర



రాష్ట్రంలోని మహిళల సంక్షేమ కోసం కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇటీవల ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్పంచ్ వెనుకదాసుల లక్ష్మీ రామచంద్రయ్య శర్మ, ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్‌తో కలిసి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, మండల నాయకులు శ్రీరామ్ సుధీర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి, సీసీ సుధాకర్, ట్రైనర్లు కన్నె స్వప్న, అనూష, అనపురం రాణి, మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ జిల్లా ఇంచార్జ్‌గా తేజావత్ అభినాయక్

నవతెలంగాణ-మరిపెడ

బీఎస్పీ మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ్‌గా మరిపెడ మండలంలోని వాల్యా తండా గ్రామానికి చెందిన తేజావత్ అభినాయక్‌ను నియమించినట్లు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. తేజావత్ అభినాయక్ పార్టీ నిర్మాణంలో భాగంగా జిల్లా స్థాయిలో పార్టీ బలోపేతం కోసం చురుకుగా పనిచేస్తున్నందుకు బిఎస్పీ జిల్లా ఇంచార్జ్‌గా నియమించినట్లు తెలిపారు. నామీద నమ్మకంతొ నాకు జిల్లా ఇంచార్జ్‌గా అవకాశం కల్పించిన బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, నా నియమానికి సహాయ, సహకారాలు అందించిన రాష్ట్ర, జిల్లా, డోర్నకల్ అసెంబ్లీ, మండలాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

బీఆర్ఎస్ పార్టీలో శనివారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి సమక్షంలో చేరారు. మండలంలోని పెద్ద మంగ్యా తండాకు చెందిన సోమన్ని వీరన్న, వెంకన్న భోగ్య తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు, చీకటాయపాలెంకు చెందిన కాంగ్రెస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు ఆలకుంట్ల సైదులు, వడ్డెర సంఘం ముఖ్య నాయకులు ఆలకుంట్ల మధు, శివరాత్రి సందీప్, మైనార్టీ సంఘం ముఖ్య నాయకులు షేక్ పాషా, పెద్ద వంగర మండలం, బొత్తుల తండా యూత్ అధ్యక్షులు పి.మోహన్ ఆధ్వర్యంలో 20 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

విజయ భేరిని విజయవంతం చేయండి

కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు రాధా

నవతెలంగాణ-నెల్లికుదురు



కాంగ్రెస్ పార్టీ నేడు తుక్కుగూడ రాజీవ్ ప్రాంగణంలో నిర్వహించే విజయభేరిని పార్టీ కార్యకర్తలు తెలంగాణ ప్రజానీకం పాల్గొని విజయవంతంచేయాలని కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధా అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో శనివారం సమావేశం నిర్వహించి మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు ప్రజానీకం ఆగమగుతుంటే ఆత్మ బలిదానాలు చేసుకున్న క్రమంలో భారత తల్లి తెలంగాణ తల్లి ఆత్మ బలిదానాలు మీరు ఆపండి తెలంగాణ ఇస్తానని చెప్పి వెంటనే తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవడం కోసమే ఈ విజయభేరి సభకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు తూళ్ళ ప్రణయ్, మండల మైనార్టీ అధ్యక్షురాలు రేష్మ మౌలానా, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సాగు పూర్ణచందర్, ఓబిసి మండల అధ్యక్షుడు వారిపల్లి పూర్ణచందర్, హెచ్ మల్లేష్ ,తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయాలని టిపిసిసి మాజీ సభ్యులు ముత్తినేని సోమేశ్వరరావు అన్నారు. శనివారంస్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నో దశాబ్దాలుగా రాని తెలంగాణను సోనియాగాంధీ ఒక్క మాటతో ఇచ్చిందన్నారు. ఈనెల 17న జరిగే విజయభేరి సభను పార్టీలకు అతీతంగా విద్యార్థులు,వ్యాపారులు, ప్రజలు, మద్దతు తెలిపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు కోటగిరి సుదర్శన్, పత్తేపురం సర్పంచ్ గూడెల్లి సోమలక్ష్మి వెంకన్న, వెలికట్ట గ్రామ శాఖ అధ్యక్షులు దేవేందర్ రాజు,వార్డు సభ్యులు పబ్బాల రాము ఓబీసీ జిల్లా కార్యదర్శి నల్లమాస సమ్మయ్య గౌడ్, ఓ బి సి మండల అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బచ్చలి లక్ష్మణ్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు రాంపల్లి రవి, వెలికట్ట గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షులు ఎద్దు కొమురెల్లి, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ము సోమన్న, యూత్ అధ్యక్షులు వీరమనేని రమేష్, కానాపురం గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి మై పాషా, నాయకులు మాచర్ల సత్తయ్య, రామచంద్రు, సతీష్, జూకంటి వెంకన్న, రాజకుమార్, ఎస్.కె రాజబెల్లీ, పవన్, అశోక్ మహేష్,సురేందర్, అఖిల్, పాండియా నాయక్, రంగయ్య, అబ్బాస్ పాల్గొన్నారు.

గార్ల : తుక్కుగూడ కాంగ్రెస్ విజయభేరి మహాసభకు వేలాదిగా ప్రజలు తరలి సభను జయప్రదం చేయాలని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు భూక్య దళ్‌సింగ్ నాయక్ కోరారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి పార్టీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీలు ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను మాటలతో మభ్య పెడుతూ కాలం వెళ్ళదీశారని రానున్న ఎన్నికలలో వారిని ఇంటికి సాగనంపేందుకు దేశ, రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు చీమల వెంకటేశ్వర్లు, ఎంఏ జలీల్, ముల్కనూరు ఎంపిటిసి మాలోత్ వెంకట్ లాల్, మండల నాయకులు టి.కృష్ణ గౌడ్, శంషాద్ బేగం, వై.రవి, రాము, జెన్నయ్య తదితరులు ఉన్నారు.



ముఖ్తార్ పాష 3వ వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బయ్యారం

టైల్స్ వర్కర్స్ ఫెడరేషన్(ఐఎఫ్‌టియు) ఆధ్వర్యంలో ఈ నేల 24న ముకుందాపురంలో జరుగు ఎస్కే. ముఖ్తార్ పాష 3వ వర్ధంతి సభ గోడ పోస్టర్లు శనివారం మండలంలోని పూర్ణాటైల్స్ ఫ్యాక్టరీలో ఆవిష్కరించారు. అనంతరం సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ మాట్లాడుతూ ముఖ్తార్ పాష కరోనా మహమ్మారి బారిన పడి 2020 సెప్టెంబర్ 24న మరణించాడని తెలిపారు. మారుమూల గ్రామం గుండాలలో జన్మించి తను చదువుకుంటున్న కాలంలో విద్యార్థుల సమస్యల పై పిడిఎస్‌యు నాయకుడిగా అనేక పోరాటాలు చేశాడన్నారు. ఇల్లందులో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రజా ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నాడని, ఈ క్రమంలోనే పార్టీ ఆదేశం మేరకు తన చదువును మధ్యలోనే ఆపేసి ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలలోని పెంకు పరిశ్రమల్లో యూనియన్ స్థాపించి పెంకు కార్మికుల హక్కుల కోసం ఎంతో శ్రమించి అనేక కార్మిక పోరాటాలు చేసిన నాయకుడు పాష అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు జె.సీతారామయ్య ఎస్కే. మదార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.రాంసింగ్, నాయకులు లింగ్యా, ఆదినారాయణ, యాకూబ్ పాష తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోకు జీపీ కార్మికుల సమ్మె నోటీస్

నవతెలంగాణ-గూడూరు

గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చనందున అక్టోబర్ 2న సమ్మెలోకి వెళ్తున్నట్లు మండలంలోని వివిధ గ్రామాల జీపీ కార్మికులు శనివారం ఇంచార్జి ఎంపీడీవో కరణ్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు బండ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ మన కార్మికుల సమస్యల పై గతంలో 34 రోజుల సమ్మె చేసి మంత్రి దయాకర్ ఇచ్చిన హామీ నేటికీ నెరవేరలేదు మాట తప్పిన ప్రభుత్వం దిగి వచ్చేంత వరకు సమ్మెను ఉధృతం చేస్తామని కార్మికులు ఐక్యతతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల ఉప అధ్యక్షులు బత్తుల వెంకన్న, ప్రధానకార్యదర్శి ఎండీ మోయినొద్దిన్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విజయభేరి సభను విజయవంతం చేయాలి

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్

నవతెలంగాణ-పెద్దవంగర

నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తుక్కుగూడలో నిర్వహించ తలపెట్టిన 'విజయభేరి బహిరంగ సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ తోనే తెలంగాణకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లభించాయని అన్నారు. విజయభేరి సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రంగ మురళి గౌడ్, చిన్నవంగర ఎంపీటీసీ మెట్టు సౌజన్య నగేష్, పట్టణ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, సీనియర్ నాయకులు తో టకూరి శ్రీనివాస్, రెడ్డికుంట తండా సర్పంచ్ జగ్గా నాయక్, బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్, ఓరుగంటి సతీష్, కిసాన్ సెల్ అధ్యక్షుడు కాలేరు కరుణాకర్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు స్వామి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గద్దల ఉప్పలయ్య, దంతాలపల్లి రవి, బండారి వెంకన్న, వేణు, ఆవుల మహేష్, పబ్బతి సంతోష్, తాటిపాముల సంపత్, శ్రీనాథ్, శ్రీరామ్ సాంబి, వినోద్, ముత్తినేని సోమన్న, పంతులు నాయక్, ఉప్పలయ్య, భాస్కర్, రామ్ చరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

మండపాలకు అనుమతి తప్పనిసరి : ఎస్సై రాజు

గణపతి మండపాల నిర్వాహకులు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై రాజు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. మండపాలలో అగ్ని ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాత్రివేళ మండపాల వద్ద నిర్వాహకులలో కనీసం ముగ్గురు ఉండాలని సూచించారు. మండపం నిర్వహణకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని సంబంధిత పత్రాన్ని పోలీస్ స్టేషన్‌లో అందజేయాలని కోరారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-దంతాలపల్లి

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి చైతన్య అన్నారు శనివారం మండలకేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై హెల్త్ క్యాంపు నిర్వహించి 72 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు వైద్యాధికారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దగ్గు, జలుబు సుస్తీగా ఉన్నప్పుడు వెంటనే వైద్యశాలకు వచ్చి చికిత్స చేయించుకోవాలన్నారు. నాణ్యమైన వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి చైతన్య, సిహెచ్‌ఓ బాలాజీ నాయక్, విద్యార్థులు ఉన్నారు.

వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

గూడూరు : ప్రశాంతత వాతావరణంలో వినాయక ఉత్సవాల నిర్వహించాలని గూడూరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పనిధర్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో వివిధ గ్రామాలలో నిర్వహించే వినాయక ఉత్సవ ఉత్సవ కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. ఆయా గ్రామాలలో నిర్వహించే వినాయక మండపాల్లో తప్పనిసరిగా పోలీస్‌వెబ్సైట్లో అనుమతులు తీసుకోవాలని సూచించారు.

రోడ్డు ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ మేనల్లుని కుమారుడైన లూనావత్ రఘు అతని తల్లి చిన్ని, ఇద్దరు ద్విచక్ర వాహనం మీద వెళ్తుండగా శనివారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక సాయిబాబా గుడి వద్ద కారు ప్రమాదానికి గురైంది. ఈ కారణంగా బలమైన గాయాలతో ఉన్నక్షతగాత్రులను 108 ద్వారా మహబూబాబాద్ జనరల్ హాస్పిటల్‌లో చేరించారు. విషయం తెలుసుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ హాస్పటల్లో వారిని పరామర్శించి డాక్టర్లతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో లునావత్ తాండ సర్పంచ్ వీరమల్లు, బీఆర్ఎస్ నాయకులు అయుబ్ పాషా, తదితరులు ఉన్నారు.

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-దంతాలపల్లి

మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో వ్యక్తి అదృశ్యమైనట్లు కుటుంబీకులు చల్ల కొమురెల్లి శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన చల్ల శ్రీశైలం (47) గ్రామంలోనే వ్యవసాయ పనిచేసి నివాసం ఉంటున్నాడు. ఎవరికి తెలియకుండా ఎటో వెళ్లిపోవడంతో ఇతను ఆచూకీ తెలిసినవారు 9573375565 నెంబర్‌ను సంప్రదించాలని వారు కోరారు.

వితంతువుకు చేయూత



నవతెలంగాణ-పాలకుర్తి

నల్ల పరద వేసుకోని పూరి గుడిసెలో జీవనాన్ని కొనసాగిస్తున్న వితంతువుకు మహాత్మా హెల్పింగ్ హాండ్స్‌తో పాటు గ్రామస్తులు చేయూత నిచ్చారు. మండలంలోని వావిలాలగ్రామానికి చెందినచిప్పల సొమక్క తన మనవడితో కలిసి పూరి గుడిసెలో జీవనాన్ని కొనసాగిస్తుంది. పేద వితంతువును ఆదుకునేందుకు మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్, గ్రామస్తులు మరికొంత మంది యువకులు లక్ష 30 వేల వ్యయంతో ఇంటి నిర్మాణాన్ని చేపట్టారు. మహాత్మ హెల్పింగ్ హాండ్స్‌తో పాటు గ్రామస్తుల సహకారంతో నిర్మించిన ఇంటిని శనివారం వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు తక్కెళ్లపల్లి రవీందర్, మాజీ సైనిక వైద్యులు డాక్టర్ కల్నన్ బిక్షపతి, సర్పంచు గంట పద్మ భాస్కర్‌తో కలిసి గంట రవీందర్ ప్రారంభించారు. ఇంటి నిర్మాణం కోసం సహకరించిన దాతలను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలోఎంపీటీసీ నల్లపు మౌనిక అశోక్, ఉప సర్పంచ్ కోలా విజయ రాజు, దాతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వెంకిర్యాల కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ మండలంలోని వెంకిర్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖను ఎంపిటిసి కమ్మురాజుల సాలమ్మ-అంజయ్య ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు.గ్రామ శాఖ అధ్యక్షులుగా మాజీ ఎంపిటిసి కాల్నె అయిలయ్య, ఉపాధ్యక్షులుగా గద్ద స్వామి, ప్రధాన కార్యదర్శిగా తెలు వెంకటేశ్, ప్రచార కార్యదర్శిగా మెర్గు పెద్దులు, కోశాధికారిగా తాళ్ళపల్లి కర్నాకర్, యూత్ కమిటీ అధ్యక్షులుగా దుర్గం శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా దుర్గం శ్రీనివాస్, ప్రధాన కార్యరద్శిగా తాళ్ళపల్లి శ్యామ్, కోశాధికారిగా మద్దెల నరేట్, ప్రచార కార్యరద్శిగా గొల్లపల్లి సంజీవులు ఎన్నికయ్యారు.

అధ్యాపకుల సహకారంతో స్టేజీ నిర్మాణం

నవతెలంగాణ-జఫర్‌గఢ్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంట్రాక్ట్ అధ్యాపకులుగా పనిచేస్తున్న అధ్యాపకులకు రెగ్యులేషన్ అవ్వడంతో నూతన అధ్యాపకులు స్టేజ్ నిర్మాణానికి వారికి తోచిన సహాయం చేయడం జరిగింది. శనివారం స్థలదాత బజ్జూరి కృష్ణమూర్తి సహకారంతో కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయరాజు ఆధ్వర్యంలో స్టేజ్ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం స్టేజ్ నిర్మాణం చేయబడుతుందని తెలిపారు. స్టేజ్ నిర్మాణానికి సహకరించిన నూతన అధ్యాపకులకు, స్థలదాతకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మహేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ బిక్షపతి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కొడవటూర్ గ్రామానికి చెందిన గ్రామ రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ చాడగొండ నర్సిరెడ్డి తల్లి చాడగొండ లక్ష్మి ఈరోజు ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు తల్లి మృతికి ఆ కుటుంబానికి సంతాపం తెలియజేసి అనంతరం జరిగిన అంత్యక్రియలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పాడే మోశారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం బచ్చన్నపేట మండల అధ్యక్షులు కొడవటూరు గ్రామ సర్పంచ్ గంగం సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక డిప్యూటీ సీఎంను కలిసిన సింగపురం ఇందిర

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను శనివారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇంచార్జీ సింగపురం ఇందిరా మర్యాదపూర్వకంగా కలిశారు.

తెలంగాణలో గంగారం మండలానికి ఒక సువర్ణ అవకాశం : ఎంపీడీవో అపర్ణ

నవతెలంగాణ-గంగారం



మండల కేంద్రంలో శనివారం నాడు మండల ప్రజా తెలంగాణ జిల్లాలో పరిషత్ అధికారి అపర్ణ అధ్యక్షతన నీతి ఆయాగ్ కార్యక్రమంలో భాగంగా 39 అంశాల పై మండలంలోని వివిధ శాఖల అధికారులు మండలంలోని రైతు వేదిక కేంద్రంలో ఈ సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ గంగారం మండలం ఏజెన్సీ ప్రాంతం ఎక్కువగా బీపీ షుగర్ లో వ్యాధులతో, వివిధ సమస్యలపై బాధపడుతున్నారని ఆమె అన్నారు. అనంతరం ఐసిడిఎస్ నీలోఫర్ ఆజ్మీ మాట్లాడుతూ ఏజెన్సీలో ముఖ్యంగా విద్యా వైద్యం, మంచినీటి సౌకర్యం ముఖ్యంగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిహెచ్ వెంకటలక్ష్మి, ఇరుప సూరయ్య, ఇస్లావత్ బాలకృష్ణ, మద్యల సాంబయ్య పులుసు లక్ష్మి, వైఎస్ ఎంపీపీ సువర్ణ వీరభద్ర, కోఆప్షన్ సభ్యులు ఎస్ కే సయ్యద్ గంగారం మండలం బాలరాజు ఎంపీఓ సత్యనారాయణ, ఏపీవో హరికృష్ణ హార్టికల్చర్ ఆఫీసర్ విష్ణు, పిఆర్ఏ ఈ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోషణ మాసం వారోత్సవాలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని నారాయణపురం అంగన్వాడి కేంద్రంలో సెప్టెంబర్ మాసంలో నిర్వహించే పోషణమాసం పురస్కరించుకొని శనివారం పోషణ మాసం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పందుల లక్ష్మీపతిమాట్లాడుతూ..పోషకాహారం తీసుకోవడం వలన గర్భిణీ స్త్రీలు ఎంతో ఆరోగ్యంగా ఉంటారని, పుట్ట బోయే పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. పుట్టిన తర్వాత పిల్లలను ముర్రు పాలుపట్టించాలని,విటమిన్ కాలుష్యం రెండు మూడు నెలలలోద్రవపదార్థాలు ఇవ్వకూడదని,ఒక సంవత్సరం పాటు బాలఅమృతం తినిపించాలని,పాలు గుడ్లు మరియు సీజన్ బట్టి కూరగాయలు తీసుకోవాలని,తల్లితోపాటు పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా బలంగా దఢంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తాడూరి కవిత -ఉమేష్, హెచ్ ఏం నరేంద్ర కుమార్, టీచర్ స్వప్న,అంగన్వాడీ టీచర్లు తిరుణగరి వాణి, దొంతి జ్యోతి,బానోత్ సునీత,గుగులోత్ నీల,భానోత్ స్వప్న,ఆయా మిరియాల కవిత, ఆశవర్కర్ తాడూరి కనకలక్ష్మి, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ సేవ మీతో మేము సైతం విజయవంతం చేయండి : మున్సిపల్ కమిషనర్ సరస్వతి

నవతెలంగాణ-తొర్రూరు

స్వచ్ఛత భారత్ దివాస్ స్వచ్ఛత హైసేవ 2023 ఇండియన్ స్వచ్ఛత లీగ్ మరియు సఫాయిమిత్ర సురక్ష షివిర్ సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2 వరకు జరగనున్న కార్యక్రమంలో భాగంగా ఆదివారం (నేడు) 11 వార్డ్ చెరువు కట్ట వద్ద, అంగడి యందు, ఐదవ వార్డులో స్వచ్ఛత కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ సరస్వతి అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ తొర్రూరు పట్టణాన్ని స్వచ్ఛత వైపు నడిపించాలనే ఉద్దేశంతో పట్టణంలోని మురికి కాలువలు, ఓపెన్ ప్లాట్స్, పబ్లిక్ ఏరియాలలో చెత్త సేకరణ లో భాగంగా నేను సైతం మీతో పాటు ఉంటానని, మీరు సైతం నాతో పాటు ఉండి మన తొర్రూరు పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దాలని అందులో భాగంగా ఆదివారం ఉదయం 9 గంటలకు చెత్త సేకరణ, మానవహారం నిర్వహించబడుతుందని, దీనికి పెద్ద ఎత్తున తొర్రూరు పట్టణంలోని కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, పుర ప్రముఖులు, నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, యువకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

కార్యవర్గ సభ్యులు మండ రాజన్న

నవతెలంగాణ-బయ్యారం



తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని, బిజెపి టిఆర్ఎస్ పార్టీలకు సంబంధం లేదని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న అన్నారు. శనివారం తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల్లో భాగంగా నంబూరి మధు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టు నాయకత్వంలో సాగిన పోరాటాల మూలంగానే ప్రజలకు దోపిడి, పీడితనాల నుండి విముక్తి కలిగిందన్నారు. నిజాం పాలనలో భూములన్ని దొరలు, జాగిరిదారులు, జమీందారులు చేతులలో ఉన్నందున వారికి వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటం సాగిందని, లక్షలాది ఎకరాలను పేదలకు పంచడం జరిగిందన్నారు. సాయుధ పోరాటానికి ఎలాంటి సంబంధం లేని బిజెపి వాస్తవ చరిత్రను వక్రీకరిస్తుందని వారు విమర్శించారు. ఈ సమావేశంలో ఎన్ మోహన్, పెంటయ్య, నన్నేసాహెబ్, సిలార్, పురుషోత్తం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మానుకోట శ్రీ చైతన్యలో ముందస్తు గణపతి వేడుకలు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో గణపతి వేడుకలను ముందస్తుగా ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ దాసరి మధు తెలిపారు. బాల బాలికలు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయం ప్రతిబింబించేలా గణపతి వేడుకలను నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రత్యేక వేషధారణతో అలరించారు. ఈ సందర్భంగా దాసరి మధు మాట్లాడారు పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మట్టి విగ్రహాలను వినియోగించాలని సూచించారు. బాల బాలికలు వినాయక చవితి వేడుకలలో జలాశయాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

పర్యావరణ పరిరక్షణలో భాగంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కాలుష్య నియంత్రణ మండలి వారి సహకారంతో పట్టణంలోని నెహ్రూ సెంటర్ వద్ద నిర్వహించిన మట్టి గణపతి విగ్రహాలమున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్నేని వెంకన్న, ఉపేందర్ 32వ వార్డు కౌన్సిలర్ కర్పూరపు పద్మ, నాయకులు దౌలాగర్ శంకర్, కర్పూరపు గోపి, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈ సుభాష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ క్రాంతి, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలి

మున్సిపల్ కమిషనర్ సరస్వతి

నవతెలంగాణ-తొర్రూరు

విద్యార్థులు లక్ష్యసాధనకు చిత్తశుద్ధితో కషి చేయాలని మున్సిపల్ కమిషనర్ పుప్పాల సరస్వతి అన్నారు.శనివారం డివిజన్ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో ఒక ప్రైవేట్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో విద్యార్థులు సజనాత్మకత, నైపుణ్యం పెంపొందించుకోవాలిసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. చిన్నతనంలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకుంటూ, సమయపాలనతో ఇష్టంతో కష్టపడి చదవాలన్నారు.లక్ష్య సాధన పోరాటంలో విద్యార్థులు ఓటమిని సైతం గుణపాఠంగా నేర్చుకుని కష్టపడి చదవాలని సూచించారు. నేటి ఆధునిక కాలంలో చదువుల భారంతో విద్యార్థులు మానసిక సంఘర్షణ పడుతున్నారన్నారు. వాటి నుంచి విద్యార్థులు బయటకి వచ్చేలా టీచర్లు ప్రత్యేకంగా పర్సనాలిటీ పెంపొందించుకోవాలని అన్నారు. తక్కువ వ్యవధిలో ఉపాధిని ఆశించేవారు ఒకేషనల్ కోర్సులు ఎంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కట్ట స్వామి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : సర్పంచ్



నవతెలంగాణ-చిన్నగూడూరు

గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయం అని సర్పంచ్ బానోత్ శిరీష మంగీలాల్ అన్నారు. శనివారం మండలంలోని పగిడిపల్లి గ్రామంలో సీసీ రోడ్లను ప్రారంభించారు. ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పరుస్తూ ఆదర్శ గ్రామంగా చేయడమే లక్ష్యమన్నారు. గ్రామస్తులు కూడా అభివృద్ధికి సహకరించి భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాలమల్లు, వెంకన్న, యూత్ మండల అధ్యక్షుడు మురళి, వార్డు సభ్యులు సింధుజ శ్రీపాల్, హైమ, గ్రామస్తులు వెంకన్న యాకయ్య, బిక్షమయ్య, రవిచంద్ర యూత్ అధ్యక్షులు డానియల్, గ్రామ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కొత్త రోడ్డు నిర్మించాలని...
సీపీఐ రాస్తారోకో



నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా కేంద్రం నుండి తొర్రూరు సబ్ డివి జన్ వరకు ప్రధాన బీటీ రోడ్, కల్వర్టులు ధ్వంసం అయ్యాయనీ ప్రయాణికులకు, వాహన దారులకు ఇబ్బంది పడుతున్నారని వెంటనే కొత్త రోడ్ నిర్మించాలని శనివారం సీపీఐ అధ్వర్యంలో తొర్రూర్ రహదారి పై మానుకోటలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ ప్రధాన రహదారి, కల్వర్టులు ధ్వంసం అయ్యాయని ఎంపీ, ఎమ్మెల్యే, అధికారులు పట్టించకోవడం లేదన్నారు. అర కిలో మీటర్‌కు ఒక గుంత ఉండి ప్రధాన రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని, వెంటనే కొత్త రోడ్ నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పెరుగు కుమార్, చింత కుంట్ల వెంకన్న, కట్లోజు పాండు రంగ చారీ, వరిపెల్లి వెంకన్న, భైసా స్వామి, తూటీ వెంకట్ రెడ్డి,చిర్ర వెంకన్న, చిర్ర సత్యనారాయణ, గార అనిల్, సలీం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ గ్రామాలో యూనియన్ బ్యాంక్ పంట రుణాలు
యూనియన్ బ్యాంకు డిజీఎం పి.సత్యం



నవతెలంగాణ-గూడూరు

ఏజెన్సీ గ్రామాలలో పోడు పట్టాలకు యూనియన్ బ్యాంకు పంట రుణాలు అందిస్తుందని గిరిజన రైతులు సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ డీజీఎం సత్యం అన్నారు. శనివారం ఏజెన్సీ గ్రామాలైన మట్టేవాడ గ్రామంలో గిరిజన పోడురైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఉమ్మడి మట్టెవాడ గ్రామపంచాయతీ ఆధీనంలో గూడూరు యూనియన్ బ్యాంక్ అధికారులు పోడు రైతులకు లోన్ దరఖాస్తులు స్వీకరించారు. ఊట్ల, సరస్వతి నగర్, శ్రీ హనుమాన్ తండ, పరికల్ తండా, కొంగరగిద్ద నేలవంచ ఏజెన్సీ గిరిజన రైతుల నుండి 300 దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ వరంగల్ పి సత్యం పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గత నెలలో వచ్చినటువంటి పోడు పట్టాలకు రైతులు అందరూ యూనియన్ బ్యాంకు ద్వారా రుణాలు తీసుకోవచ్చు అన్నారు. రుణాలు సక్రమంగా చెల్లించినచో మీ యొక్క పురోభివృద్ధి పెరుగుతుందని మీ కుటుంబంలో మీ పిల్లల భవిష్యత్తుకు పిల్లల చదువు నిమిత్తం లోన్లు తీసుకువచ్చని అదేవిధంగా మహిళా సంఘాలకు లోన్లు ప్రతినెల సక్రమంగా చెల్లించిన ఒక సభ్యురాలికి పదివేల నుండి రెండు లక్షల వరకు గరిష్టంగా రుణాలు తీసుకోవచ్చని సూచించారు. ఏజెన్సీ గ్రామం మట్టవాడ గ్రామానికి విచ్చేసిన సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు డీజీఎంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ బన్సీలాల్, జడ్పీ కోఆప్షన్ నెంబర్ ఎండి కాసిం, మట్టేవాడ సర్పంచ్ ఈసం సంధ్య సూర్యనారాయణ, ఉట్ల సర్పంచి రాజు, శ్రీ హనుమాన్ తండా సర్పంచ్ జ్యోతి, సొసైటీ డైరెక్టర్ యాకుబ్ పాషా బ్యాంకు సిబ్బంది, సాగర్, నవీన్ కుమార్, నరసయ్య, లక్ష్మణ్, రాములు పాల్గొన్నారు.

కేవీపీఎస్ కృషితోనే నూతన పీహెచ్‌సీ

నవతెలంగాణ-నర్సింహులపేట

కేవీపీఎస్ కృషితోనే నూతన పిహెచ్‌సి ఏర్పాటైందని కేవీపీఎస్ మండల అధ్యక్షుడు కురంది సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకుబ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక విలేకర్లతో మాట్లాడారు. కుల ,ప్రజా, సంఘాల కృషితోనే మండలంలో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన పిహెచ్సిలను ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. గతంలో జిల్లా కలెక్టర్, పిహెచ్సి డాక్టర్‌లకు వినతి పత్రం ఇచ్చి పలు సమస్యలపై, అనేక పోరాటాల ఫలితమే పిహెచ్సి ఏర్పాటుకు కృషి చేసినందుకు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే దళిత బంధు, గృహలక్ష్మి పథకాలు పేద ప్రజలకు అందజేయాలని అధికారులను ప్రజాప్రతినిధులను కోరారు.

జీపీ కార్మికుల వినతి

నవతెలంగాణ-గార్ల

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో పారిశుద్ధ్య పనులలో విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు బండ్ల అప్పిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గతంలో 34 రోజుల పాటు చేపట్టిన సమ్మె డిమాండ్‌లను పరిష్కరించాలని జెఎసి పిలుపులో భాగంగా శనివారం ఎంపివో రజనికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి తక్కువ వేతనంతో గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న కార్మికులను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారికి కనీస వేతనాన్ని అమలుచేసి ఉద్యోగ భద్రత కల్పించి, ప్రమాద భీమా, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో సమ్మె చేస్తున్న కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు పిడమర్తి దాసు, నాయకులు వీరస్వామి, సైదులు, రమేష్, రాజు, ప్రవీణ్, వీరన్న, నరేష్ తదితరులు ఉన్నారు.

ఆశ్రమ పాఠశాల తనిఖీ



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బాలుర ,బాలికల ఆశ్రమ పాఠశాలలను ఏటూర్ నాగారం ఐటీడీఏ పీవో అంకిత్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలోని వంటగదిలను, స్టోర్ రూమ్స్, పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల సంఖ్య ఆహారం అందిస్తున్న మెనూ వివరాలు, మినరల్ వాటర్ ప్లాంట్,ఉపాధ్యాయుల రిజిస్టర్ పట్టిక, కంప్యూటర్ గదులను క్షుణ్ణంగా పరిశీలించారు తదుపరి వార్డెన్‌లకు పలు సూచనలు చేశారు. 10వ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉత్తమ ఫలితాలు అందించి ఆశ్రమం పాఠశాలలకు పేరు తీసుకురావాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని ఏఎన్ఎంలకు ఆదేశించారు పిఓ వెంట ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు ఉన్నారు.

తండాలకు వచ్చే నాయకులను తరిమికొట్టండి
మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఎస్టీల వర్గీకరణ చిచ్చుకు కుట్ర పన్నుతున్న కాంగ్రెస్‌ను తిప్పి కొట్టారని తండాలకు వచ్చి ఆ పార్టీ నాయకులను తరిమి కొట్టి గిరిజనుల అస్తిత్వాన్ని నిలుపుకోవాలని అన్నారు. శనివారం మండలంలో తండా బాటలో ఆయా తండాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. మండలంలోని గుడిబండ తండా, భోజ్యా తండా, పెద్ద మంగ్యా తండా, భీక్యా తండా, కొమ్మనపల్లి తండా, సోమారపుకుంట తండా తండాలలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రికి తండావాసులు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. కష్టాల్లో సుఖాల్లో మీతో నేను ఉన్నాను. ఎప్పుడూ ముఖం తెలియని వాళ్ళు మీ దగ్గరకు వస్తున్నారు. ఈ ఎన్నికలు అయిపోతే వారు వెళ్ళిపోతారని ఆయన అన్నారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం కేసీఆర్‌కి అండగా నిలవాల్సిన అవసరం ఉందని గిరిజనులకు మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళ పెళ్ల శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాదరావు, కిషోర్ రెడ్డి, లింగాల వెంకట్ నారాయణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు సీతారాములు, నలమాస ప్రమోద్, లకావత్, శోభన యాకోబు నాయక్, కాలు నాయక్, జాటోత శారద రమేష్ నాయక్, పాడియా రమేష్, భానోత్ యాకమ్మ కిషన్ నాయక్ తండాల ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపనకు స్థలం కేటాయించండి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణ కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య కోరారు. ఈ మేరకు శనివారం తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దుగ్గి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కొండూరు శశాంకకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన యోధురాలు కాబట్టి మన తొర్రూరు ప్రాంతంలో ఐలమ్మ విగ్రహం నెలకొల్పడానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక సంఘాలు అన్ని ముందుకు వస్తున్నాయని అన్నారు. తొర్రూరులోని విశ్రాంతి భవనం ప్రాంతంలో గాని లేదా ప్రభుత్వ జూనియర్ కాలేజీ వద్ద డివైడర్ పై ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయించాలని వారు కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వరిపల్లి పూర్ణ, జిల్లా సహాయ కార్యదర్శి పొడగంటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సమ్మె పై ప్రభుత్వం విధానం మారాలి









నవతెలంగాణ-మహబూబాబాద్

అంగన్వాడీ జాయింట్ యాక్షన్ కమిటీ (సీఐటీయు) ఆధ్వర్యంలో శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుండి మహబూబాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీ తీసి, ఎమ్మెల్యే ఇంటి ముందు నిరసన చేశారు. అనంతరం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రేషపల్లి నవీన్, అంగన్వాడీ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకురాలు స్నేహ బిందు, ఎల్లారీశ్వరి మాట్లాడుతూ అంగన్వాడీ సమ్మె పై ప్రభుత్వం స్పందించి, సమ్మెలో ఉన్న సంఘాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ మీ సమస్యలు రాష్ట్ర మంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తానని, మీ సమస్యలు పరిష్కరం కోసం నా వంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరికుంట్ల నాగన్న, ఏఐటియుసి వెలుగు శ్రావణ్, హర్ష, వికాస్ పాల్, అంగన్వాడి జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా నాయకులు చిర్రా లక్ష్మీనర్సమ్మ, పగిడిపాల తిరుపతమ్మ, మంగ, హైమావతి, వీరలక్ష్మి, అనిత, కవిత, సౌమ్య, ఆండాలు, మరియా, జ్యోతి, శివకుమారి, భారతమ్మ, గీత, అంగన్వాడీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు : అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డోర్నకల్ నియోజకవర్గ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ శనివారం ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ స్వగృహంలో కలిసి వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని, సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంపూర్ణ, సరోజా, సులోచన, రమాదేవి, లలిత పాల్గొన్నారు.

పెద్దవంగర : రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు గత ఆరు రోజులుగా సమ్మె చేపడుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కొనసాగిస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్‌తో కలిసి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన స్వంత ఖర్చులతో అంగన్వాడీ ఉద్యోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు, నాయకులు రంగు మురళి, దాసరి శ్రీనివాస్, ఓరుగంటి సతీష్, కరుణాకర్, గద్దల స్వామి, గద్దల ఉప్పలయ్య, సాంబా, వెంకన్న, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, అంగన్వాడీ టీచర్స్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పసుల స్వరూప, నాయకులు మంజుల, ఝాన్సీ, యాకలక్ష్మి, రేణుక, మమత తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : అంగన్వాడీ సమ్మె పై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, సమ్మెలో ఉన్న సంఘాలతో చర్చలు జరిపి, సమస్యలు పరిస్కారం చేసి సమ్మె విరమణకు చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తొర్రూరు ప్రాజెక్టు సెక్టార్ అధ్యక్షురాలు గండి శైలజలు అన్నారు. శనివారం అంగన్వాడీల నిరవధిక సమ్మె ఆరవ రోజు సందర్భంగా అంగన్వాడీలు భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు.మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తొర్రూరు డివిజన్ కేంద్రానికి వస్తున్న సందర్భంలో అంగన్వాడీలను అరెస్టు చేయడం ప్రజాస్వామికమన్నారు. సమ్మె చేస్తున్న అంగన్వాడీలు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు వినతి పత్రం అందజేద్దామని మంత్రి దగ్గరకు వెళుతుంటే వెళ్ళనీయకుండా అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. మంత్రి స్థానిక విశ్రాంతి భవనం నుండి బయటికి వెళ్లేటప్పుడు సమ్మెలో ఉన్న అంగన్వాడీలను భయభ్రాంతులకు గురి చేస్తూ ముఖ్యమంత్రి మీపై కోపంగా ఉన్నాడు సమ్మె విరమించి విధుల్లోకి వెళ్లకపోతే మీ ఉద్యోగాలు ఊడిపోయే అవకాశం ఉందని స్వయానా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బెదిరించడం ఏమిటని విమర్శించారు. సమ్మెలో ఉన్న అంగన్వాడీలను బెదిరిస్తే ఊరుకునేది లేదని అన్నారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తొర్రూరు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్, అంగన్వాడి వర్కర్స్ అండ్ యూనియన్ నాయకులు సుకన్య, మంజుల, ఝాన్సీ, సరళ, లలిత, సాంబలక్ష్మి, పద్మారాణి ప్రమీల మనోధర సైదాబీ సురేఖ సంధ్యా రాణి, రాజేశ్వరి, యాకలక్ష్మీ, రేణుక, రామ నర్సమ్మ, అంగన్వాడీలు ఆయాలు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టొద్దు..
ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యా నాయక్

మరిపెడ : అంగన్వాడి ఉద్యోగులు సమ్మెలో ఉండగా గ్రామపంచాయతీ సిబ్బంది అంగన్వాడి కేంద్రాలలో తాళాలు ఎందుకు పగలగొడుతున్నారని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆరో రోజు సమ్మెలో భాగంగా రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఎమ్మెల్యే నివాసంలో అంగన్వాడి ఉద్యోగులు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు అందించారు. మేము సమ్మెలో ఉండగా అంగన్‌వాడి కేంద్రాలపై పంచాయతీరాజ్ ఉద్యోగులు దౌర్జన్యంగా తాళాలు పగలగొడుతున్నారని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రెడ్యానాయక్ అధికారులపై మండిపడ్డారు. ఈ మేరకు మరిపెడ ఎంపీడీవో ధనసింగ్‌తో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడుతూ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ప్రభుత్వానికి ముందుగానే నోటీసులు ఇచ్చి చట్ట ప్రకారంగానే అంగన్వాడి ఉద్యోగులు పోరాడుతున్నారని వారిని ఇబ్బందులకు గురి చేయవద్దని మండల అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు దుండి వీరన్న, అంగన్వాడి టీచర్లు అండ్ హెల్పర్స్ యూనియన్ మహబూబాద్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, మరిపెడ మండల అధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి లక్ష్మి, కోశాధికారి నీల, చిన్నగుడూరు అధ్యక్షురాలు సులోచన, కార్యదర్శి జ్యోతి, కోశాధికారి వెంకటరత్నం, దంతాలపల్లి అధ్యక్షురాలు రామ, కార్యదర్శి మంగమ్మ, కోశాధికారి మంజుల, నర్సింహులపేట మండల అధ్యక్షురాలు లలిత, కార్యదర్శి సరిత, కోశాధికారి కవిత, పుష్ప, ఉమా, రేణుక, రాములమ్మ తదితరులు ఉన్నారు.

దంతాలపల్లి : అంగన్వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అంగన్వాడీ లు చేస్తున్న శనివారం 6వ రోజుకు చేరుకుంది.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే డియస్ రెడ్యానాయక్ వినతి పత్రం అందజేశారు.ఇకనైనా ప్రభుత్వం అధికారులు స్పందించి మా సస్యాలను పరిష్కరించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.

గార్ల : అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరిస్తుందని కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ నాయకులు చీమల వెంకటేశ్వర్లు ధ్వజమెత్తారు. ఈ సమ్మెకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రోడ్డు మీదకు వచ్చి సమ్మె చేస్తున్న సిఎం కేసీఆర్ పట్టించుకోకపోవడం శోచనీయం అన్నారు. తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని లేని యెడల రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ఏర్పాటు చేయబోయే ప్రభుత్వ హయంలో తప్పకుండా అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని హమి ఇచ్చారు. సంఘీభావం తెలిపిన వారిలో సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు భూక్య దళ్ సింగ్ నాయక్,ఎంఎ జలీల్, ముల్కనూరు ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్, మండల నాయకులు టి.కృష్ణ గౌడ్, షంషాద్ బేగం, వై.రవి, వినోద, రాము ఉన్నారు.

ఏఐటీయూసీ, వ్యకాసల సంఘీభావం

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్వర్యంలో నెహ్రూ సెంటర్‌లో జరుగుతున్న నిరవధిక సమ్మెకు శనివారం ఎఐటియుసి నాయకులు, వ్య.కా.స నాయకులు సంఘీభావం తెలిపి మాట్లాడారు. సంఘీభావం తెలిపిన వారిలో అయా సంఘాల మండల కార్యదర్శులు దూపాటి జనార్ధన్, వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, జె.వెంకన్న, నాగయ్య తదితరులు ఉన్నారు.

సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే : సీపీఎం





నవతెలంగాణ-మహబూబాబాద్

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సుంకర వీరయ్య పిలుపు నిచ్చారు. శనివారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సాయుధ వార్షికోత్సవ సభ సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య అధ్యక్షతన విఆర్ఎన్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సభకు వీరయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య నాయకత్వంలో జరిగిన ఈ పోరాటం ద్వారా 10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు. ఈ చరిత్రను వక్రీకరిస్తూ బీజేపీ ఆర్ఎస్ఎస్ భూస్వామ్య వ్యతిరేక రైతాంగ పోరాటం కాదు హిందూ ముస్లిం పోరాటం అనడం సిగ్గుచేటన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వం భారత దేశం సమైక్యతతో ఉండాలి అంటున్నాడు. మతాల మధ్య చిచ్చుపెట్టే బిజెపి ఎజెండానే కెసిఆర్ అమలు చేస్తున్నాడని విమర్శించారు. దళితులకు ఇవ్వాల్సిన దళిత బంధు బీఆర్ఎస్ బంధుగా మారిందన్నారు. నిరుపేదలు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని నివసిస్తుంటే అండగా ఉండవలసిన స్థానిక ఎమ్మెల్యే రియల్ ఎస్టేట్ దళారులకు అండగా నిలబడి మహిళలనీ చూడకుండా కేసులు పెట్టించి జైళ్లకు పంపుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, కుర్ర మహేష్, దుడ్డేల రామ్మూర్తి, పట్టణ కమిటీ సభ్యులు అల్లి శ్రీనివాస్ రెడ్డి, చీపిరి యాకయ్య, రావుల రాజు, కుమ్మరికుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్, యమగాని వెంకన్న, మహిళా సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సుర్ణపు సావిత్రి, చాగంటి భాగ్యమ్మ, ఎర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ : 1948 సెప్టెంబర్ 17న వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం విజయోత్సవ సభగా కమ్యూనిస్టులు జరుపుకుంటున్న సందర్భంలో ఆ పోరాటానికి సంబంధంలేని బీజేపీ, బీఆర్‌యస్ పార్టీలు విలీనమా.. విద్రోహమా.. అంటూ గందరగోళం సృష్టిస్తున్నారని సీపీఎం సీనియర్ నేత నందిపాటి వెంకన్న అన్నారు. శనివారం మండలంలోని అబ్బాయి పాలెం గ్రామ సీపీఎం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 75 వార్షికోత్సవం నిర్వహించారు. భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం కులం మతం ప్రాంతం తేడా లేకుండా సాగిన వీరోచిత పోరాటానికి పుచ్చలపల్లి సుందరయ్య, రావినారాయణ రెడ్డి, భీమిరెడ్డి నరసింహారెడ్డి కమ్యూనిస్టు నాయకులు నాయకత్వం వహించారని తెలిపారు.ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ దొడ్డి కొమరయ్య, బందగి, షోయబుల్లాఖాన్, పోరాటాలు అండగా నిలిచినందుకు నైజాం సర్కార్ తొత్తులుగా ఉన్న విసునూరు రామచంద్రారెడ్డి గుండాల చేతిలో బలయ్యారని తెలిపారు. అలాంటి ఘన చరిత్రను మసిపూసి మారేడు కాయ చేసేందుకు మతతత్వ బీజెపి పాల్పడుతుందని, దానికి బీఆర్ఎస్ వంత పాడుతున్నరని విమర్శించారు. ఈ పోరాట వారసత్వానికి కమ్యూనిస్టుల ప్రాణ త్యాగాలే నిదర్శనాలుగానిలిచాయన్నారు. అందుకోసం వారిచ్చిన పోరాట స్ఫూర్తితో గ్రామాలలో సంఘటితంగా ఉండి బీజెపి, బీఆర్ఎస్ తోడుదొంగల ఆర్థిక విధానాలను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు ఎర్ర వెంకన్న, జినక సైదులు, జినక జామూర్తి, మాధవి, ఉప్పలమ్మ, వెంకన్న, రామ్మూర్తి, వివిధ కార్మిక సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో...

మరిపెడ మండలంలోని చిల్లంచర్ల, బాబోజి గూడెం గ్రామలలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వారోత్సవ సభలు సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సభలకు సిఐటియు జిల్లా నాయకులు కొండ ఉప్పలయ్య పాల్గొని మాట్లాడారు కార్మికులు ఐక్యతతో హక్కులు సాధించుకోవడానికి ఆనాటి పోరాటాలని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పసుపులేటి యాదగిరి, దూడపాక ఉపేందర్, వెంకట్రాములు, ఉప్పలయ్య, రాములు శ్రీనివాస్, బాబాజీ గూడెంలో మిడతపల్లి ఎల్లయ్య, కర్ణాకర్, చంద్రు, వీరన్న, వెంకన్న, నవీన్ తదితరులు ఉన్నారు.

కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్రంలోని కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కల్లుగీత కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు అనపురం రవి గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'హలో గీతన్న ఛలో హైదరాబాద్ మహాధర్నా' పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలు ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. ఈనెల 22న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నాకు కల్లుగీత కార్మికులు భారీఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కమిటీ సభ్యులు దొమ్మటి సోమయ్య, మండల కార్యదర్శి కొయ్యేడ యాకయ్య అనపురం సోమింద్రి, బొమ్మెర వెంకన్న, రాచకొండ వెంకన్న, పొడిశెట్టి అంజయ్య, మొగులగాని హరీష్, సుధగాని యాకయ్య, మద్దెల గురువయ్య, అనపురం యాకయ్య, రాయిపెల్లి యాకయ్య,అనపురం చంద్రమౌళి, తునకల యాకయ్య, మంచినీళ్ల మల్లయ్య, కమలాకర్, బొమ్మెర శ్రీను, అర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

నర్సింహులపేట : కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నర్సింహులపేట మండల కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు డోనికెన రామన్న గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో మహాధర్నా గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గండి దామోదర్, గాడిపల్లి రవి,బింగి విక్రమ్, రాంపల్లి రమేష్, డోనికేన జంపన్న, గుజి వీరస్వామి, డోనికెన సోమన్న, లక్ష్మణ్, బోలాగాని రాంబాబు, గుండగాని లక్ష్మణ్, డోనికేన విజయ్, గండి మనోజ్ పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా ట్రస్టు సేవా కార్యక్రమాలు



నవతెలంగాణ-తొర్రూరు

రాజకీయాలకు అతీతంగా పలువురు స్నేహితుల సహకారంతో విశేషంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు. తొర్రూర్‌లోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో పలువురికి ఉచిత లెర్నింగ్ డ్రై వింగ్ లైసెన్సులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, ఉషా దయాకర్ రావు నేతృత్వంలో నిర్వహిస్తున్న ఎర్రబెల్లి ట్రస్టు ద్వారా ప్రజలకు సేవ చేయడంలో ఉన్న సంతృప్తి మరెందులోనూ లేదన్నారు. ప్రజా సేవలో ఉంటూనే ప్రజలకు అందుబాటులో ఉంటూనే వారి ఆదరాభిమానాలతో ఎమ్మెల్యేగా గెలుస్తూ ఇవాళ మంత్రిగా ఉన్నానని ఇదంతా ప్రజల ఆశీర్వాదమేనని తెలిపారు. ప్రజల ఆశీర్వాదాలు తనకి ఎప్పుడు ఉంటాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాలకు చెందిన డ్రైవింగ్ లైసెన్సులు పొందిన అభ్యర్థులు, సంబంధిత శాఖకు చెందిన అధికారులు, పలువురు ప్రజలు, పార్టీ ప్రముఖులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

ఎస్‌జిఎఫ్ఐ క్రీడల పోటీల ఎంపికలు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల స్థాయి, ఎస్‌జిఎఫ్ఐ పాఠశాల స్థాయి క్రీడల ఎంపిక పోటీలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పరపల్లి నందు ప్రారంభమయ్యాయి. అండర్14,అండర్17, కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, విభాగంలో నిర్వహించడం జరిగింది. వివిధ పాఠశాల నుండి 200 మంది బాల బాలికలు, ఈ పోటీలలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిఈబి సెక్రటరీ, ఎం విజయ సుశీల, జగన్మోహన్ రెడ్డి మండల నోడల్ ఆఫీసర్, క్రీడలను ప్రారంభించారు. ఈ క్రీడల్లో ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు కేసముద్రం జోనల్ స్థాయిలో పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జోనల్ సెక్రెటరీ పి.రామయ్య, పిడి జి.నాగయ్య, పిఈటిలు జి.శ్రీనివాస్, కొప్పుల శంకర్, బి.జ్యోతి, ఎండి నజీరుద్దీన్, శ్రీలత, ఉపేంద్ర, ఉపాధ్యాయులు. ఎం.రవీందర్, ఆర్.కోటేశ్వర్లు, ఆర్.ఏకాంబరం, శ్రీధర్, కిషన్, మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలు కాలుష్య నివారణకు పాటుపడాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

గణేష్ ఉత్సవాలు పర్యావరణాన్ని పరిరక్షిస్తూ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక పిలుపునిచ్చారు.శనివారం ఐడిఓసిలోని ఆవరణలో బీసీ సంక్షేమం, పొల్యూషన్ బోర్డుల సంయుక్త ఆధ్వర్యంలో గణేష్ మట్టి ప్రతిమల ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని జిల్లా అధికారులకు సిబ్బందికి స్వయం సహాయక సంఘ మహిళలకు ఉచితంగా గణేష్ మట్టి ప్రతిమలను అందజేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు కాలుష్యం నివారణకు కంకణ బద్ధులై పని చేయాలన్నారు గణేష్ ఉత్సవాలలో మట్టి ప్రతిమలానే వినియోగించాలని ప్రచారం చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి నరసింహస్వామి, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, వరంగల్ పొల్యూషన్ బోర్డు అధికారి సుభాష్, మార్కెటింగ్ అధికారి వెంకట్ రెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులనే వాడాలి

నరసింహుల పేట : మండలంలోని, పెద్దనాగారం పాఠశాలలో మట్టి వినాయకులనే వాడాలని, పెద్ద నాగారం పాఠశాలలో గణపతి నవరాత్రులు ఉత్సవాల సందర్భంగా మట్టి గణపతి విగ్రహాల వాడాలని పర్యావరణం కాపాడాలని మట్టి గణపతి విగ్రహాలు తయారు చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. రవి, బి.లచ్చు ఓ.ఝాన్సీ, భాగ్య లక్ష్మి,బి రాజు మల్లయ్య, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని రాములు తండ గ్రామ పంచాయతీ పరిధిలోని తేజావత్ స్వామి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడుకత్తి స్వామి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు యాకూబ్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు రసూల్, సొసైటీ వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్ రెడ్డి, రాములు తండ సర్పంచ్ గుగులోత్ సుగుణ లక్ష్మణ్, రాములు తండ మాజీ సర్పంచ్ గోదాసి వెంకన్న, పడమటి తండ సర్పంచ్ గుగులోత్ హుస్సేని బాలు నాయక్, మండల నాయకులు కన్నెబోయిన వెంకన్న, నూనావత్ శ్రీకాంత్, ఇనుముల శ్రీనులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నెట్‌బాల్‌లో వివేకవర్ధిని విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి మహబూబాబాద్ జిల్లాకు రెండవ స్థానం తీసుకువచ్చినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. నిర్మల్ జిల్లాలో జరిగిన 6వ రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలో జరగగా మహబూబాబాద్ జిల్లా తరఫున శ్రీ వివేకవర్ధిని విద్యార్థులు గద్దల వరుణ్, బూరుగుల ప్రభాస్,నారబోయిన సుమంత్, బానోత్ శ్రీరామ్‌లు పాల్గొని రాష్ట్రస్థాయిలో రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా యాకాంతం గౌడ్ విద్యార్థులను అభినందించారు. అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ విద్యా పరంగానే కాకుండా విద్యార్థులకు క్రీడలలో కూడా మంచి శిక్షణ ఇస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చే విధంగా విద్యార్థులను తయారు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీ డెక్క లక్ష్మణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతీ విద్యార్థి పాఠశాలకు హాజరు కావాలి

జిల్లా అకాడమిక్ అధికారి ఆజాద్ చంద్రశేఖర్

నవతెలంగాణ-గూడూరు

విద్యా సామర్థ్యాలు పెంపొందాలంటే ప్రతి విద్యార్థి పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కావాలని జిల్లా అకాడమిక్ అధికారి ఆజాద్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం గూడూరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాల అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులచే నిర్వహించే కార్యక్రమాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆజాద్ చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా బోధనలో భాగంగా ఉపాధ్యాయులు ఇస్తున్న ప్రతి పనిని ఎప్పటికప్పుడు పూర్తి చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులకు ఉన్నతి విద్యా శిక్షణలో భాగంగా విద్యార్థులకు ఆరో తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యాసామర్థ్యాలను పెంచే విధంగా విధులు నిర్వహించాలన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంతారావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

హెచ్‌పి బంకును ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-నరసింహులపేట

మండల కేంద్రంలో శనివారం కనకదుర్గ ఫిల్లింగ్ స్టేషన్‌ను స్థానిక ఎంపీపీ టేకుల సుశీల యాదగిరి రెడ్డి, స్థానిక సర్పంచ్ వేముల రజిత రామ్ రెడ్డి, హెచ్‌పీ బంకును ప్రారంభించారు.అనంతరం వారుమాట్లాడుతూ నర్సింహులపేట మండలానికి చెందిన పలు గ్రామాల రైతులు వ్యాపారులు వాహనదారులు పెట్రోల్, డీజిల్ కొరకై ఇతర ప్రాంతాలకు వెళ్లేవారని, మండల కేంద్రంలో ఫీలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం వల్ల ఎంత ఉపయోగకరంగా ఉంటుందని ప్రజలు అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దేవేందర్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు ఎండి కాజా మియా, ఉపసర్పంచ్ కర్ల నాగన్న, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండబత్తిని జగదీశ్వర్, పరిసర గ్రామాల ప్రజలు వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ క్లస్టర్ ఇన్చార్జిగా రాజేందర్

నవతెలంగాణ-నర్సింహులపేట

కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేస్తానని, గోపతండ ఉప సర్పంచ్ అజ్మీర రాజేందర్ నాయక్ అన్నారు. పెద్దనాగరం, వంతడుపుల కాంగ్రెస్ పార్టీ క్లస్టర్ ఇన్చార్జిగా నియామకం చేశారు. శనివారం పెద్ద నాగారం గ్రామంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత బంధు, గృహలక్ష్మి పథకంలో అధికార పార్టీ నాయకులకే ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గృహలక్ష్మి పథకం ప్రతి ఒక్కరికి వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 17న కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి ఆదరణ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

అన్నారం గ్రామంలో ధరణి సూపర్ స్పెషాలిటీ వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విచ్చేసిన గ్రామస్తులు. మెడికల్ క్యాంపులో ధరణి హాస్పిటల్ యొక్క వైద్య నిపుణులు ప్రత్యేకంగా విచ్చేసి జనరల్ హెల్త్ చెక్ అప్‌లు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.అత్యవసర చికిత్స కానీ ఎటువంటి ఆరోగ్య సమస్య ఉన్న మనకి అందుబాటులో మానుకోట ధరణి హాస్పిటల్‌లో అన్ని రకాల వైద్య సదుపాయలు ఉన్నాయని, పేదవాడికి అందుబాటులో వైద్యం ఉండాలనే ఉద్దేశంతోనే ఈ ఆసుపత్రి ని నిర్మించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధరణి హాస్పిటల్ సీఈఓ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చెన్నూరి దేవ్ రెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ సూర్య కుమారి, స్థానిక గ్రామస్తురాలు మానుకోట మున్సిపల్ 17వ వార్డ్ కౌన్సిలర్ యాళ్ల పుష్పలత రెడ్డి, సర్పంచ్ కదిరే స్రవంతి-ప్రకాష్, ఉప సర్పంచ్ వెంకటరత్నం, పీఏసీఎస్ డైరెక్టర్ సుధాకర్,వెంకన్న,కుమార్, యాకన్నా, స్థానిక వార్డ్ మెంబర్‌లు తాడ్ల పూసపల్లి నుండి రేషన్ డీలర్ గౌరె వెంకన్న, రాచర్ల వెంకన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడి సమస్యలను పరిష్కరించాలి

సీపీఎం మండల రైతు కూలీ సంఘం అధ్యక్షులు సోమిరెడ్డి

నవతెలంగాణ-నరసింహులపేట

అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సిపిఎం మండల రైతు కూలీ సంఘం అధ్యక్షులు సోమిరెడ్డి అన్నారు. మండల అంగన్‌వాడి ఉద్యోగులు శనివారం సంఘీభావం తెలుపుతూ అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 70వేలమంది అంగన్‌వాడి ఉద్యోగులుగా పని చేస్తున్నారని వీరంతా మహిళ ఉద్యోగులుగా ఉండి బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు ఉన్నారని పేర్కొన్నారు. గత 45 సంవత్సరాలుగా ఐసిడిఎస్‌లో పనిచేస్తూ పేద ప్రజలకు సేవలను అందిస్తున్నామని లేకలో ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీలకు వివిధ సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు.

మహిళా సంక్షేమం కోసమే ప్రభుత్వం కృషి

ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్ రావు



నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్రంలోని మహిళల సంక్షేమ కోసం కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇటీవల ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్పంచ్ వెనుకదాసుల లక్ష్మీ రామచంద్రయ్య శర్మ, ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్‌తో కలిసి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, మండల నాయకులు శ్రీరామ్ సుధీర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి, సీసీ సుధాకర్, ట్రైనర్లు కన్నె స్వప్న, అనూష, అనపురం రాణి, మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ జిల్లా ఇంచార్జ్‌గా తేజావత్ అభినాయక్

నవతెలంగాణ-మరిపెడ

బీఎస్పీ మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ్‌గా మరిపెడ మండలంలోని వాల్యా తండా గ్రామానికి చెందిన తేజావత్ అభినాయక్‌ను నియమించినట్లు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. తేజావత్ అభినాయక్ పార్టీ నిర్మాణంలో భాగంగా జిల్లా స్థాయిలో పార్టీ బలోపేతం కోసం చురుకుగా పనిచేస్తున్నందుకు బిఎస్పీ జిల్లా ఇంచార్జ్‌గా నియమించినట్లు తెలిపారు. నామీద నమ్మకంతో నాకు జిల్లా ఇంచార్జ్‌గా అవకాశం కల్పించిన బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, నా నియమానికి సహాయ, సహకారాలు అందించిన రాష్ట్ర, జిల్లా, డోర్నకల్ అసెంబ్లీ, మండలాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

బీఆర్ఎస్ పార్టీలో శనివారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి సమక్షంలో చేరారు. మండలంలోని పెద్ద మంగ్యా తండాకు చెందిన సోమన్ని వీరన్న, వెంకన్న భోగ్య తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు, చీకటాయపాలెంకు చెందిన కాంగ్రెస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు ఆలకుంట్ల సైదులు, వడ్డెర సంఘం ముఖ్య నాయకులు ఆలకుంట్ల మధు, శివరాత్రి సందీప్, మైనార్టీ సంఘం ముఖ్య నాయకులు షేక్ పాషా, పెద్ద వంగర మండలం, బొత్తుల తండా యూత్ అధ్యక్షులు పి.మోహన్ ఆధ్వర్యంలో 20 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

విజయ భేరిని విజయవంతం చేయండి

కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు రాధా



నవతెలంగాణ-నెల్లికుదురు

కాంగ్రెస్ పార్టీ నేడు తుక్కుగూడ రాజీవ్ ప్రాంగణంలో నిర్వహించే విజయ భేరిని పార్టీ కార్యకర్తలు తెలంగాణ ప్రజానీకం పాల్గొని విజయవంతంచేయాలని కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధా అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో శనివారం సమావేశం నిర్వహించి మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు ప్రజానీకం ఆగమగుతుంటే ఆత్మ బలిదానాలు చేసుకున్న క్రమంలో భారత తల్లి తెలంగాణ తల్లి ఆత్మ బలిదానాలు మీరు ఆపండి తెలంగాణ ఇస్తానని చెప్పి వెంటనే తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవడం కోసమే ఈ విజయభేరి సభకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు తూళ్ళ ప్రణయ్, మండల మైనార్టీ అధ్యక్షురాలు రేష్మ మౌలానా, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సాగు పూర్ణచందర్, ఓబీసి మండల అధ్యక్షుడు వారిపల్లి పూర్ణచందర్, హెచ్ మల్లేష్ ,తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయాలని టిపిసిసి మాజీ సభ్యులు ముత్తినేని సోమేశ్వరరావు అన్నారు. శనివారంస్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నో దశాబ్దాలుగా రాని తెలంగాణను సోనియాగాంధీ ఒక్క మాటతో ఇచ్చిందన్నారు. ఈనెల 17న జరిగే విజయభేరి సభను పార్టీలకు అతీతంగా విద్యార్థులు,వ్యాపారులు, ప్రజలు, మద్దతు తెలిపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు కోటగిరి సుదర్శన్, పత్తేపురం సర్పంచ్ గూడెల్లి సోమలక్ష్మి వెంకన్న, వెలికట్ట గ్రామ శాఖ అధ్యక్షులు దేవేందర్ రాజు,వార్డు సభ్యులు పబ్బాల రాము ఓబీసీ జిల్లా కార్యదర్శి నల్లమాస సమ్మయ్య గౌడ్, ఓ బి సి మండల అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బచ్చలి లక్ష్మణ్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు రాంపల్లి రవి, వెలికట్ట గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షులు ఎద్దు కొమురెల్లి, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ము సోమన్న, యూత్ అధ్యక్షులు వీరమనేని రమేష్, కానాపురం గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి మై పాషా, నాయకులు మాచర్ల సత్తయ్య, రామచంద్రు, సతీష్, జూకంటి వెంకన్న, రాజకుమార్, ఎస్.కె రాజబెల్లీ, పవన్, అశోక్ మహేష్,సురేందర్, అఖిల్, పాండియా నాయక్, రంగయ్య, అబ్బాస్ పాల్గొన్నారు.

గార్ల : తుక్కుగూడ కాంగ్రెస్ విజయభేరి మహాసభకు వేలాదిగా ప్రజలు తరలి సభను జయప్రదం చేయాలని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు భూక్య దళసింగ్ నాయక్ కోరారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి పార్టీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీలు ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను మాటలతో మభ్య పెడుతూ కాలం వెళ్ళదీశారని రానున్న ఎన్నికలలో వా రిని ఇంటికి సాగనంపేందుకు దేశ, రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు చీమల వెంకటేశ్వర్లు, ఎంఏ జలీల్, ముల్కనూరు ఎంపిటిసి మాలోత్ వెంకట్ లాల్, మండల నాయకులు టి.కృష్ణ గౌడ్, శంషాద్ బేగం, వై.రవి, రాము, జెన్నయ్య తదితరులు ఉన్నారు.



ముఖ్తార్ పాష 3వ వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బయ్యారం

టైల్స్ వర్కర్స్ ఫెడరేషన్(ఐఎఫ్‌టియు) ఆధ్వర్యంలో ఈ నేల 24న ముకుందాపురంలో జరుగు ఎక్కే. ముఖ్తార్ పాష 3వ వర్ధంతి సభ గోడ పోస్టర్లు శనివారం మండలంలోని పూర్ణాటైల్స్ ఫ్యాక్టరీలో ఆవిష్కరించారు. అనంతరం సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ మాట్లాడుతూ ముఖ్తార్ పాష కరోనా మహమ్మారి బారిన పడి 2020 సెప్టెంబర్ 24న మరణించాడని తెలిపారు. మారుమూల గ్రామం గుండాలలో జన్మించి తను చదువుకుంటున్న కాలంలో విద్యార్థుల సమస్యల పై పిడిఎస్‌యు నాయకుడిగా అనేక పోరాటాలు చేశాడన్నారు. ఇల్లందులో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రజా ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నాడని, ఈ క్రమంలోనే పార్టీ ఆదేశం మేరకు తన చదువును మధ్యలోనే ఆపేసి ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలలోని పెంకు పరిశ్రమల్లో యూనియన్ స్థాపించి పెంకు కార్మికుల హక్కుల కోసం ఎంతో శ్రమించి అనేక కార్మిక పోరాటాలు చేసిన నాయకుడు పాష అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు జె.సీతారామయ్య ఎక్కే. మదార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.రాంసింగ్, నాయకులు లింగ్యా, ఆదినారాయణ, యాకూబ్ పాష తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోకు జీపీ కార్మికుల సమ్మె నోటీస్

నవతెలంగాణ-గూడూరు

గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చనందున అక్టోబర్ 2న సమ్మెలోకి వెళ్తున్నట్లు మండలంలోని వివిధ గ్రామాల జీపీ కార్మికులు శనివారం ఇంచార్జి ఎంపీడీవో కరణ్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు బండ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ మన కార్మికుల సమస్యల పై గతంలో 34 రోజుల సమ్మె చేసి మంత్రి దయాకర్ ఇచ్చిన హామీ నేటికీ నెరవేరలేదు మాట తప్పిన ప్రభుత్వం దిగి వచ్చేంత వరకు సమ్మెను ఉధృతం చేస్తామని కార్మికులు ఐక్యతతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల ఉప అధ్యక్షులు బత్తుల వెంకన్న, ప్రధానకార్యదర్శి ఎండీ మోయినొద్దిన్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విజయభేరి సభను విజయవంతం చేయాలి

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్

నవతెలంగాణ-పెద్దవంగర

నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తుక్కుగూడలో నిర్వహించ తలపెట్టిన 'విజయభేరి బహిరంగ సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ తోనే తెలంగాణకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లభించాయని అన్నారు. విజయభేరి సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రంగ మురళి గౌడ్, చిన్నవంగర ఎంపీటీసీ మెట్టు సౌజన్య నగేష్, పట్టణ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, సీనియర్ నాయకులు తో టకూరి శ్రీనివాస్, రెడ్డికుంట తండా సర్పంచ్ జగ్గా నాయక్, బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్, ఓరుగంటి సతీష్, కిసాన్ సెల్ అధ్యక్షుడు కాలేరు కరుణాకర్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు స్వామి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గద్దల ఉప్పలయ్య, దంతాలపల్లి రవి, బండారి వెంకన్న, వేణు, ఆవుల మహేష్, పబ్బతి సంతోష్, తాటిపాముల సంపత్, శ్రీనాథ్, శ్రీరామ్ సాంబి, వినోద్, ముత్తినేని సోమన్న, పంతులు నాయక్, ఉప్పలయ్య, భాస్కర్, రామ్ చరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

మండపాలకు అనుమతి తప్పనిసరి : ఎస్సై రాజు

గణపతి మండపాల నిర్వాహకులు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై రాజు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గణేష్ నవ రాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. మండపాలలో అగ్ని ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాత్రివేళ మండపాల వద్ద నిర్వాహకులలో కనీసం ముగ్గురు ఉండాలని సూచించారు. మండపం నిర్వహణకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని సంబంధిత పత్రాన్ని పోలీస్ స్టేషన్‌లో అందజేయాలని కోరారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-దంతాలపల్లి

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి చైతన్య అన్నారు శనివారం మండలకేంద్రంలోని మహాత్మ జ్యోతి రావు పూలే పాఠశాల విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై హెల్త్ క్యాంపు నిర్వహించి 72 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు వైద్యాధికారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దగ్గు, జలుబు సుస్తీగా ఉన్నప్పుడు వెంటనే వైద్యశాలకు వచ్చి చికిత్స చేయించుకోవాలన్నారు. నాణ్యమైన వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి చైతన్య, సిహెచ్ఓ బాలాజీ నాయక్, విద్యార్థులు ఉన్నారు.

వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

గూడూరు : ప్రశాంతత వాతావరణంలో వినాయక ఉత్సవాల నిర్వహించాలని గూడూరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పనిధర్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో వివిధ గ్రామాలలో నిర్వహించే వినాయక ఉత్సవ ఉత్సవ కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. ఆయా గ్రామాలలో నిర్వహించే వినాయక మండపాల్లో తప్పనిసరిగా పోలీస్‌వెబ్సైట్లో అనుమతులు తీసుకోవాలని సూచించారు.

రోడ్డు ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ మేనల్లుని కుమారుడైన లూనావత్ రఘు అతని తల్లి చిన్ని, ఇద్దరు ద్విచక్ర వాహనం మీద వెళ్తుండగా శనివారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక సాయిబాబా గుడి వద్ద కారు ప్రమాదానికి గురైంది. ఈ కారణంగా బలమైన గాయాలతో ఉన్నక్షతగాత్రులను 108 ద్వారా మహబూబాబాద్ జనరల్ హాస్పిటల్‌లో చేరించారు. విషయం తెలుసుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ హాస్పటల్లో వారిని పరామర్శించి డాక్టర్లతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో లునావత్ తాండ సర్పంచ్ వీరమల్లు, బీఆర్ఎస్ నాయకులు అయుబ్ పాషా, తదితరులు ఉన్నారు.

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-దంతాలపల్లి

మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో వ్యక్తి అదృశ్యమైనట్లు కుటుంబీకులు చల్ల కొమురెల్లి శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన చల్ల శ్రీశైలం (47) గ్రామంలోనే వ్యవసాయ పనిచేసి నివాసం ఉంటున్నాడు. ఎవరికి తెలియకుండా ఎటో వెళ్లిపోవడంతో ఇతను ఆచూకీ తెలిసినవారు 9573375565 నెంబర్‌ను సంప్రదించాలని వారు కోరారు.

వితంతువుకు చేయూత



నవతెలంగాణ-పాలకుర్తి

నల్ల పరద వేసుకోని పూరి గుడిసెలో జీవనాన్ని కొనసాగిస్తున్న వితంతువుకు మహాత్మా హెల్పింగ్ హాండ్స్‌తో పాటు గ్రామస్తులు చేయూత నిచ్చారు. మండలంలోని వావిలాలగ్రామానికి చెందినచిప్పల సొమక్క తన మనవడితో కలిసి పూరి గుడిసెలో జీవనాన్ని కొనసాగిస్తుంది. పేద వితంతువును ఆదుకునేందుకు మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్, గ్రామస్తులు మరికొంత మంది యువకులు లక్ష 30 వేల వ్యయంతో ఇంటి నిర్మాణాన్ని చేపట్టారు. మహాత్మ హెల్పింగ్ హాండ్స్‌తో పాటు గ్రామస్తుల సహకారంతో నిర్మించిన ఇంటిని శనివారం వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు తక్కళ్లపల్లి రవీందర్, మాజీ సైనిక వైద్యులు డాక్టర్ కల్నన్ బిక్షపతి, సర్పంచు గంట పద్మ భాస్కర్‌తో కలిసి గంట రవీందర్ ప్రారంభించారు. ఇంటి నిర్మాణం కోసం సహకరించిన దాతలను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలోఎంపీటీసీ నల్లపు మౌనిక అశోక్, ఉప సర్పంచ్ కోలా విజయ రాజు, దాతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వెంకిర్యాల కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ మండలంలోని వెంకిర్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖను ఎంపిటిసి కమ్మురాజుల సాలమ్మ-అంజయ్య ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు.గ్రామ శాఖ అధ్యక్షులుగా మాజీ ఎంపిటిసి కాల్నె అయిలయ్య, ఉపాధ్యక్షులుగా గద్ద స్వామి, ప్రధాన కార్యదర్శిగా తెలు వెంకటేష్, ప్రచార కార్యదర్శిగా మెర్గు పెద్దులు, కోశాధికారిగా తాళ్ళపల్లి కర్నాకర్, యూత్ కమిటీ అధ్యక్షులుగా దుర్గం శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా దుర్గం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా తాళ్ళపల్లి శ్యామ్, కోశాధికారిగా మద్దెల నరేట్, ప్రచార కార్యదర్శిగా గొల్లపల్లి సంజీవులు ఎన్నికయ్యారు.

అధ్యాపకుల సహకారంతో స్టేజీ నిర్మాణం

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంట్రాక్ట్ అధ్యాపకులుగా పనిచేస్తున్న అధ్యాపకులకు రెగ్యురేషన్ అవ్వడంతో నూతన అధ్యాపకులు స్టేజ్ నిర్మాణానికి వారికి తోచిన సహాయం చేయడం జరిగింది. శనివారం స్థలదాత బజ్జూరి కృష్ణమూర్తి సహకారంతో కళాశాల ప్రిన్సిపాల్ అంజనేయరాజు ఆధ్వర్యంలో స్టేజ్ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం స్టేజ్ నిర్మాణం చేయబడుతుందని తెలిపారు. స్టేజ్ నిర్మాణానికి సహకరించిన నూతన అధ్యాపకులకు, స్థలదాతకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మహేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ బిక్షపతి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కొడవటూర్ గ్రామానికి చెందిన గ్రామ రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ చాడగొండ నర్సిరెడ్డి తల్లి చాడగొండ లక్ష్మి ఈరోజు ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు తల్లి మృతికి ఆ కుటుంబానికి సంతాపం తెలియజేసి అనంతరం జరిగిన అంత్యక్రియలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పాడే మోశారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం బచ్చన్నపేట మండల అధ్యక్షులు కొడవటూరు గ్రామ సర్పంచ్ గంగం సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక డిప్యూటీ సీఎంను కలిసిన సింగపురం ఇందిర



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను శనివారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇంచార్జీ సింగపురం ఇందిరా మర్యాదపూర్వకంగా కలిశారు.

తెలంగాణలో గంగారం మండలానికి ఒక సువర్ణ అవకాశం : ఎంపీడీవో అపర్ణ



నవతెలంగాణ-గంగారం

మండల కేంద్రంలో శనివారం నాడు మండల ప్రజా తెలంగాణ జిల్లాలో పరిషత్ అధికారి అపర్ణ అధ్యక్షతన నీతి ఆయోగ్ కార్యక్రమంలో భాగంగా 39 అంశాల పై మండలంలోని వివిధ శాఖల అధికారులు మండలంలోని రైతు వేదిక కేంద్రంలో ఈ సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ గంగారం మండలం ఏజెన్సీ ప్రాంతం ఎక్కువగా బీపీ షుగర్ లో వ్యాధులతో, వివిధ సమస్యలపై బాధపడుతున్నారని ఆమె అన్నారు. అనంతరం ఐసిడిఎస్ నీలోఫర్ ఆఫ్మీ మాట్లాడుతూ ఏజెన్సీలో ముఖ్యంగా విద్యా వైద్యం, మంచినీటి సౌకర్యం ముఖ్యంగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిహెచ్ వెంకటలక్ష్మి, ఇరుప సూరయ్య, ఇస్లావత్ బాలకృష్ణ, మధ్యల సాంబయ్య పులుసు లక్ష్మి, వైఎస్ ఎంపీపీ సువర్ణ వీరభద్ర, కోఆప్షన్ సభ్యులు ఎస్ కే సయ్యద్ గంగారం మండలం బాలరాజు ఎంపీఓ సత్యనారాయణ, ఏపీవో హరికృష్ణ హార్టికల్చర్ ఆఫీసర్ విష్ణు, పిఆర్ఏ ఈ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోషణ మాసం వారోత్సవాలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని నారాయణపురం అంగన్వాడి కేంద్రంలో సెప్టెంబర్ మాసంలో నిర్వహించే పోషణమాసం పురస్కరించుకొని శనివారం పోషణ మాసం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పందుల లక్ష్మీపతిమాట్లాడుతూ..పోషకాహారం తీసుకోవడం వలన గర్భిణీ స్త్రీలు ఎంతో ఆరోగ్యంగా ఉంటారని, పుట్ట బోయే పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. పుట్టిన తర్వాత పిల్లలను ముర్రు పాలుపట్టించాలని,విటమిన్ కాలుష్యం రెండు మూడు నెలలలోద్రవపదార్థాలు ఇవ్వకూడదని,ఒక సంవత్సరం పాటు బాలఅమతం తినిపించాలని,పాలు గుడ్లు మరియు సీజన్ బట్టి కూరగాయలు తీసుకోవాలని,తల్లితోపాటు పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా బలంగా దఢంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తాడూరి కవిత -ఉమేష్, హెచ్ ఏం నరేంద్ర కుమార్, టీచర్ స్వప్న,అంగన్వాడీ టీచర్లు తిరుణగరి వాణి, దొంతి జ్యోతి,బానోత్ సునీత,గుగులోత్ నీల,భానోత్ స్వప్న,ఆయా మిరియాల కవిత, ఆశవర్కర్ తాడూరి కనకలక్ష్మి, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ సేవ మీతో మేము సైతం విజయవంతం చేయండి : మున్సిపల్ కమిషనర్ సరస్వతి

నవతెలంగాణ-తొర్రూరు

స్వచ్ఛత భారత్ దివాస్ స్వచ్ఛత హైసేవ 2023 ఇండియన్ స్వచ్ఛత లీగ్ మరియు సఫాయిమిత్ర సురక్ష షివిర్ సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2 వరకు జరగనున్న కార్యక్రమంలో భాగంగా ఆదివారం (నేడు) 11 వార్డ్ చెరువు కట్ట వద్ద, అంగడి యందు, ఐదవ వార్డులో స్వచ్ఛత కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ సరస్వతి అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ తొర్రూరు పట్టణాన్ని స్వచ్ఛత వైపు నడిపించాలనే ఉద్దేశంతో పట్టణంలోని మురికి కాలువలు, ఓపెన్ ప్లాట్స్, పబ్లిక్ ఏరియాలలో చెత్త సేకరణ లో భాగంగా నేను సైతం మీతో పాటు ఉంటానని, మీరు సైతం నాతో పాటు ఉండి మన తొర్రూరు పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దాలని అందులో భాగంగా ఆదివారం ఉదయం 9 గంటలకు చెత్త సేకరణ, మానవహారం నిర్వహించబడుతుందని, దీనికి పెద్ద ఎత్తున తొర్రూరు పట్టణంలోని కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, పుర ప్రముఖులు, నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, యువకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

కార్యవర్గ సభ్యులు మండ రాజన్న



నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని, బిజెపి టిఆర్ఎస్ పార్టీలకు సంబంధం లేదని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న అన్నారు. శనివారం తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల్లో భాగంగా నంబూరి మధు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టు నాయకత్వంలో సాగిన పోరాటాల మూలంగానే ప్రజలకు దోపిడి, పీడితనాల నుండి విముక్తి కలిగిందన్నారు. నిజాం పాలనలో భూములన్ని దొరలు, జాగిరిదారులు, జమీందారులు చేతులలో ఉన్నందున వారికి వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటం సాగిందని, లక్షలాది ఎకరాలను పేదలకు పంచడం జరిగిందన్నారు. సాయుధ పోరాటానికి ఎలాంటి సంబంధం లేని బిజెపి వాస్తవ చరిత్రను వక్రీకరిస్తుందని వారు విమర్శించారు. ఈ సమావేశంలో ఎన్ మోహన్, పెంటయ్య, నన్నేసాహెబ్, సిలార్, పురుషోత్తం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మానుకోట శ్రీ చైతన్యలో ముందస్తు గణపతి వేడుకలు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో గణపతి వేడుకలను ముందస్తుగా ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ దాసరి మధు తెలిపారు. బాల బాలికలు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయం ప్రతిబింబించేలా గణపతి వేడుకలను నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రత్యేక వేషధారణతో అలరించారు. ఈ సందర్భంగా దాసరి మధు మాట్లాడారు పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మట్టి విగ్రహాలను వినియోగించాలని సూచించారు. బాల బాలికలు వినాయక చవితి వేడుకలలో జలాశయాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

పర్యావరణ పరిరక్షణలో భాగంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కాలుష్య నియంత్రణ మండలి వారి సహకారంతో పట్టణంలోని నెహ్రూ సెంటర్ వద్ద నిర్వహించిన మట్టి గణపతి విగ్రహాలమున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్నేని వెంకన్న, ఉపేందర్ 32వ వార్డు కౌన్సిలర్ కర్పూరపు పద్మ, నాయకులు డౌలాగర్ శంకర్, కర్పూరపు గోపి, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈ సుభాష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ క్రాంతి, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలి

మున్సిపల్ కమిషనర్ సరస్వతి

నవతెలంగాణ-తొర్రూరు

విద్యార్థులు లక్ష్యసాధనకు చిత్తశుద్ధితో కషి చేయాలని మున్సిపల్ కమిషనర్ పుప్పాల సరస్వతి అన్నారు.శనివారం డివిజన్ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో ఒక ప్రైవేట్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో విద్యార్థులు సజనాత్మకత, నైపుణ్యం పెంపొందించుకోవాలిసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. చిన్నతనంలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకుంటూ, సమయపాలనతో ఇష్టంతో కష్టపడి చదవాలన్నారు.లక్ష్య సాధన పోరాటంలో విద్యార్థులు ఓటమిని సైతం గుణపాఠంగా నేర్చుకుని కష్టపడి చదవాలని సూచించారు. నేటి ఆధునిక కాలంలో చదువుల భారంతో విద్యార్థులు మానసిక సంఘర్షణ పడుతున్నారన్నారు. వాటి నుంచి విద్యార్థులు బయటకి వచ్చేలా టీచర్లు ప్రత్యేకంగా పర్సనాలిటీ పెంపొందించుకోవాలని అన్నారు. తక్కువ వ్యవధిలో ఉపాధిని ఆశించేవారు ఒకేషనల్ కోర్సులు ఎంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కట్ట స్వామి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా : ఎమ్మెల్యే రమేష్

నవతెలంగాణ-హసన్‌పర్తి

వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్దే ప్రధాన ఎజెండాగా పనిచేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రంలో నల్లగట్టుగుట్ట నుంచి సుభాష్‌చంద్రబోస్ విగ్రహం వరకు, ఎర్రగట్టు వెంకటేశ్వరస్వామి దేవస్థానం నుంచి పాతమార్కెట్ వరకు రూ.1.10 కోట్ల సీడీఎఫ్ నిధుల ద్వారా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపనం చేసి మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా డివిజన్‌లలో అభివద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. వర్ధన్నపేట నియోజక వర్గ పరిధిలోని డివిజన్లు పూర్తిగా విలీన గ్రామాలతో నిండి ఉన్నాయని తెలిపారు. విలీన గ్రామాల అభివద్ధికి అత్యధిక నిధులు వెచ్చించి గ్రామాలలో పట్టణ వాతావరణం ఏర్పాటు చేసే విధంగా కషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్, బీఆర్ఎస్ 66వ డివిజన్ పార్టీ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు వల్లాల యాదగిరి గౌడ్, పిట్టల కుమారస్వామి, బోడ యుగంధర్, ఇమ్మడి రాజేందర్, 66వ డివిజన్ యూత్ అధ్యక్షులు వల్లాల శ్రీకాంత్ గౌడ్, ముద్దసాని సురేష్, డివిజన్ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, యూత్, మహిళా, సోషల్‌మీడియా సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వజ్రోత్సవాలకు దాస్యం, ఆరూరిలకు ఆహ్వానం

నవతెలంగాణ-కాశిబుగ్గ



చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్లాటినం జూబ్లీ ఉత్సవాల సందర్భంగా జరుగుతున్న వజ్రోత్సవాలకు హాజరుకావాలని ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ లను శనివారం చాంబర్ ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 30న జరుగు వజ్రోత్సవాల ప్రారంభోత్సవం, అక్టోబర్ 1న జరుగు వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమాలకు హాజరు కావాలని ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, ఆరూరి రమేష్ లను ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు వినయ్ భాస్కర్, ఆరూరి రమేష్ లను శాలువాలతో సత్కరించారు.

కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కటకం పెంటయ్య, మొగిలి చంద్రమౌళి, మాడూరి వేదప్రకాష్, అల్లే సంపత్, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

ప్రతి గర్భిణీ స్త్రీ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఎంపీటీసీ మొగిలి రమాదేవి, సూపర్వైజర్ మంజుల గర్భిణీలకు సూచించారు. నర్సంపేట ప్రాజెక్టు ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని తిమ్మరాయుని పహాడ్ సెక్టార్ పరిధిలోని పాపాయిపేట ,ధర్మ తండా ,అమతండా ,బోజరు, పుల్లయ్య బోడు,రాములు తండా, జీపిల పరిధిలో పోషణ మాసం లో భాగంగా శ్రీమంతాలు అన్నప్రాసన అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోతల్లులు అంగన్వాడి టీచర్ ఇందిరా, స్వర్ణలత, పుష్పలత ,కవిత ,సుజాత, రమా, సుగుణ ,అమ్మాజీ, దేవి ,మేరీ, రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

బీసీలను గుర్తించింది బీజేపీ మాత్రమే

నవతెలంగాణ-మట్టెవాడ

బీసీలకు సముచిత న్యాయం కల్పిస్తూ బీసీలను గుర్తించి అధిక సీట్లు ఇచ్చిన ఘనత బీజేపీకే దక్కుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు అన్నారు. ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు కోవా లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు వరంగల్ తూర్పులో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్ అధ్యక్షతన జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ సమక్షంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి శనివారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విశ్వకర్మలకు పద్మశాలీలకు, కాపులకు, కుమ్మరులకు, ముదిరాజులకు ఇలా సబ్బండ బీసీ వర్గాలకు చేయూతను ఇస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు రాజకీయ అవకాశలు నరేంద్ర మోదీ పాలనలోనే సాధ్యమైందన్నారు. కెసిఆర్ పాలనాలో పథకాలు ఉద్యోగాలు, అభివద్ధి అంతా పేపర్లో ప్రచారానికే పరిమితం అయ్యిందని హేద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, పొన్నాల వెంకటరమణ, ఎరుకల రఘునారెడ్డి, కాసు శిల్ప, కనుకుంట్ల రంజిత్, సముద్రాల పరమేశ్వర్, బైరి శ్యాంసుందర్, కొత్తపెల్లి రాజేష్, ఆడెపు వెంకటేష్, ఇనుముల అరుణ్, బైరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భక్తికి కృతజ్ఞతకు నిదర్శనమే మేరీ మట్టీ మేరీ దేశ్

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన మేరీ మట్టీ మేరీ దేశ్ కార్యక్రమానికి నగర ప్రజల నుండీ మంచి స్పందన వస్తుందని కుసుమ సతీష్ బాబు అన్నారు.బిజెపి 29 డివిజన్ అధ్యక్షులు గొండా లక్ష్మణ్ ఆధ్వర్యంలో శనివారం మేరీ మట్టీ మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా పోచమ్మ మైదాన్ నెహ్రూ యువ కేంద్రం నుండి ఉత్సవ ర్యాలీ నిర్వహించారు. దేశం కోసం మట్టి కోసం అమరుల త్యాగాలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆకారపు మోహన్, రాకేష్ , భరత్, అక్షయ్, అరుణ్, కనుకుంట్ల సాయి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

జానపద మహోత్సవాలకు ఎర్రబెల్లికి ఆహ్వానం

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర భాషా సాంస్కతిక శాఖ సౌజన్యంతో ఆదివారం పర్వతగిరి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో కరుణశ్రీ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించే జానపద ప్రథమ మహోత్సవాలు-2023కు హాజరుకావాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు కరుణ శ్రీఈవెంట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డం రాజశేఖర్ (కరుణాకర్), సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు, ఎంపిటిసి మాడుగుల రాజుతో కలిసి శనివారం మంత్రి నివాసంలో ఆహ్వాన పత్రిక అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోషణ మాస వారోత్సవాలు

నవతెలంగాణ-నల్లబెల్లి

రుద్రగూడెం సర్కిల్ పరిధిలోని అంగన్వాడి టీచర్లు మండలం లోని నారక్కపేట అంగన్‌వాడి టీచర్ల ఆధ్వర్యంలో పోషణ మాస వారోత్సవాలను నిర్వహించగా నర్సంపేట ప్రాజెక్టు అధికారి శ్రీలత, సర్పంచ్ వక్కల మల్లక్క, సూపర్వైజర్ ఝాన్సీ రాణి, సర్కిల్ సూపర్వైజర్ శ్యామలాదేవి పాల్గొని పిల్లలకు అన్నప్రాసన, అక్షర అభ్యాసం, హ్యాండ్‌వాష్, ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు వెంకటలక్ష్మి, రమాదేవి, శరణ్య, ఇతర అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడుగా నరేందర్ వర్మ

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు గా పర్వతగిరి మండల ఏనుగల్ కు గూడ నరేందర్ వర్మను నియమిస్తూ రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘము రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికష్ణగౌడ్ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పట్టపురం ఏకాంతం, దామిశెట్టి నర్సింగం, కానిగంటి వీరేశం, నల్లపు దేవేందర్, గడ్డం శేఖరయ్య, గడ్డం లింగమూర్తి, తమిశెట్టి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులను వాడాలని విద్యార్థుల ర్యాలీ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని విజ్డం పాఠశాల విద్యార్థులు శనివారం మట్టి వినాయక విగ్రహాల ఆవశ్యకతను తెలియపరుస్తూ పర్వతగిరిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను వాడాలన్నారు. అనంతరం వారు మట్టి విగ్రహాలను తయారు చేసి గ్రామంలో పంపిణీ చేశారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ జెడ్పీటీసీ మేడిశెట్టి రాములు అన్నారు. మండలంలోని వడ్లకొండ గ్రామంలో శనివారం అభివద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పథకాల అమలు పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆమడగాని రాజుయాదవ్, వల్లందాసు రంగయ్య, కరిమిళ్ల దుర్గారావు, తక్కళ్లపెల్లి సంపత్ రావు, వల్లందాసు మనోహర్, వల్లందాసు చిన్న రంగయ్య, జుట్టుకొండ కోటి, జుట్టుకొండ నాగయ్య, పొడిశెట్టి దేవేందర్ వల్లందాసు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి ఇండ్లకు భూమిపూజ

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రభుత్వం నిరుపేద అట్టడుగు బడుగు బలహీన వర్గాల గృహ నిర్మాణాల కోసం చేపట్టిన గృహలక్ష్మి ఇండ్లకు శనివారం మండలంలోని ఇస్లావత్ తండా పరిధిలో జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పీర్యా నాయక్ అంగన్వాడి వర్కర్ సరోజ, రమేష్, తండా పెద్దలు ముఖ్య భాస్కర్, భూక్య బాలు, గిరిజన మహిళలు పాల్గొన్నారు.

ఎస్సార్ యూనివర్సిటీలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ యూనివర్సిటీ క్యాంపస్‌లో ఫ్రెషర్స్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఎస్సార్‌యూ కన్వినర్ లెఫ్టినెంట్ రాజేశ్వర్ రావు అధ్యక్షతన నిర్వహించిన ఒకరోజు కార్యక్రమాన్ని వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ దీపక్‌గార్గ్ ప్రారంభించారు. ఉత్సాహంగా సాగిన స్వగతం-23 సంబురాలు విద్యార్థుల్లో నూతనోత్తేజాన్ని నింపింది. ఫ్రెషర్స్ డేలో ఓపెన్ స్టేజ్‌లో సీనియర్ విద్యార్థులు వివిధ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో అద్భుత ప్రదర్శనలు, పాటలు, నృత్యాలు, మిస్టర్ అండ్ మిసెస్ ఫ్రెషర్స్ పోటీలతో కూడిన రంగు రంగుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నారు. క్యూబన్ పోటీలు, తగ్ ఆఫ్ వార్, క్రాస్ వర్డ్ పజిల్స్, పాప్‌కల్చర్ క్విజ్, బకెట్ గేమ్, థ్రిల్లింగ్ వాటర్ రేస్ వంటి ఎన్నో ఉత్కంఠభరితమైన కార్యక్రమాలు యువతీ, యువకుల అభిరుచులను ఆకట్టుకునేందుకు పెదవి విరిచే రుచులతో కూడిన ఫుడ్ ఫెస్టివల్ ఈ వేడుకకు మరింత రుచిని చేకూర్చింది. ఈ సందర్భంగా మిస్టర్ అరుణ్ కౌండిన్య అండ్‌టీం తమ మధురమైన పాటలతో ప్రేక్షకులను అలరించారు. కౌండిన్య పాటలకు విద్యార్థులు పదం కదుపుతూ కేరింతలు కొడుతూ ఉత్సాహంగా నృత్యాలు చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్సార్ విశ్వవిద్యాలయం స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ శివాణిగోయల్, అసోసియేట్ డీన్ డాక్టర్ సయ్యద్ ముస్తాక్‌అహ్మద్, స్టూడెంట్ కౌన్సిల్, క్లబ్ కమిటీ సభ్యులు, డీన్‌లు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రకృతి వైపరిత్యాలకు మానవ తప్పిదమే మూలకారణం : ఆరూరి



నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రకృతి వైపరిత్యాలకు మానవ తప్పిదమే మూలకారణమని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ మట్టి వినాయకులనే పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం అనే అంశంతో నిర్వహించిన ర్యాలీని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ప్రారంభించి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ కోసం సుజాత విద్యానికేతన్ పాఠశాల చేపట్టిన కార్యక్రమము విజయవంతం కావాలని మునుముందు కూడా ఇటువంటి పర్యావరణహిత ర్యాలీలు నిర్వహించి సమాజ హితం కోసం కృషి చేయాలన్నారు. ప్రకృతిని పరిరక్షించుకోవడానికి విద్యార్థి దశ నుండే ప్రకృతిపై అవగాహన కలిగించడం గొప్ప విషయమన్నారు. అనంతరం విద్యార్థులు ప్లకార్డులు చేత పట్టి నినాదాలతో మట్టి వినాయక విగ్రహాల ఆవశ్యకతను తెలియజేస్తూ ఊరేగింపు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 66వడివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, వీసం సురేందర్ రెడ్డి, పిట్టల కుమారస్వామి, సుమన్, దాది మధు, హరిశంకర్, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగ్గురు మహిళా దొంగల అరెస్టు

నవతెలంగాణ-హసన్‌పర్తి

'నవతెలంగాణ'కు స్పందన



పట్టపగలే మహిళా దొంగల హల్‌చల్... చోరీకి యత్నించిన ముగ్గురు మహిళలు.. ఓనర్ అప్రమత్తతో అడ్డంగా దొరికి మహిళా దొంగ అనే కథనంతో ఈ నెల 15వ తేదీన నవతెలంగాణ దిన పత్రికలో ప్రచురితమైన కథనానికి ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి స్పందించారు. హసన్‌పర్తిలో బీభత్సం సృష్టించిన ముగ్గురు మహిళా దొంగలను ఎట్టకేలకు అరెస్టు చేసారు. ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన పొగడ్త సమ్మక్క, ఇల్లంతకుంటకు చెందిన లోకిని నిర్మల, హుజురాబాద్ మండలం రంగాపురం గ్రామానికి చెందిన అంగిడి రాధలు ఈ నెల 14న హసన్‌పర్తికి చెందిన కోరె కుమారస్వామి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటితాళం పగులగొట్టి అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి దొంగతనానికి పాల్పడింది. అదే సమయంలో ఇంటి యజమానురాలు కోమల దొంగతానికి వచ్చిన ముగ్గురిలో సమ్మక్కను పట్టుకుంది. ఇది గమనించిన మిగతా ఇద్దరు నేరస్తులు పరారయ్యారు. హసన్‌పర్తి చౌరస్తాలో అదే సమయంలో వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై ఎండీ.వలీ పోలీసు సిబ్బందితో కలిసి పారిపోతున్న ఇద్దరిని గమనించి పట్టుకున్నారు. తదుపరి విచారణలో వీరు ఇద్దరు కూడా నేరస్తులుగా గుర్తించి వారిపై కేసులు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ గోపి తెలిపారు. వీరిలో రెండవ నేరస్తురాలు లోకిని నిర్మలపై గతంలో రెండు దొంగతనం కేసులున్నట్లు గుర్తించారు.

నేరం జరిగిన వెంటనే అప్రమత్తమై మరో ఇద్దరు నేరస్తులను చాకచక్యంగా పట్టుకోవడంలో నైపుణ్యం ప్రదర్శించిన ఎస్సై వలీతో పాటు హెడ్‌కానిస్టేబుల్ సుజాత, క్రైమ్ కానిస్టేబుల్ క్రాంతికుమార్‌లను ఇన్‌స్పెక్టర్ గోపి అభినందించారు. ఈ సందర్భంగా హసన్‌పర్తి పోలీసు స్టేషన్ పరిధిలోని ప్రజలకు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి పలు సూచనలు చేశారు. ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లే సందర్భంలో తప్పకుండా సంబంధించిన పోలీస్ స్టేషన్‌లో తెలియజేస్తే పోలీసు వారు పెట్రోలింగ్‌లో భాగంగా అటువంటి ఇళ్లపై నిఘా ఉంటుందని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు, మహిళల పట్ల అప్రమత్తంగా ఉంటూనే సంబందిత వివరాలను పోలీసు వారికి అందజేసి సహకరించాలని కోరారు.

కిట్స్ ప్రాంగణ నియామకాల్లో 60 మందికి అవకాశం

బహుళజాతి కంపెనీ యాక్సెంచర్‌లో రూ.4.50 లక్షల ప్యాకేజీ



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్‌లో శనివారం నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 60 మంది విద్యార్థులకు అవకాశం లభించింది. బహుళజాతి కంపెనీ యాక్సెంచర్ రూ.4.50 లక్షల వార్షిక ప్యాకేజీతో సాంకేతిక ఇంజనీర్లుగా ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిట్స్ ప్రాంగణ నియామకాల నిర్వాహణలో వరుసగా యాక్సెంచర్ 500 కంపెనీలకు ఏకంగా 3 దశల లో నాలుగురోజుల పాటు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో కిట్స్ ప్రాంగణ నియామకాల నిర్వాహణ సాంకేతిక ప్రపంచ దిగ్గజం ఎంఎన్‌సీ కంపెనీలు సంసిద్ధత వ్యక్తం చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా కిట్స్ ప్రాంగణ నియామకాల్లో ఎంపికైన విద్యార్థులను మాజీ ఎంపీ, కళాశాల చైర్మెన్ కెప్టెన్‌వి.లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి అభినందించారు. అనంతరం లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ ప్రస్తుత బిటెక్ చివరి సంవత్సరం 2023-2024 బ్యాచ్‌కి చెందిన సివిల్ ఇంజనీరింగు, మెకానికల్ ఇంజనీరింగ్, సీఎస్ఎం, సీఎస్ఈ, సీఎస్ఎన్, సీఎస్ఓ, ఐటీ, ఈసీఈ, ఈసీఐ, ట్రిపుల్‌ఈ వంటి 10 బ్రాంచ్‌లకు చెందిన 60 మంది విద్యార్థినీవిద్యార్థులు ఎంపికకావడం గర్వంగా ఉందన్నారు. కిట్స్ వరంగల్ కోశాధికారి పి.నారాయణరెడ్డి మాట్లాడుతూ క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లను నిర్వహించడానికి అనేక కంపెనీలు పైప్‌లైన్‌లో ఉన్నాయన్నారు. ప్రస్తుత బిటెక్ చివరి సంవత్సరం విద్యార్థులు ఇంటర్వ్యూలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. అధిక సీటీసీతో ప్లేస్‌మెంట్‌లను పొందడానికి స్థిరమైన అభ్యాసం, వారి అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలను అభివద్ధి చేసుకోవడం చాలా ముఖ్యమన్నారు. విద్యార్థులు ఎల్లవేళలా తమ నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని నెమరు వేసుకుంటూ ఉద్యోగ సముపార్జనలో సజనాత్మక ధోరణిలో నిమగ్నము కావాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ యాక్సెంచర్ కంపెనీ గ్లోబల్ ప్రొఫెషనల్ సర్వీసెస్ కోసం, ఫార్చ్యూన్ గ్లోబల్ 500 కంపెనీ అనిఅన్నారు. ఇది వ్యూహం, కన్సల్టింగ్, డిజిటల్, టెక్నాలజీ కార్యకలాపాలలో విస్తృతశ్రేణి సేవలు, పరిష్కారాలను అందిస్తుందన్నారు. సంస్థ తమ పనితీరును మెరుగుపరచుకోవడానికి, వారి కీలక వాటాదారులకు స్థిరమైన విలువను సృష్టించడానికి సంస్థలకు సహాయం చేస్తుందన్నారు. సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ రీసెర్చ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (సి-ఐ స్క్వేర్‌ఆర్‌ఈ) కార్యకలాపాలపై దృష్టి సారించే పాఠ్యాంశాల ఆధారంగా బోధన అందించడం జరుగుతుందన్నారు. ఇది నిరంతరం తాజా సాంకేతిక సాధనాలతో సమలేఖనం చేయబడిందని కూడా ఆయన హైలైట్ చేశారు.

ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వి.సతీష్‌కుమార్, డీన్ ట్రైనింగ్, ప్లేస్ మెంట్స్ ప్రొఫెసర్ వై.పురందర్, టీపీఓ డాక్టర్ టి.చంద్రబాయి, కార్పొరేట్ రిలేషన్స్ మేనేజర్ ఇ.కిరణ్‌కుమార్, వివిధ విభాగాల డీన్స్, విభాగాదిపతులు, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి, డాక్టర్ డి.ప్రభాకరాచారి, ఆప్టిట్యూడ్ ట్రైనర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, జి.ధనుష్, డి.శరత్, పి.సింధూర, పి.అరుణకుమారి వివిధ విభాగాల హెడ్‌లు, డీన్‌లు, బోధనబోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

నిర్వాహకులు విద్యుత్ అనుమతి తీసుకోవాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయక మండపంలో విద్యుత్ ఏర్పాటు కోసం అనుమతులు పొందాలని చింతగట్టు విద్యుత్ సబ్‌స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీరింగ్ అధికారులు మల్లమ్మ ప్రదీప్‌కుమార్‌లు వినాయక మండప నిర్వాహకులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండపాల వద్ద విద్యుత్ వినియోగించుకునేందుకు నిర్దేశించిన రుసుము చెల్లించి విద్యుత్ సంస్థకు చెల్లించి విద్యుత్‌ను వినియోగించాలన్నారు. భీమారం, రామారం, కొమటిపల్లి, చింతగట్టు దేవన్నపేట, సుబ్బయ్యపల్లి, కొమటిపల్లి శివారు తండా వినాయక మండప నిర్వాహకులు తప్పకుండా ఈ నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ రౌతు రమేష్, లైన్‌మెన్ ఆకుతోట రాజేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవము

నవతెలంగాణ-సుబేదారి

ఈ నెల 17 ఆదివారం విరాట్ విశ్వకర్మ "యజ్ఞ మహోత్సవము" ఉదయం 8.30 గంటలకు హనుమకొండ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆధ్వర్యంలో పూజ్య శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల అలంకరణ, జ్యోతిప్రజ్వలన నిర్వహించబడునని జిల్లా వెనుకబడిన తరగతుల అభివద్ధి అధికారి రాంరెడ్డి తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, కులసంఘాల నాయకులు , ప్రజలు పాల్గొని పూజ్య శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పుష్పాలను సమర్పించి, సమావేశ కార్యక్రమం విజయవంతం చేయగలరని కోరారు.

బ్రాహ్మణులకు ఉచితంగా మట్టి విగ్రహాల పంపిణీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



పేద బ్రాహ్మణులకు హనుమకొండలో శనివారం బ్రాహ్మణ భవనంలో ఉచితంగా గణపతి మట్టి విగ్రహాలను తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18 నుండి 27 వరకు జరిగే వినాయక చవితి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. పేద బ్రాహ్మణులకు 300 మట్టి విగ్రహాలను 300 కుటుంబాలకు పేద బ్రాహ్మణులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి గౌరవ అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ, బ్రాహ్మణ సేవా సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ ఏవి సత్యమోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి జీవిఎస్ శ్రీనివాస్ చారి, వరంగల్ నగర అధ్యక్షులు పెండెం, రఘువరరావు, గుండ భరత్ కుమార్ శర్మ, పరశురాం దళ్ అధ్యక్షులు కలకుంట్ల మేఘశ్యామ్తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాల్లో మట్టి గణపతులనే వాడాలి

తల్లిదండ్రులకు ఆర్బిట్ విద్యార్థుల ఉత్తరాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎల్లాపూర్ ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్ కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్‌రెడ్డి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల్లో మట్టి గణపతులనే వాడాలని కోరుతూ తల్లిదండ్రులకు విద్యార్థులు ఉత్తరాలు వేసారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో గణేష్ నవరాత్రి ఉత్సవాల ప్రాముఖ్యతపై అవగాన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ చిట్టిరెడ్డి భగవాన్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్ హారికరెడ్డి గణేష్ నవరాత్రి ఉత్సవాలలో మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 620 మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పాటు తన చుట్టుపక్కల వారు కూడా మట్టి వినాయక విగ్రహాలు పెట్టుకొని పూజించాలని తెలుపుతూ ఉత్తరాలు రాశారని కరస్పాండెంట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్, కళ్యాణి, సారంగపాణి ,వహీద బేగం, అన్వేష్, ముజీబ్ ఖాన్, సింధు, వాసుదేవ రెడ్డి ,అశోక్ రెడ్డి ,వెంకటేష్ ,రామ్ కుమార్, శశి కుమార్, సురేష్, హరీష్‌కుమార్, రూపాదేవి, శ్రీకాంత్,శ్వేత, ప్రశాంత్,శ్వేత, శ్రీనివాస్, రాకేష్, మహేష్ పాల్గొన్నారు.

సీపీఎం సభకు తరలిన శ్రేణులు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల బహిరంగ సభకు వెళ్తున్న సిపిఎం పార్టీ కార్యకర్తలు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు అంబాల స్వరూప జిల్లా కమిటీ సభ్యురాలు లోకిని స్వరూప అంబాల మమత గోలే రాధా ముద్ర కోల యాదగిరి జనగాం సరోజ సిఐటి మండల కన్వీనర్ వీణవంక రమేష్ చారి, అన్న రాజ్ కుమార్, వేణు స్వామి షణ్ముఖం,జంగం శ్రీను పాల్గొన్నారు.

పోషకాహార మాసోత్సవాలు

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కౌకొండలో అంగన్వాడి కేంద్రంలో జాతీయ పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కౌకొండ గ్రామ సర్పంచు మేకల రమేష్, ఎంపిటిసి మేకల సతీష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి, హెచ్ఎం పోషణ్ ప్రతిజ్ఞ, పోషణ్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు, ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

శాయంపేట :ప్రతి ఒక్కరు తాము తీసుకునే ఆహారంలో ఆకుకూరలు, చిరుధాన్యాలు, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంవంతంగా ఉంటారని వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లతా అన్నారు. మండలంలోని వసంతపూర్, గంగిరేణిగూడెంలో శనివారం నిర్వహించిన పోషణ మాసం వారోత్సవాల్లో మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శానం మంజుల, ఏఎన్ఎం రంజిత, అంగన్వాడీ టీచర్లు జయసుధ, వనమాల, కవిత, హెచ్ఎం సంపత్, తల్లులు, గర్భిణీలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

మాదిగలను నమ్మించి మోసం చేసిన బీజేపీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాదిగలకు హామీఇచ్చిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం9ఏళ్లు గడుస్తున్నా వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేసిందని బీఆర్ఎస్ వరంగల్ తూర్పు ఇన్చార్జి రాజనాల శ్రీహరి అన్నారు. రాబోయే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతూ ఎంఎస్పి వరంగల్ తూర్పు ఇంచార్జి ఈర్ల కుమార్ మాదిగ ఆధ్వర్యంలో కాశిబుగ్గ అంబేద్కర్ జంక్షన్ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాలుగవ రోజుకు చేరాయి. దీక్షను సందర్శించిన రాజనాల శ్రీహరి వారికి పూలమాలలు వేసి సంఘీభావం ప్రకటించారు. కాగా దీక్షకు ప్రముఖ న్యాయవాది కొక్కొండ రమేష్ సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో కలకోట గిరి,గంగారపు మల్లన్న, గాలి సుదర్శన్, కన్నూరు శేఖర్, ఇమ్మానుయేల్, కవ్వంపల్లి రవి, కొల్లూరి కిరణ్, పోలేపాక రాజు, ఆకునూరి రమేష్, రమేష్ పాల్గొన్నారు.

వ్యాపారుల సొసైటీ వార్షికోత్సవం

నవతెలంగాణ-కాశిబుగ్గ

నగరంలోని వెంకట్రామాజంక్షన్ చిరు వ్యాపారుల సొసైటీ పదవ వార్షికోత్సవం శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన 26వ డివిజన్ కార్పొరేటర్ బాల్నే సురేష్ మాట్లాడుతూ చిరు వ్యాపారులు సొసైటీ ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రామ బాబురావు, డివిజన్ అధ్యక్షుడు ఈటల ఉమా మహేందర్, నాయకులు కూచన క్రాంతి, రాజేంద్ర చారి, పోలెపాక సీతయ్య, ఎర్ర కుమార్ కోశాధికారి కుమ్మరి భాస్కర్, చైర్మన్ జకార్య ప్రతినిధులు ప్రదీప్, మల్లేశం, నవీన్, దేవా, కమలాకర్, విక్టర్, సతీష్ పాల్గొన్నారు.

బలవంతపు వసూళ్లు వద్దు : ఎస్సై

నవతెలంగాణ-చెన్నారావుపేట

ప్రశాంత వాతావరణంలో గణేష్ పండుగల ఉత్సవాలను జరుపుకోవాలని ఎస్సై తోట మహేందర్ సూచించారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి గొడవలు ఆటంకాలు లేకుండా జరుపుకోవాలని రాత్రి సమయంలో మండపము నిర్వాహకులు మండపం వద్దనే ఉండా లన్నారు డీజేలు ఎక్కువ సౌండ్ వచ్చేలా వాడరాదని సూచించారు. అనుమతి కొరకు దరఖాస్తు ఆన్లైన్లో నమోదు చేసుకొని సదరు సమాచారం స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు. వివాదాలు ఉన్న లేదా ప్రజలకు ఇబ్బంది కలిగించే స్థలాలలో ఏలాంటి విగ్రహాలు పెట్టరాదని, బలవంతపు చందాలు వసూలు చేయరాదని సూచించారు. నిమజ్జనం సమయంలో చెరువుల దగ్గర జాగ్రత్తలు తీసుకోవాలని ఎలాంటి సమస్య తలెత్తినా డయల్ 100కు లేదా తమను నేరుగా సంప్రదించాలన్నారు.

మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్టించాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్టించాలని శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి కోరారు. శనివారం కాశీబుగ్గలోని శ్రీ సాయి విజ్ఞాన భారతి హైస్కూల్ విద్యార్థులు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వద్దు మట్టి విగ్రహాలు ముద్దు అని ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా శశిధర్ రెడ్డి మట్టి విగ్రహాలు వాడడం వల్ల కలిగే ప్రయోజనాలను, ప్లాస్టిక్ వాడడం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. కాలుష్య నివారణ మండలి ఆధ్వర్యంలో చేపట్టిన మట్టి వినాయక విగ్రహాలను విద్యా ర్థులకు పంపిణీ చేశారు. పాఠశాలలో ముందస్తు వినాయక చవితి ఉత్సవా ల్లో భాగంగా విద్యార్థులు వినాయక విజయం అనే నాటకాన్ని ప్రదర్శించారు. కార్యక మంలో డైరెక్టర్ రోజా రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

నవతెలంగాణ-శాయంపేట

ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలలో పాల్గొనాలని, క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని మండల నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం స్వీపు కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు స్కిట్, పాటలు, పద్యాల పోటీలను నిర్వహించారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈనెల 19న జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. జిల్లా సోషల్ స్టడీస్ ఫోరం ఆధ్వర్యంలో ఓటర్ నమోదు, ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ నర్సింగరావు, ఇన్చార్జి హెచ్ఎం సీతాలక్ష్మి పాల్గొన్నారు.

ఆరూరిని విమర్శించడం తగదు

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను విమర్శించే స్థాయి కే ఆర్ నాగరాజుకు లేదని గోరు గుట్ట తండా సర్పంచ్ బానోతు వెంకన్న నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో సర్పంచ్ బానోత్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం కెఆర్.నాగరాజు స్థాయికి తగదన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రంగు కుమార్‌గౌడ్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి, బొట్ల మధు, ఉపసర్పంచ్ రంగు జనార్దన్, దేవేందర్, దెబ్బట నరేష్, గూగులోత్ వీరన్న నాయక్, ఇస్లావత్ హరీష్, అనిల్, వెంకట్రాం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

పోషకాహార నియమాలు పాటిస్తేనే సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-హసన్‌పర్తి

పోషకాహార నియమాలు పాటిస్తేనే సంపూర్ణ ఆరోగ్యమని ఐసీడీఎస్ సూపర్వైజర్ కళ్యాణి అన్నారు. మండలంలోని వంగపహాడ్ జెడ్పీహెచ్ఎస్‌లో పోషన్ మాసోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు పోషకాహారాన్ని తీసుకొని ఆరోగ్య సమాజ నిర్మాణానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌ఈడబ్ల్యు జిల్లా కో-ఆర్డినేటర్ స్వర్ణలత, హెచ్ఎం శోభారాణి, అంగన్‌వాడీ టీచర్లు ఇందిర, సమ్మక్క, వీణ, జ్యోతి, ఏఎన్ఎం మంజుల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-ఐనవోలు

కొండపర్తి గ్రామంలో మాజీ సర్పంచ్ పిట్టల కొమారస్వామి, విరయ్య తల్లి వీరమ్మ ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అరూరి రమేష్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్‌రావు, బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మిద్దపాక రవీందర్, సర్పంచ్ కట్కూరి రాజమణి బెన్‌సన్, పిట్టల సుధీర్, సొసైటీ డైరెక్టర్ సుల్తాన్ వెంకన్న, నీరటి కుమారస్వామి, రాజు, పోషాల రమేష్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు చేయూత

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన బగ్గి నరేందర్ తండ్రి డబ్బులు ఇవ్వలేదని పురుగుల మందు తాగి ఇటీవల మరణించాడు. బాధిత కుటుంబాన్ని శనివారం శాయంపేట ఎంపీటీసీ ఢైనంపల్లి జమున, ఉప సర్పంచ్ ఢైనంపల్లి సుమన్ సందర్శించి నరేందర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి క్వింటాల్ బియ్యం అందించారు. ఆయన వెంట నాయకులు మారపల్లి మోహన్, బత్తుల కార్తీక్, కురాకుల రవి, ఢైనంపల్లి కరణ్ బాబు, పాపయ్య, నాగరాజు పాల్గొన్నారు.

అమరుల పోరాటస్ఫూర్తితో ఉద్యమించాలి : సీపీఐ

నవతెలంగాణ-శాయంపేట

సెప్టెంబర్ 17న నిర్వహించనున్న విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఐ మండల నాయకులు బత్తిని సదానందం పిలుపునిచ్చారు. మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ శివారు గుడిసెల ప్రాంతంలో శనివారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు అనుకారి అశోక్, క్రాంతి కుమార్, దేవయ్య, సుమన్, రమేష్, రాజు, భద్రయ్య, కళ, రమ, సుల్తానా, గౌసియా పాల్గొన్నారు.

అప్పల్‌రావుపేట ఉన్నతపాఠశాలలో గణపతి మట్టి విగ్రహాల పంపిణీ

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం అప్పల్‌రావుపేట జెడ్పి ఉన్నత పాఠశాలలో శనివారం మట్టిగణపతి విగ్రహాలను ప్రధానోపా ధ్యాయులు బూర్గుపల్లి శ్రావణ్‌కుమార్ పంపిణీ చేశారు. మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం జీవవైవిధ్యాన్ని కాపాడుదాం అనే స్ఫూర్తితో హెచ్‌ఎం శ్రావణ్‌కుమార్, సాంఘీక శాస్త్రం ఉపాధ్యాయురాలు కంప భూలక్ష్మీ ఆధ్వర్యంలో విద్యార్థులచే స్వయం మట్టి విగ్రహాలను తయారు చేయించి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలను తగ్గించి వాటి స్థానంలో మట్టి విగ్రహాలను పూజించడంద్వారా జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడంతోపాటు పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చన్నారు. మట్టి వినాయక విగ్రహాల నిమిజ్జనంతో జీవరాశులకు ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. పాఠశాలస్థాయి నుంచి విద్యార్థులకు పర్యావరణ పరి రక్షణపట్ల స్ఫూర్తిని పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్రనాథ్, గీత, యాకయ్య, శ్యాంసుందర్, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

నవతెలంగాణ-శాయంపేట

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం అసోసియేట్ పియు మేనేజర్ అక్కల రమేష్ అన్నారు. మండలంలోని తహరాపూర్ గ్రామంలో శనివారం హెచ్‌అండ్‌ఎం ప్రాజెక్టులో భాగంగా కొమ్ముల అరుణ్ క్షేత్రంలో ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ భూమిలో సాంద్రత తగ్గిన నేలలను పునరుద్ధించుకోవాలనే ఉద్దేశంతో మొక్కలను నాటించినట్లు అన్నారు. వాతావరణ కాలుష్యం ఏర్పడి పర్యావరణం వినాశనానికి గురవుతుందని, ఉష్ణోగ్రత నేరుగా నేలపై పడడం వల్ల నేలల్లో సూక్ష్మజీవులు నశిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పియు మేనేజర్ ప్రియంకరెడ్డి, క్షేత్ర సిబ్బంది పోరండ్ల భానుమతి, ఎస్‌కె.గౌస్, టెక్నికల్ కోఆర్డినేటర్ కుమారస్వామి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు జీపీ కార్మికుల వినతి



నవతెలంగాణ-నెక్కొండ

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ సమస్యలతోపాటు వేతనాల పెంపుకు సహకరించాలని కోరుతూ గ్రామపంచా యతీ యూనియన్ మండల అధ్యక్షులు భూక్య నరేష్ ఆధ్వర్యం లో కార్మికులు ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందిం చారు. మల్టీపర్పస్ విధానం రద్దు, వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, కారోబార్‌లను బిల్‌కలెక్టర్లుగా పదోన్నతులు కల్పించాల న్నారు. మండలంలోని పలు జీపీల్లో 8 నెల లకు పైగా పెండింగ్ వేతనాలున్నాయని, తక్షణం చెల్లించేలా చ ర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాస్‌ను కోరారు. కార్యక మంలో శివరాజు, వీరస్వామి, యాకయ్య, రాజు, మోహన్, బర్ల రాజు, శ్రావణి, శ్రీకాంత్, రవి, పాష, ఉపేందర్, సంతోష్, కిషన్ పాల్గొన్నారు.

కళాశాలలో సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నెక్కొండ

ప్రభుత్వ జూనియర్ కళాశాలల నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కొరుతూ శనివారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రమిచ్చారు. నెక్కొండ మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యేను ప్రిన్సిపాల్ ఇ.కరుణశ్రీ అధ్యాపక బృందంతో కలిసి కళాశాలలో విద్యార్థులకు తాగునీటి వసతి, ప్రహరీగోడ నిర్మాణంతోపాటు కళాశాల వెనుకవైపు స్మశానవాటిక ఉండడంతో విద్యార్థులు కళాశాల రావడానికి, అడ్మిషన్లకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విన్నవించారు. గ్రామ శివారులో కళాశాల ఉండడంతో విద్యార్థుల రాకపోకల ఇబ్బందుల దృష్ట్యా కళాశాలను గ్రామంలోకి మార్చాలని, సమస్యలను మెరుగుపర్చాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు చందా రమణాకర్, బీమేందర్, రంజిత్‌కుమార్, శ్రీలత, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



శాశ్వత అభివృద్ధి పనులకు అధిక నిధులు : ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలంకు శాశ్వతమైన అభివృద్ధి పనులకు అధిక ప్రాధానమిచ్చి నిధుల కేటాయింపులు చేపడుతున్నామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిఅన్నారు. నెక్కొండ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జాటోత్ రమేష్‌నాయక్ అధ్యక్షతన శనివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై మాట్లాడారు. నెక్కొండ మండలంలోని 39 గ్రామపంచాయతీలకు కోట్ల రూపాయలతో ప్రతి జీపీ, తండాకు బీటీ రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణంతోపాటు నాగారం, చిన్నకొర్పోలు గ్రామాల్లోని వట్టె వాగుపై బ్రిడ్జితోపాటు చెక్ డ్యాం నిర్మాణంకు రూ.22 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. నెక్కొండ మండలంకు శాశ్వత పనుల అభివృద్ధికి నిధులు ప్రభుత్వం తరుపున వరదల్లా వచ్చి చేరుతున్నాయన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ పనులను ప్రారంభిస్తామన్నారు.

రాజకీయాలకు అతీతంగా రూ.6.50 కోట్లతో రైతులందరికి నష్టపరిహారం చెక్కులను అందించామని, నష్ట పరిహారం అందని రైతులకు రైతు యాంత్రీకరణ పథకంలో మొదటి ప్రాధాన్యతనిచ్చి సబ్సిడిపై యంత్రాలను అందిస్తామన్నారు. నర్సంపేట మెడికల్ హబ్‌గా మారడంతో మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని, పేద ప్రజలందరికి ఉచితంగా వైద్యం, చికిత్సలు చేసుకునే అవకాశం ఉందన్నారు. గ్రామాల్లోనే వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు పల్లె దవాఖానాలను ఏర్పాటు చేశామని, పలుచోట్ల అందుబాటులోకి వచ్చాయని, పూర్తికానిచోట సత్వతరమే పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. మన ఊరు-మన బడిలో పెండింగ్‌లో ఉన్న పనులన్ని వెంటనే పూర్తి చేయాలని, పూర్తయిన వెంటనే బిల్లులు చెల్లించేలా అధికారులు పనులు చేయాలన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఉనికి కోసం రాజకీయం చేయడం తప్పా చేయాల్సిందేమిలేదన్నారు. రైతు అన్యాయం జరిగినప్పుడు స్పందించని ప్రతిపక్షాలు రైతులను ఆదుకుంటే ఉసురుమంటున్నాయన్నారు.సమావేశంలో జెడ్పిటిసి సరోజన హరికిషన్, సొసైటీ ఛైర్మన్ మారం రాము, ఎంపీడీఓ శ్రీనివాసరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసిఆర్ : ఎమ్మెల్యే

ఆరుగురికి రైతు బీమా చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-నెక్కొండ

రైతుబంధు, రైతుబీమాతో, రైతులకు యాంత్రికరణ పథకంతో రైతుకు భరోసాగా, అండగా రైతు బాంధవుడిగా సీఎం కేసిఆర్ నిలుస్తున్నాడని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలో ఇటీవల ఆరుగురు రైతులు మృతి చెందగా మంజూరైన రైతుబీమా చెక్కులను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శనివారం బాధిత రైతు కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, ఎంపీపీ రమేష్, జెడ్పిటిసి సరోజనహరికిషన్, సొసైటీ ఛైర్మన్ మారం రాము, రమేష్‌యాదవ్, సోమయ్య, సారంగం, ఏఓ నాగరాజు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మట్టి వినాయకునికి జై

నవతెలంగాణ-ఐనవోలు

వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ఉడతగూడెం నందు మట్టితో వినాయకుడిని తయారు చేసిన విద్యార్థులు. రసాయన రంగులతో తయారుచేసిన వినాయక విగ్రహాలవలన కలిగే అనర్థాలను తెలుసుకొని మట్టితో తయారైన విగ్రహాలనే పూజిద్దాం, పర్యావరణనాన్ని పరిరక్షిద్దాం అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చుంచు కాల లింగారావు, ఉపాధ్యాయురాలు ప్రతి కంఠం ఉమాదేవి విద్యా ర్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పారదర్శక ఓటరు జాబితాకు రూపకల్పనకు చర్యలు

ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఈ.శ్రీధర్



నవతెలంగాణ-వరంగల్

జిల్లాలో పారదర్శకమైన ఓటరు జాబితాను సిద్ధం చేయుటకు ఆన్నీ చర్యలు తీసుకొంటున్నామని ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఈ శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం హన్మకొండ ఐడీఓసి సమావేశ మందిరంలో హనుమకొండ, వరంగల్ జిల్లాలలోని వరంగల్ పశ్చిమ, పరకాల, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట అసెంబ్లీ నియోజక వర్గాల ఎస్ఎస్ఆర్ 2023 ఎలెక్టరల్ రోల్స్ పై జిల్లా కలెక్టర్లు హనుమకొండ సిక్తా పట్నాయక్, వరంగల్ పి ప్రావీణ్య జి డబ్ల్యు ఎం సి కమిషనర్ రిజ్వాన్ భాషా షేక్, వరంగల్ అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ శ్రీవత్స, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్వని తానాజీ వాకాడే, హనుమకొండ అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, లతో ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా అర్హత కలిగిన ప్రతీ ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే ఎలక్టోరల్ లో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్నికల కమీషన్ నియమ నిబంధనల మేరకు పారదర్శకమైన జాబితాను సిద్ధం చేయాలని అన్నారు. ఓటర్ల జనాభా నిష్పత్తి ఆధారంగా ఓటు నమోదు ప్రక్రియ వేగవంతంగా చేయాలన్నారు. ఈ నిష్పత్తి 70శాతం కంటే తక్కువగా ఉండరాదని అన్నారు. బూత్‌స్థాయి అధికారులతో పాటు పార్టీల తరపున కూడా బూత్ లెవల్ ఎజెంట్లను నియమించాలని, ఓటరు జాబితాలో పేరు మార్పు, పొరపాట్లు మరియు బదిలీలు ఉన్నట్లయితే సత్వరం వాటిపై చర్యలు తీసుకోగలుగుతామన్నారు. అదే విధంగా రాజకీయ పార్టీలు క్షేత్ర స్థాయిలో ఎమైన సమస్యలను గుర్తించినట్లయితే వాటిని జిల్లా ఎన్నికల అధికారికి గాని, రోల్ అబ్జర్వర్‌కుగాని తెలియజేసినట్లయితే వాటిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎలక్షన్ కమీషన్ జారీ చేసిన తేదిలలో ఎటువంటి మార్పులు చేయడానికి వీలు ఉండదు కాబట్టి ఆ తేదీల్లోగా పటిష్టమైన ఓటరు జాబితాను రూపొందించాలని సూచించారు. స్వీప్ కార్యకలాపాలని ప్రభావంతంగా చేపట్టి అర్హులందరూ ఓటరుగా నమోదు అయ్యేలా చూడాలన్నారు. ముఖ్యంగా 18 -19 ఏళ్ల యువత పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం 2023 లో భాగంగా నర్సంపేట, వరంగల్ ఈస్ట్, వర్ధన్నపేట మూడు కాన్సెన్సీ పరిధిలో 791 పోలింగ్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం పగడ్బందీగా నిర్వహిస్తున్నామని, జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట అసంబ్లీ నియోజక వర్గాల్లోని 7,19,579 ఓటర్లు ఉన్నారని అందులో 3,55,757 పురుషులు, 3,63,567 మహిళలు మరియు 255 మంది ట్రాన్స్ జెండర్లు ఓటర్లుగా ఉన్నారని తెలిపారు. ఎన్ఆర్ఐ 41, సర్వీస్ ఓటర్లు 596 తో కూడిన 2వ ఎస్ఎస్ ఆర్ డ్రాఫ్ట్ రోల్ ను ప్రచురించి పొలిటికల్ పార్టీలకు అందించడంతో పాటు వాటిపై అభ్యంతరాలను స్వీకరించడానికి అగస్టు 26, 27 తేదిలలో సెప్టెంబర్ 2 మరియు 3 తేదిలలో స్పెషల్ క్యాంపేయిన్ లను 791 పోలింగ్ కేంద్రాలలో నిర్వహించి 4,732 ఫామ్ 6 లను , 86 ఫామ్ 7 మరియు 812 ఫామ్-8 లను స్వీకరించడం జరిగిందని అన్నారు.

ఓటరు జిల్లాలో స్వీప్ కార్యకలాపాలను కళాశాల స్థాయిల్లో నిర్వహిస్తూ 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరిని ఓటరు నమోదు చేయిస్తున్నామని తెలిపారు. వివిధ కార్యక్రమాలు, సమావేశాలతో పాటు స్వీప్ వంటి ప్రత్యేక కార్యక్రమాలు, నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. జిల్లాలోని శాసన సభ నియోజకవర్గాల పరిధి కార్యాలయాలు, గ్రామాలలో ఈవీఎంల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని కలెక్టర్ వివరించారు. మరణించిన, శాశ్వతంగా వెళ్ళిపోయినా నిబంధనల మేరకు వారి పేర్లను తొలగిస్తూన్నామని అన్నారు.జులై16 నుండి అగస్టు 15 ఈఆర్ఓ నెట్ ద్వారా ఫామ్ 6, 6ఏ,7 మరియు 8 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని వాటిపై వివిధ స్థాయిలలో చర్యలను తీసుకోవడం జరుగుతుందని, ఈ నెల 19 లోగా వచ్చిన అభ్యంతరాలు, ఆక్షేపణలను సవరించుకోవడానికి అవకాశాన్ని కల్పించడం జరిగుతుందని, అనంతరం 28 వరకు వచ్చిన ఆక్షేపనలు, అభ్యంతరాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు అక్టోబర్ 4 న ఫైనల్ పబ్లికేషన్ ఆఫ్ ఎలక్టోరోల్ ను ప్రచురించడం జరుగుతుందని వివరించారు. నర్సంపేట నియోజక వర్గంలోని 283 పోలింగ్ కేంద్రాలకు, వరంగల్ తూర్పు కు 230, వర్ధన్నపేట నియోజక వర్గంలోని 278 పోలింగ్ కేంద్రాలు మొత్తం 791 పోలింగ్ కేంద్రాల కొరకు ఈఆర్ఓ లను,ఆర్ఓ లను నియమించడం జరిగిందని తెలిపారు.

అదే విధంగా ప్రతి బుధవారం పొలిటిక్ పార్టీలతో సమావేశాన్ని కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. జెండర్ రేషియో లో తేడాలను గుర్తించిన పొలింగ్ కేంద్రాలలో క్షేత్రస్థాయిలో బిఎల్ఓ ల ద్వారా పరిశీలించేలా చూడడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ఇండ్లకు సర్వే నిర్వహించి గుర్తించిన నూతన ఒటర్లను ఫామ్-6 ద్వారా నమోదు చేయించడం జరిగిందని. డూప్లికేట్ ఓటర్లను, చనిపోయిన ఓటర్లను గుర్తించి ఫామ్-7 ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా 3 నియోజక వర్గాల్లోని 9951 పిడబ్ల్యుడి ఓటర్లను గుర్తించడం జరిగిందని వారు సునాయాసంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఈ సమావేశంలో ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు రాజకీయ పార్టీ ప్రతినిధులు బి ఆర్ ఎస్ పార్టీ తరపున ఇండ్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నుండి ఈవి శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ నుండి అమరేందర్ రెడ్డి, సి.పి.ఐ నుండి ప్రభాకర్ రెడ్డి, టీడీపీ నుండి శ్యాంసుందర్, ఎంఐఎం సుభాన్, తదితర పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.